ఫనాబెల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
9-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 311 పేజీలు: 16 వెల: 6.50

**ఉక్రెయిన్‌కు యుఎస్ తాజాగా బిలియన్ డాలర్ల సాయం**

**ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై టియర్ గ్యాస్**

5లో

## దేశం వీడి వెళ్లిపోయిన సిరియా అధ్యక్షుడు



### కాదు విమానం కూల్చేశామంటున్న రెబెల్స్

### దశాబ్దాల అణిచివేతనుంచి సిరియాకు విముక్తి

**డమాస్కస్, డిసెంబరు 8:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం వీడి వెళ్లినట్లు రష్యా ప్రకటించింది. మరోవైపు ఆయన వెళుతున్న విమానాన్ని రెబెల్స్ కూల్చివేసినట్లు సోషల్‌మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. హాయత్ తహరీర్ అల్‌షామ్ నేతృత్వంలోని తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్‌పై పట్టు బిగించిన నేపథ్యంలో అసద్ కుటుంబంతో సహా నగరాన్ని వీడి వెళ్లినట్లు ప్రచారంజరుగుతోంది. తిరుగుబాటుదళాలతో చర్చల అనంతరం బషర్ అల్ అసద్ సిరియాను వీడి వెళ్లిపోయారని, అధికారాన్ని శాంతియుతంగా బదిలీచేయడానికి సూచనలుచేసారనిరష్యా విదేశాంగశాఖప్రకటించింది. అయితే చర్చల్లో మాస్కో నేరుగా పాల్గొనలేదని వెల్లడించింది. ఇదిలా ఉంటే అసద్ ప్రయాణిస్తున్న ఐఎల్76 విమానం ఎత్తు ఒక్కసారిగా 3650 మీటర్లనుంచి 1070 మీటర్లకు పడిపోయిందని ఫ్లైట్‌ట్రాకింగ్ వెబ్‌సైట్ సమాచారం అందిస్తున్నట్లు ఈజిప్టు రచయిత ఖలీద్‌మహమూద్ పోస్టుచేసారు. ఈప్రాంతం లెబనాన్ గగనతలం పరిధిలో ఉంది. ఎవరైనా దీనిని కూల్చి ఉంటారని అనుమానం వ్యక్తంచేసారు. అయితే ఈ విషయాలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సిరియా రాజధాని డమాస్కస్‌లోకి రెబెల్స్ బలగాలుప్రవేశించిన సమయంలోనే అసద్ రష్యా తయారీ ఐఎల్ 76 విమానంలో బయలుదేరి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ విమానం తొలుత సిరియా సముద్రతీరంవైపు వెళ్లింది. ఈ ప్రాంతంలో అసద్‌కు చెందిన అలవైట్ వర్గానికి మంచి పట్టుంది. కానీ మార్గమధ్యంలో విమానం హఠాత్తుగా >>4

## అయిదేళ్లలో పది లక్షల కోట్ల పెట్టుబడులు

### 7.50 లక్షల మందికి ఉపాధికల్పన లక్ష్యం

### 2047 నాటికి ప్రజల ఆదాయం 15 రెట్లు పెరిగేలా ప్రణాళికలు

### ఇంధన సామర్థ్యాన్ని పెంచే ఊర్జావీరులందరికీ అభినందనలు

### భవిష్యత్తులో ప్రతి 30 కి.మీ. ఒక ఇవి ఛార్జింగ్ స్టేషన్: సిఎం చంద్రబాబు



ఆదివారం జ్యోతి ప్రజ్వలనతో ఊర్జావీర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

**విజయవాడ డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు రంగంలో వినూతన్న సంస్కరణలు తీసుకునివస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సరికొత్త నైపుణ్యాలు నేర్చుకుంటేనే ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్తురంగంలో పనిచేసే వారికి మంచి నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు.నూతన నిపుణతలు మన దగ్గర ఉన్నప్పుడే ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. ఇంధన సామర్థ్యం, సుస్థిర తను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వ పిఎస్‌యుల క్రింద ఒక జెవి అయిన ఎనర్జీ ఎఫిషియోన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో, వ్యక్తులకు సాధికారత కల్పంచే లక్ష్యంతో ఉర్జవీర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సమర్థవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించడానికి, విక్రయించడానికి, ఆర్థికాభివృద్ధితో పాటు శక్తి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ ఇది దోహదపడుతుంది. ఉర్జవీర్‌లో భాగంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లకు ఎలక్ట్రికల్ ఉపకరణాల్లో ఇంధన సామర్థ్యంపై శిక్షణ ఇస్తారు కృష్ణా జిల్లా పోరంకిలో ఉర్జవీర్ కార్యక్రమాన్ని కేంద్ర ఇందనశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కలిసి సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, తొలుత విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాలను ప్రదర్శించి అధికారులు వివరించారు. ఇంధన సామర్థ్య పెంపు విధానాల ఫలితాలను వివరించారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మనిషినీ ఇంధన సామర్థ్య ఛాంపియన్‌గా తీర్చిదిద్దే కార్యాచరణను ప్రతిబింబించే కార్యక్రమాల ఏవీని ప్రదర్శించారు.
కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించి.. ఆర్థిక చేయూతనందించి, పర్యావరణ సుస్థిరతకు దోహదం చేసే ఇంధన పొదుపు ఉపకరణాలు, నవ ఆవిష్కరణల సమాహారాన్ని అతిథుల ముందు ఆవిష్కరించారు. పర్యావరణానికి తూట్లు పొడుస్తున్న కర్బన ఉద్గారాలను భారీగా తగ్గించే భారత ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అనంతరం ఊర్జావీర్ టూల్ కిట్‌లను ఆవిష్కరించారు. ఊర్జావీర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు విద్యుత్‌ను ఆదా చేసే ఇండక్షన్ కుక్ సెట్లను అందజేశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన 2.0 స్కీమ్‌పై కుదిరిన ఎంఓయూపత్రాలను ఇరు పక్షాల >>2

## పేర్లు మార్చి ప్రచార ప్రహసనం



### సిఎంపై మాజీ సిఎం జగన్ విమర్శల ట్వీట్లు

**విజయవాడ,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు తాము అధికారంలో అమలులోకి తెచ్చిన పథకాలకు కొత్త పేర్లుపెట్టి ప్రక్కదోవ రాజకీయాలు చేస్తున్నారని మాజీ ముఖ్య వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.ఆయన చేసే ప్రచారాలు,ఆర్భాటాలు ప్రహసనంగా మాదిరిగా ఉన్నాయన్నారు.ఎక్స్ వేదికగా జగన్ ప్రభుత్వం విద్యారంగంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయ సమావేశాలను తప్పు పట్టారు. సహజంగా ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా, వాటిని ప్రచార వేదికలుగా మార్చుకుని చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. వైయస్సార్సీ హయాంలో ఎంతో కష్టపడి తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లను, విద్యారంగాన్ని ఒకవైపు నాశనం చేస్తూ, అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగాచేసి, మళ్లీ ఇప్పుడు రొటీన్‌గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకోవడం, ఈ ప్రపంచంలో ఒక్క చంద్రబాబు మాత్రమే ఇలాంటివి మోసాలు చేయగలరు. టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు కొత్తేమీ కాదు. క్రమం తప్పకుండా గతంలోనుంచీ జరుగుతున్నవే. ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్స్ మెయింటినెన్స్ ఫండ్, స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ నిర్వహణలో తల్లిదండ్రులదే ముఖ్య భూమిక. ఇప్పుడు ఈ సమావేశాలకు కొత్త టైటిల్స్ పెట్టి, ఓవైపు విద్యారంగాన్ని నాశనంచేస్తూ, మరోవైపు తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి చంద్ర బాబు, ఆయన నాయకులు ప్రయత్నిస్తున్నారు. మేం అమ్మ ఒడి కింద ప్రతి తల్లికీ ఏడాదికి రూ.15వేల చొప్పున, క్రమం తప్పకుండా 44.49 లక్షల మంది తల్లులకు రూ. 26,067 కోట్లు ఇచ్చాం. నీకు రూ.15వేలు, నీకు 15వేలు, నీకు రూ.15వేలు అంటూ చంద్రబాబు సహా కూటమి పార్టీల నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయ్యింది. ఇప్పటివరకూ ఒక్కపైసా ఇవ్వలేదు కదా, >>2

## సరిహద్దుల భద్రత కోసం యాంటీడ్రోన్ వ్యవస్థ

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**జైపూర్, డిసెంబరు 8:** దేశసరిహద్దుల్లో మరీ ముఖ్యంగా పాకిస్థాన్ నియంత్రణ రేఖ వెంబడి ప్రాంతాల్లోడ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా బలగాలకు సవాళ్లు విసురుతున్నాయి. ఈక్రమంలో సరిహద్దుల్లోభద్రతను పటిష్టంచేసేందుకు త్వరలో సమగ్ర యాంటీడ్రోన్ విభాగానిన ఏర్పాటుచేయనున్నట్లుకేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా ప్రకటించారు. లేజర్‌తో కూడిన యాంటీడ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం ప్రాథమిక ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని తెలిపారు. తద్వారా పంజాబ్‌లో భారత్‌పాక్ సరిహద్దుల్లోప్రత్యర్థి డ్రోన్ల గుర్తింపు కూల్చివేతల కేసులు మూడునుంచి 55 శాతానికి పెరిగాయని అన్నారు. భవిష్యత్తులో ఈ డ్రోన్ల ముప్పు మరింతపెరుగుతుందని, ఈసమస్య పరిష్కారంకోసం డిఆర్‌డిఓ రక్షణరంగ పరి శోధన సంస్థలు పనిచేస్తున్నాయని, త్వరలోనే సమగ్ర యాంటీడ్రోన్ యూనిట్‌ను ఏర్పాటుచేస్తామని, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌ల సరిహద్దులను శత్రు దుర్భేధ్యం చేసేందుకు కొనసాగుతున్న సమగ్ర సమీకృత సరిహద్దు నిర్వహణ వ్యవస్థ పురోగతిలో ఉందని, ఉత్తరాది సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ఉద్దేశించిన వైబ్రంట్ విలేజ్‌ప్రోగ్రామ్‌ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు అమలుచేస్తున్నామన్నారు.

## సంతానోత్పత్తి రేటు మరింత పెరగాలి

### సిఎం చంద్రబాబు ఆందోళన

**విజయవాడ.డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు గణనీయం పెరగాల్సిన అవసరం ఉందని,ఆ దిశలో ప్రభుత్వం చర్యలు చేసుకుంటుందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. "ఎక్స్" వేదికగా ఆయన ప్రజలతో సంతానోత్పత్తిపై తన ఆలోచనలను వెల్లడించారు. అత్యల్పంగా ఉండటం, రోజు రోజుకీ వృద్ధుల సంఖ్య పెరుగుతూ, యువత సంఖ్య తగ్గిపోవడం, ఆధారపడి జీవించేవారు ఎక్కువగా ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా వృద్ధి రేటు దేశంలో 9 శాతం ఉంటే, రాష్ట్రంలో 3.5 శాతం మాత్రమే ఉందన్నారు. ప్రతి కుటుంబం ప్రొఫైల్‌కు తగ్గట్టుగా ప్రభుత్వ పథకాలు అందేలా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. పేదరిక నిర్మూలనకు సంపన్నుల సాయం తీసుకోవాలన్నారు.
రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జనాభా పెంచేందుకు జపాన్, చైనా, ఆస్ట్రేలియా వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. 2021 లెక్కల ప్రకారం రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు అత్యల్ప స్థాయికి పడిపోవడం, జాతీయ సగటులో మూడోవంతు మాత్రమే నమోదవ్వడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. >>2

UDGAM · Unclaimed Deposits Gateway To Access inforMation

మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి.
UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి.
- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.
https://udgam.rbi.org.in పై మీ డబ్బుని క్లెయిమ్ చేసుకోండి
ఆర్‌బీఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!
UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.
UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.
మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి
జనహితానికై జారీ చేయునది భారతీయ రిజర్వ్ బ్యాంక్ RESERVE BANK OF INDIA www.rbi.org.in



## ఎంపి పిఎ రాఘవ రెడ్డికి 41ఎ నోటీసులు

### నేడు విచారణకు రావాలని ఆదేశం

**పులివెందుల, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సోషియల్ మీడియాలో అసభ్యకర పోస్టింగ్‌ల కేసులో ఎంపి పిఎ బండి రాఘవ రెడ్డి ఇంటికి పోలీ సులు వెళ్లి ఈనెల తొమ్మిదవ తేదిన విచారణకు రావాలి అని ఆదివారం సాయంత్రం 41 ఏ నోటీసులు అందించారు. దీనితో >>2

## అమరావతి టెండర్ల ఖరారు

### ఐఎఎస్ క్వార్టర్లు, మంత్రులు, జడ్జిల నివాసాల నిర్మాణం షురూ

### మిషన్ మోడ్‌లో రాజధాని పునర్నిర్మాణం

**విజయవాడ, డిసెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి మిషన్ మోడ్‌లో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 15వ తేదీ నుంచే రాజదానిలో నిర్మాణ పనులు చేపట్టాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికి ఈ ప్రాంతంలో భవన నిర్మాణాలకు బడా కన్‌స్ట్రక్షన్ సంస్థలు టెండర్లు దక్కించుకున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనుల్ని తిరిగి ప్రారంభించేందుకు ఎక్కువ ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తోంది. పాత ఒప్పందాలను రద్దు చేసి కొత్తగా టెండర్లను పిలిచి మళ్లీ పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. గతంలో అమరావతి పనులు చేపట్టిన సంస్థలు నాగార్జున కనస్ట్రక్షన్స్, కెఎంవి ప్రాజెక్ట్స్, బీఎస్‌ఆర్ ఇన్‌ఫ్రాలకు కొత్తగా ఒప్పందాలు కేటాయించారు. అమరావతిప్రాంతంలో మధ్యతరగతి, ఎగువ మధ్య తరగతి ప్రజల నివాసానికి అనుగుణంగా చేపట్టిన హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టు నాగార్జున కనస్ట్రక్షన్స్ కంపెనీ దక్కించుకుంది. అలాగే సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాలను పూర్తిచేసే బాధ్యతను కేఎంవీ సంస్థకు, ఇతర అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల అపార్టమెంట్లను, గెజిటెడ్ అధికారుల నివాసాలను పూర్తిచేసే టెండర్ ఎన్‌సిసి దక్కించుకుంది. ఇక నాన్ గెజిటెడ్ అధికారుల ఆవాసాలను పూర్తి చేసే పనుల టెండర్ >>2

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### -కోస్తాంధ్రలో భారీ వర్షాలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతం, హిందూ మహాసముద్రాన్ని ఆనుకొని ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు కోస్తాంధ్ర, తమిళనాడు, పుదుచ్చేరి తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం తీరంవెంబడి 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని తెలిపింది. శ్రీకాకుళం, కృష్ణా, నెల్లూరు తీరప్రాంతాల్లో అలలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు ఈనెల 14 లేదా 15వ తేదీల్లో అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడవచ్చని ఐరోపాకు చెందిన >>2

## ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు మృతి, నలుగురికి తీవ్రగాయాలు

### పల్నాడుజిల్లాలో ఘటన



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**కావలి రూరల్ (నెల్లూరు), డిసెంబరు 8, ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ తుళ్లూరు సురేష్, తుళ్లూరు వనిత, ఉప్పాల ఏబులు, తాతా తిరుపతి, ఉప్పాల శ్రీను, ఉప్పాల ప్రణయ్, ఉప్పాల ఆదిలక్ష్మి, >>2



ఏఐసిసి నాయకుడు, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్‌గాంధీ రాజస్థాన్ పర్యటన సందర్భంగా జైపూర్ ఎయిర్‌పోర్టులో స్వాగతం చెబుతున్న పిసిసి చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రా

# అమరావతి టెండర్ల ఖరారు

>> ఎల్ అండ్ టీకి వచ్చింది. మరోవైపు జడ్జిలు, మంత్రుల బంగ్లాల ప్రాజెక్టు నిర్మాణాల టెండర్ బీసీఎస్‌ఆర్ ఇన్ ప్రాకు వచ్చింది. ఈ భవనాల నిర్మాణానికి అయ్యే వ్యయం 1872 కోట్లుగా సీఆర్‌డీఏ తేల్చింది. దశలవారీగా భవన నిర్మాణాల పనుల్ని ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిలభారత సర్వీసు అధికారులు, ఎన్జీఓ హౌసింగ్, మంత్రులు, జడ్జిల నివాస బంగ్లాల నిర్మాణ పనులు పునః ప్రారంభం కానున్నాయి. శాసన సభ్యులు, అఖిలభారత సర్వీసు అధికారుల క్వార్టర్లను పూర్తి చేసేందుకు 6 నెలలు గడువు విధించారు. అలాగే గెజిటెడ్ అధికారులు, న్యాయమూర్తులు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు పూర్తికి 9 నెలల సమయంలోగా పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అయ్యే వ్యయం 2019తో పోలిస్తే 80.3 శాతం మేర పెరిగినట్టు ప్రభుత్వం అంచనా వేస్తోంది. దాదాపుగా రూ.1132 కోట్ల రూపాయలు మేర అదనపు వ్యయం అవుతుందని సీఆర్‌డీఏ స్పష్టం చేస్తోంది. అఖిలభారత సర్వీసు అధికారుల బంగళాల నిర్మాణం కోసం చదరపు అడుగుకు అయ్యే వ్యయం కూడా దాదాపు 86.5 శాతం మేర పెరిగింది. ఒక్కో చదరపు అడుగుకు గతంలో రూ.6307 రూపాయలుగా నిర్ధారిస్తే ప్రస్తుతం అది రూ.10,829 లకు పెరిగింది. అటు ఎన్జీఓ హౌసింగ్ ప్రాజెక్టు వ్యయంలోనూ 79 శాతం మేర పెరుగుదల ఉన్నట్టు సీఆర్‌డీఏ స్పష్టం చేస్తోంది. దీంతో ఆ ప్రాజెక్టులో చదరపు అడుగు వ్యయం రూ.3061 నుంచి రూ.4410 కి పెరిగింది. గెజిటెడ్ ఆఫీసర్లకు చెందిన నివాసాల ప్రాజెక్టులో చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ.3,255 నుంచి రూ.4,5568 పెరిగింది. ఇక్కడ నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతను మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీసుకున్నారు.అంతేకాకుండా ఎప్పటికప్పుడు నిర్మాణాల పురోగతిపై తనకు సమాచారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఇదే సందర్భంలో తన నివాసగృహాన్ని(సొంతిల్లు) నిర్మించుకునేందుకు సిఎం చంద్రబాబు ఇప్పటికే స్థలం కొనుగోలు చేసినట్టు సమాచారం.

# సిఆర్డీఏ భవనం డిజైన్లలో 4వ ఆప్షన్‌కు అత్యధిక ఓట్లు



సిఆర్‌డిఎ భవన నమూనా

**విజయవాడ, డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలోని సిఆర్‌డిఎ భవనం ఎలా ఉండాలనే దానిపై నిర్వహించిన ఎపి ప్రభుత్వ ఆన్‌లైన్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది.ఈ అభిప్రాయ సేకరణకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఆన్‌లైన్ విధానంలో సీఆర్డీఏ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా వారం రోజుల గడువులో 9,756మంది పాల్గొన్నారు. ప్రతిపాదిత డిజైన్లలో ఆప్షన్ 4కు అత్యధికంగా 3,354 మంది ఓటు వేసి మద్దతు తెలిపారు. 3,279 ఓట్లతో ఆప్షన్ 10 రెండో స్థానంలో నిల్చింది. డిజైన్లను,ఫలితాలను అధికారులు సిఆర్డీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# పది లక్షల కోట్ల పెట్టుబడులు

>> అధికారులు అందుకున్నారు. ఇంధనాన్ని ఆదాచేసే పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదాచేసే ఇండక్షన్ కుక్ సెట్‌లను ఇవ్వడం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో వాటా సులభంగా తక్కువ సమయంలో వంటచేసే అవకాశముంటుందన్నారు. దేశంలో మొదటిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏపీని నెం.1గా చేసే బాధ్యత ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. సమర్థవంతంగా విద్యుత్‌ను ఉపయోగించుకుంటే వాతావరణాన్ని కాలుష్యంబారిన పడకుండా చూడొచ్చు. 12 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని.. ఆన్‌లైన్లో శిక్షణ తీసుకున్నారని, కొందరు ఉత్సాహవంతులైన కార్యకలాపాలు కూడా ప్రారంభించారని పేర్కొన్నారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వినూత్న కార్యక్రమాల ద్వారా ఇంటివద్దే ఉండి డబ్బులు సంపాదించేమార్గం చూపిస్తానని చెప్పానని.. అంగన్వాడీలకు అందజేసిన ఇండక్షన్ స్టవ్‌లు సుర‌క్షితమైనవని.. తెలిగ్గా శుభ్రంచేసుకోవచ్చని తెలిపారు. 26జిల్లాలో 55 వేల 607 అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు ఇస్తున్నామని, రెండు నెలల్లో అన్ని అంగన్వాడీలకు వీటిని అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఫీడర్ల 20 శాతం నుంచి 30 శాతం వరకు విద్యుత్ ఆదా అవుతుందన్నారు. సూర్యఘర్ కార్యక్రమం ద్వారా ఇంటిపైనే సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాల్ చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఛార్జీల భారం తప్పుతుందన్నారు. రాయితీతో సోలార్ పంపుసెట్లు వల్ల కూడా జీవితమైన ప్రయోజనం ఉంటుందన్నారు. అదనపు కరెంట్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డుకిస్తే డబ్బులు కూడా వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరూ ఇళ్లవద్ద, పొలాల్లో కరెంట్‌ను ఉత్పత్తి చేసే పరిస్థితి రావాలని.. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థల గ్రిడ్‌ను మేనేజ్ చేసే పరిస్థితి ఉండాలన్నారు. పాత గవర్నమెంటు చేసిన పనులను చక్కదిద్దేందుకు రెడెన్యూ సదస్సులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒకరోజులోనే 12వేల పిటిషన్లు వచ్చాయన్నారు. గడచిన ఐదేళ్లలో విద్యుత్ రంగం మొత్తం దెబ్బతిందన్నారు. ఎక్కడికక్కడ అప్పులు చేశారు. అధిక ధరకు కరెంటును కొని విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేశారు. లక్షా 29 వేల 503 కోట్ల రూపాయలు డిస్కమ్లు మొత్తం నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. కరెంటు ఛార్జీలు పెంచకుండా ఈ విభాగం సమర్థతను పెంచి న్యాయంచేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.పీఎం సూర్యఘర్‌తో ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానెల్ ఇన్‌స్టలేషన్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం.. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి పీఎం కుసుమ్ పథకంద్వారాకూడా ముందుకెళ్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని.. ఎలక్ట్రిక్ బల్బుల నిర్వహణకు జీవీఎల్ రూ.150కోట్లు మంజూరు చేశామని వివరించారు. లక్ష మంది ఉద్యోగులు కావాలని భావించాం. 15 రోజుల కితం పిలుపునిస్తే, వారంలో 12వేల మంది ఉద్యోగార్థులు నమోదు చేసుకున్నారు. కొందరు ఆపరేషన్ కూడా ప్రారంభించారు.ఒక్కో ఉద్యోగి వీరికి రూ.2,500ల నుంచి రూ.15వేల వరకు ఆదనంగా ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రంలో ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని.. జీవితల్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రివిజ్ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 78.5 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు, 35గిగావాట్ల పవన్ విద్యుత్ దిశగా వెళుతున్నా మని వివరించారు. ఎక్కడికక్కడ ఛార్జింగ్ స్టేషన్లు పెట్టాలని.. కనీసం 5 వేలు ఏర్పాటు చేయాలని.. అవసరమైతే ప్రతి 30 కి.మీ. ఒక ఛార్జింగ్ స్టేషన్ పెట్టి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలనేది లక్ష్యంగా ఉండాలని.. అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలనేది లక్ష్యం. ఎనర్జీ యూనివర్సిటీ పెడతామని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని.. 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. ఇప్పటికే ఎన్టీపీసీ, జెన్‌కో రెండూ కలిసి దాదాపు రెండులక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. దీనివల్ల లక్షా 22 వేల 500 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. గ్రీన్ కో, రిలయెన్స్ వంటి కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. 2047 నాటికి ఆదాయం 15రెట్లు పెరిగేలా కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని.. ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర ఇంధన శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ ఉర్జావీర్ కార్యక్రమం పర్యావరణ సుస్థిరత,సామాజిక ఆర్థిక పురోభివృద్ధి రెండింటికి ఉద్దేశించిన విశిష్ట కార్యక్రమంఅన్నారు.పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్,వాతావరణంలో మార్పులు,గ్లోబల్ వార్మింగ్ ద్వారా నష్టాలను పరిష్కరించడంలో ఇంధన పరిరక్షణ ప్రాముఖ్యతను పెంపొందించడంలో ఊర్జావీర్ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. దేశంలో ఇంధన సామర్థ్యం,సుస్థిరతను పెంపొందించే లక్ష్యంలో భాగంగా,ఆర్థికాభివృద్ధితో పాటు,ఇంధన పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఎనర్జీ సమర్థవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఊర్జావీర్ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్(ఇఇఎస్ఎల్) సహకారంతో ప్రారంభించామన్నారు.ఆరుగురు ఇంధన సమర్థవంతమైన ఉప కరణాలను ప్రోత్సహించడానికి శిక్షణ పొంది నమోదు చేసుకున్న ఉర్జా వీర్లను పెద్దసంఖ్యలో తయారు చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఊర్జావీర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎలక్ట్రీషియన్‌లకు శిక్షణ ఇచ్చి ఉర్జా వీర్లుగా మార్చనున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రులు కొలుసు పార్థసారథి, పి.నారాయణ, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ చీఫ్ విప్ పి.అనూరాధ, విప్ యార్లగడ్డ వెంకటరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, శాసనసభ్యులు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదేవిధంగా ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తదితరులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు మహాయుతి నేతలతో కలిసి వస్తున్న సిఎం ఫడ్నవిస్

# పేర్లు మార్చి ప్రచార ప్రహసనం

>> గతంలో ఉన్న అమ్మ ఒడి పథకాన్నీ ఆపేశారు. బడ్జెట్లో రూ.12,450 కోట్లు పెట్టాల్సి ఉండగా పెట్టలేదు. మరి ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారు? ఆ హామీని అమలు చేయకపోవడంతో తల్లిదండ్రులమీద పిల్లల ఖర్చులు, వారి భారం పడుతోంది కదా? నిన్నటి పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎంగా పవన్‌కళ్యాణ్, విద్యా శాఖమంత్రి లోకేష్ అసలు దీని గురించి ఎందుకు మాట్లాడలేదు? ఇది దగాచేయడం కాదా? అధికారంలోకి రాగానే స్కూళ్ల బాగుకోసం వైయస్సార్సీ చేసిన మంచి పనులన్నింటినీ కూడా నిలిపేశారు. డిజిటల్ లెర్నింగ్‌లో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల పంపిణీని ఎందుకు రద్దుచేశారు? గతంలో రోజుకో మెనూతో, ఘనంగా ఉన్న మధ్యాహ్న భోజన పథకం గోరుముద్ద కార్యక్రమం అత్యంత దారుణంగా తయారయ్యిందంటూ ఈ మీటింగ్స్‌లో పేరెంట్స్ గగ్గోలు పెట్టడం మీ చెవులకూ వినిపించిందా? డొక్కా సీతమ్మ అనే మహా తల్లి పేరుపెట్టి చివరకు స్కూళ్లలో, హాస్టళ్లలో విద్యార్థుల డొక్కమాడుస్తున్నారు. పిల్లలు వెళ్లే గవర్నమెంటు స్కూళ్లలో టాయిలెట్ల నిర్వహణకోసం ఇచ్చే టాయిలెట్ మెయింటినెన్స్ ఫండ్, స్కూళ్ల నిర్వహణకోసం ఇచ్చే స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ ఈరోజు ఏమైంది? అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ఇలా ప్రభుత్వ విద్యారంగాన్ని దిగజార్చి, కావాలనే సమస్యలు సృష్టించి ఉద్దేశ పూర్వకంగా ప్రైవేటు బడులకు వెళ్లేలా చేసి, తల్లిదండ్రులు చదువు కొనుక్కునేలా వారిపై ఆర్థికభారం మోపి, ఇప్పుడు అదే పిల్లల ముందుకు, తల్లిదండ్రులకు ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడంలేదా? విద్యాదీవెన, వసతి దీవెనల కింద గతంలో విద్యార్థులకు ఇచ్చే తోడ్పాటు ఇప్పుడు లభిస్తోందా? ఈ జనవరి వస్తే నాలుగు త్రైమాసికాలుగా ఎలాంటి చెల్లింపులు లేవు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇచ్చే వసతి దీవెన, విద్యాదీవెన ఈ రెండింటికీ కలిపి ఏకంగా రూ.3,900 కోట్లు బకాయిలుగా పెట్టి, ఈరోజు పిల్లలను ఉద్ధరిస్తున్నట్టుగా మీరు చేస్తున్న డ్రామా మరో డీవియేషన్ రాజకీయం కాదా? అన్నారు.

# సంతానోత్పత్తి రేటు మరింత పెరగాలి

>> 2011లో రాష్ట్రంలో 7.10 శాతంగా ఉన్న జనాభా వృద్ధి రేటు దశాబ్దకాలంలో 3.5 శాతానికి పడిపోయిందని సిఎం తెలిపారు. ఆధారపడి జీవిస్తున్నవారు దేశంలో 48 శాతం ఉండగా, రాష్ట్రంలో ఇంకాస్త ఎక్కువగా 49.10 శాతం ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు తదితర అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 014 ఏళ్ల చిన్నారులు 20.51 శాతం ఉంటే, 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్కులు 67.10 శాతం, 60 ఏళ్ల వయసు పైబడిన వారు 12.40 శాతం ఉన్నారు. వృద్ధుల సంఖ్య 2016తో పోలిస్తే 2021 నాటికి పెరుగుతూ వచ్చింది. ఒక్కో కుటుంబంలోని సగటు సభ్యుల సంఖ్య జాతీయ స్థాయిలో 4.1 ఉండగా, రాష్ట్రంలో 3.2 మాత్రమే ఉంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోగా, జీవనకాలం పెరిగిందని తాజా గణాంకాల ద్వారా తెలుస్తోందని సిఎం అన్నారు. 2020 సంవత్సరానికి సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు 2.0 ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 1.5 మాత్రమే ఉందన్నారు. జీవితకాలం సగటు కూడా జాతీయ సగటు కన్నా రాష్ట్రంలో ఎక్కువగా ఉందని చెప్పారు. జాతీయ స్థాయిలో సగటు ఆయుర్దాయం 69 ఏళ్లు ఉంటే, రాష్ట్రంలో ఇది 70 ఏళ్లకు చేరిందన్నారు. రాష్ట్రంలో శిశుమరణాల రేటు కూడా తగ్గిందని, ప్రతి వెయ్యి మంది శిశువుల్లో మరణాల రేటు దేశంలో 28 ఉంటే, రాష్ట్రంలో 24గా నమోదైందని అధికారిక సమాచారం అన్నారు.జనభా వృద్ధి రేటు పెంపు సిఎం చంద్రబాబు కీలకంగా వ్యాఖ్యానిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కన్నా పిల్లలు అధికంగా ఉంటే అనర్హత వేటు నిబంధనను ప్రభుత్వం రద్దు చేయడం ఈ సందర్భంగా గమనార్హం.మానవ వనరులు సమృద్ధిగా ఉండాలని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 08/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 533592
2nd Prize Rs.7000/- 44180
3rd Prize Rs.3500/-
11245 29576 29958 37265 50225
57706 64916 70802 82992 85809
4th Prize Rs.200/-
0768 0845 2383 2861 4323
4337 4621 7699 7777 8400
5th Prize Rs.100/-
0424 1105 4605 4965 5331
7424 7938 8093 8215 9664
6th Prize Rs.50/-
0281 1619 2866 4709 6143 8125
0300 1711 2975 4874 6227 8323
0330 2044 3050 4906 6246 8532
0390 2115 3181 4910 6262 8563
0398 2251 3264 5074 6451 8643
0704 2355 3275 5208 6473 8936
0708 2382 3282 5275 6627 8941
0792 2408 3440 5354 6647 8984
0823 2417 3539 5397 6780 9103
0982 2499 3631 5439 6816 9212
1072 2545 3645 5728 7060 9297
1286 2635 3845 5768 7334 9427
1316 2645 4051 5899 7430 9465
1416 2681 4130 5913 7560 9613
1421 2728 4236 6031 7917 9885
1522 2792 4342 6105 7922
1572 2805 4691 6132 8031

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 901421
2nd Prize Rs.7000/- 09105
3rd Prize Rs.3500/-
01489 10983 22847 31257 41434
41920 50723 67266 86961 92604
4th Prize Rs.200/-
0701 0877 1043 1905 2323
5045 5143 6655 8618 9583
5th Prize Rs.100/-
0548 2502 2667 3954 4782
5403 6155 6422 7711 7716
6th Prize Rs.50/-
0180 1903 3592 4995 6678 8989
0358 1936 3718 5190 6810 9009
0424 2015 3919 5214 6892 9052
0477 2059 3974 5333 7149 9174
0529 2220 3980 5571 7171 9225
0833 2249 4101 5861 7268 9358
0834 2274 4162 6077 7652 9379
0945 2296 4183 6117 8035 9390
1114 2340 4559 6351 8084 9412
1148 2429 4591 6353 8102 9417
1403 2464 4750 6394 8121 9424
1426 2702 4820 6495 8368 9536
1429 2712 4859 6560 8379 9628
1568 2772 4870 6564 8431 9810
1769 2979 4940 6583 8557 9932
1880 3039 4973 6592 8573
1890 3232 4994 6670 8610

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 695231
2nd Prize Rs.7000/- 87471
3rd Prize Rs.3500/-
06477 09588 22011 24143 32568
33716 40078 63413 69309 77972
4th Prize Rs.200/-
0189 1924 2160 2590 4222
4578 6730 7376 8004 8971
5th Prize Rs.100/-
1178 4057 4956 5055 5558
5852 6754 8451 9368 9680
6th Prize Rs.50/-
0109 1965 3370 5442 6831 8663
0207 2098 3421 5450 6833 8664
0256 2228 3543 5693 6862 8717
0416 2329 3676 5846 7089 8750
0491 2343 3739 5940 7332 9102
0779 2344 3936 6074 7339 9115
0799 2506 4042 6113 7404 9153
0837 2516 4274 6270 7424 9297
0843 2577 4339 6324 7708 9388
0907 2618 4611 6362 7735 9476
0926 2640 4663 6388 7752 9618
1012 3001 4893 6447 7820 9652
1336 3123 4952 6605 8073 9837
1344 3163 5104 6652 8075 9848
1580 3220 5122 6665 8103 9859
1790 3277 5152 6681 8283
1872 3312 5337 6744 8471

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 368751
2nd Prize Rs.7000/- 49813
3rd Prize Rs.3500/-
10880 16565 34389 47686 53343
59873 77055 77293 81288 90810
4th Prize Rs.200/-
0443 3292 4321 4845 5481
5929 6737 6794 7608 9215
5th Prize Rs.100/-
1039 1591 1746 2844 5214
5567 6572 7830 9100 9284
6th Prize Rs.50/-
0069 1532 2886 5051 6509 7882
0352 1614 2902 5059 6676 8243
0357 1701 2934 5098 6898 8253
0367 1709 2951 5142 7008 8305
0568 1738 3082 5209 7028 8346
0651 1741 3340 5285 7092 8356
0652 1762 3407 5371 7103 8383
0694 1782 3653 5604 7145 8439
0730 1800 3879 5618 7221 8567
0825 1944 3979 5676 7238 8572
1082 2101 4254 5685 7333 8909
1135 2276 4335 6111 7511 9066
1172 2539 4550 6112 7585 9260
1212 2597 4731 6327 7671 9424
1225 2643 4740 6414 7722 9712
1370 2685 4870 6435 7795
1404 2702 4916 6468 7859

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 736632
2nd Prize Rs.7000/- 93966
3rd Prize Rs.3500/-
01934 06548 15898 16281 26643
37193 38301 50887 51139 88181
4th Prize Rs.200/-
0530 0856 1775 3153 5725
5808 5940 6421 9629 9748
5th Prize Rs.100/-
0891 3030 3431 4636 4708
5120 6125 7221 8710 9456
6th Prize Rs.50/-
0105 1591 3528 5462 7683 8829
0213 1616 3544 5464 7825 8870
0216 1680 3706 5731 7845 8979
0270 1741 3981 5754 7988 9027
0355 1915 4010 5995 8020 9034
0442 1945 4200 6192 8073 9218
0619 1991 4370 6462 8225 9222
0642 2107 4390 6734 8244 9304
0692 2119 4610 6765 8415 9386
0977 2196 4802 6826 8475 9395
1017 2329 4813 6935 8581 9439
1064 2468 4914 6988 8595 9510
1281 2568 4968 7025 8643 9634
1342 2573 5184 7079 8682 9783
1478 2753 5292 7137 8743 9973
1515 3073 5314 7616 8754
1536 3300 5427 7655 8758

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 925675
2nd Prize Rs.7000/- 24549
3rd Prize Rs.3500/-
05601 38364 44074 45316 55643
56579 62721 70003 81002 87279
4th Prize Rs.200/-
0215 0339 0369 0678 0887
1017 2364 4574 6888 9525
5th Prize Rs.100/-
1822 2574 2726 3109 4718
5546 6014 6898 7418 8196
6th Prize Rs.50/-
0077 1698 2520 4773 6574 8077
0109 1702 2599 4895 6583 8147
0147 1757 2643 4902 6862 8167
0184 1767 2848 4935 6931 8199
0304 1851 3018 4983 6944 8604
0468 1949 3095 5021 6966 8675
0536 1962 3334 5323 6996 8718
0559 1979 3418 5533 7013 8980
0768 2145 3553 5672 7177 9180
0828 2149 3694 5716 7275 9304
0998 2213 3714 5845 7663 9386
1009 2355 4087 5896 7666 9730
1035 2386 4106 5930 7790 9774
1081 2392 4205 5977 7829 9779
1214 2462 4321 6139 7944 9898
1231 2474 4418 6361 7961
1265 2493 4547 6431 8059

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 842409
2nd Prize Rs.7000/- 97020
3rd Prize Rs.3500/-
13301 13998 18903 26602 36923
72310 74027 75433 81702 88807
4th Prize Rs.200/-
0700 0806 3713 4321 5123
5815 6691 6901 8143 8752
5th Prize Rs.100/-
0946 4316 4515 4855 5921
6807 7812 8111 8135 8396
6th Prize Rs.50/-
0110 2543 3792 5465 7373 8756
0263 2682 4330 5503 7456 8839
0453 2745 4556 5677 7465 8863
0471 2754 4627 6111 7620 8895
0619 2759 4769 6224 7737 9051
0640 2796 4787 6244 7748 9071
0892 2811 4819 6382 7759 9136
1136 3013 4870 6466 7816 9221
1618 3230 4897 6535 7829 9360
2103 3382 5021 6717 7856 9614
2104 3388 5025 6776 8077 9630
2253 3497 5081 6788 8201 9694
2289 3647 5122 6827 8425 9738
2291 3686 5240 6853 8490 9914
2440 3695 5317 6914 8496 9929
2463 3716 5318 7132 8536
2482 3763 5425 7256 8699

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 672739
2nd Prize Rs.7000/- 73160
3rd Prize Rs.3500/-
00461 17951 28716 44925 53614
64274 79428 83566 93091 98985
4th Prize Rs.200/-
0531 1944 3210 3880 4046
4490 4979 6235 9431 9506
5th Prize Rs.100/-
0264 0949 1780 1913 2681
4415 4904 5096 8656 9043
6th Prize Rs.50/-
0057 1239 3353 5870 7645 9042
0138 1692 3365 5896 7886 9182
0199 1744 3426 5952 7943 9271
0200 1827 3509 5978 7982 9283
0204 1857 3829 6490 8036 9286
0214 1915 3911 6666 8070 9349
0282 1963 3932 6707 8157 9449
0434 2161 3998 6863 8324 9550
0480 2431 4278 6940 8355 9573
0592 2434 4350 6942 8454 9592
0781 2496 4744 7287 8518 9598
0833 2610 4861 7397 8577 9672
0907 2625 4867 7398 8590 9914
0908 2871 5230 7401 8600 9967
1003 2961 5262 7449 8728 9997
1122 3074 5347 7451 8904
1123 3286 5736 7642 9031

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 744411
2nd Prize Rs.7000/- 23228
3rd Prize Rs.3500/-
11011 19364 21992 27516 47947
66653 74649 79100 89564 94703
4th Prize Rs.200/-
0003 0231 1911 2040 3121
3574 4271 5240 6786 9173
5th Prize Rs.100/-
0002 0150 1094 1778 3341
4305 6268 8140 8407 8678
6th Prize Rs.50/-
0111 2091 4180 5543 7328 9116
0212 2314 4244 5598 7362 9120
0262 2531 4428 5636 7450 9133
0406 2620 4435 5644 7609 9163
0655 2650 4592 5797 7614 9213
0671 2772 4692 5812 7667 9396
0693 2831 4747 6032 7818 9440
0697 2920 4905 6159 7963 9539
0734 2993 4959 6339 8314 9566
0848 3266 4983 6691 8359 9655
0878 3328 5015 6708 8477 9706
0935 3433 5060 6738 8629 9790
1057 3443 5069 6798 8679 9792
1361 3452 5173 7108 8685 9865
1797 3497 5175 7145 8810 9929
1990 3658 5347 7275 8907
1995 3747 5486 7296 9096

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 435167
2nd Prize Rs.7000/- 65741
3rd Prize Rs.3500/-
05278 07167 18112 26475 35743
44248 65372 70890 73469 73852
4th Prize Rs.200/-
0868 1638 3954 4032 4391
5024 6543 7366 8629 8925
5th Prize Rs.100/-
0230 0265 0609 0904 6609
7187 7941 8589 8779 9055
6th Prize Rs.50/-
0010 1366 3659 6274 7285 8826
0219 1478 3788 6315 7429 8929
0236 1699 3846 6391 7561 8954
0426 1887 4283 6561 7577 9008
0436 2064 4537 6577 7653 9054
0592 2193 4594 6589 7924 9084
0658 2347 4727 6802 8023 9148
0684 2472 4972 6821 8080 9231
0690 2517 5003 6924 8268 9304
0698 2649 5023 6983 8272 9320
0722 2687 5120 7021 8307 9624
0846 2698 5226 7070 8321 9732
0854 2780 5446 7081 8438 9773
0884 2840 5740 7124 8448 9812
1100 2874 5796 7152 8458 9930
1254 3330 6031 7176 8504
1342 3427 6197 7252 8641

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 153333
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
18518 29362 31217 42250 53523
64276 75757 86970 97224 97592
4th Prize Rs.200/-
2331 2819 3024 3026 5639
6959 8151 8722 8912 9341
5th Prize Rs.100/-
0449 0478 3375 3605 4149
4759 7103 7959 8933 9537
6th Prize Rs.50/-
0059 1586 4007 5233 6600 8313
0130 1796 4119 5345 6606 8395
0153 1912 4336 5392 6658 8396
0260 1951 4351 5591 6828 8484
0329 2168 4491 5609 6943 8666
0350 2177 4517 5740 7061 8797
0385 2560 4541 5742 7073 8939
0428 3031 4608 5809 7105 8968
0483 3036 4671 5872 7190 9128
0507 3075 4708 6043 7502 9132
0803 3158 4833 6191 7588 9419
1059 3217 4846 6247 7595 9541
1103 3222 4859 6281 7609 9789
1240 3304 5024 6285 7787 9906
1450 3364 5171 6451 7968 9976
1481 3384 5194 6507 8134
1580 3782 5199 6551 8202

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 574858
2nd Prize Rs.7000/- 41744
3rd Prize Rs.3500/-
17559 28504 39867 41513 52488
63570 74445 85105 85803 96606
4th Prize Rs.200/-
0357 0497 0647 2392 2784
5127 6323 7855 8468 9743
5th Prize Rs.100/-
1328 1712 2837 2979 3525
3643 5045 7725 8334 8784
6th Prize Rs.50/-
0003 1193 2856 5173 6631 8479
0019 1228 3125 5215 6637 8485
0348 1278 3219 5349 6779 8490
0429 1423 3274 5484 6863 8540
0437 1706 3374 5496 6886 8556
0512 1859 3511 5534 6903 8760
0544 1860 3516 5644 7031 8778
0554 1940 3580 5928 7174 8915
0585 2046 3589 5948 7206 8961
0608 2194 3594 5968 7578 9010
0768 2290 3621 6097 7590 9024
0924 2373 3827 6110 7763 9704
1014 2388 4013 6182 7885 9825
1051 2598 4255 6207 8054 9856
1111 2617 4457 6293 8190 9961
1124 2665 4593 6451 8227
1174 2828 4984 6461 8369


# బంగాళాఖాతంలో అల్పపీడనం

>> వాతా వరణ మోడల్ సూచిస్తోంది. ఇది 16, 17వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వైపు పయనిస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఏపీలో కొద్దిరోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కొనసాగుతూ 11వ తేదీ నాటికి శ్రీలంక-తమిళనాడు తీరంలోని నైరుతి బంగాళాఖాతం సమీపానికి చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తరాంధ్ర, ఉమ్మడి ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణాజిల్లాల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే దీని ప్రభావంతో డిసెంబరు 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. డిసెంబర్ 12వ తేదీన ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆదివారం అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో అల్పపీడనం ప్రభావంతో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# రాఘవ రెడ్డికి 41ఎ నోటీసులు

>> నేడు రాఘవ రెడ్డి డిఎస్పీ మురళి నాయక్ వద్ద విచారణకు హాజరు కానున్నారు.

**ఉదయం నుంచి కొనసాగిన హైడ్రామా..**

ఉదయం నుంచి రాఘవ రెడ్డి వర్సెస్ పోలీస్‌లు అన్న రీతిలో హైడ్రామా కొనసాగింది.బండి రాఘవ రెడ్డి ఇంటిలో వున్నారు అన్న సమాచారంతో ఆదివారం ఉదయం పోలీస్‌లు విచారణకు హాజరు కావాలి అని కోరగా నోటీసులు ఇస్తేనే విచారణకు హాజరు అవుతాను అని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి పోలీస్‌లతో అన్నారు. ఆదివారం ఎంపి పిఎ రాఘవ రెడ్డి ఇంటికి వచ్చాడు అని సమాచారం రావడంతో పులివెందుల అర్బన్ ఎస్ఐ విష్ణు నారాయణ ఐడి పార్టీ పోలీస్‌లతో కలిసి పట్టణంలోని రాఘవ రెడ్డి ఇంటికి వెళ్లి విచారణకు హాజరు కావాలని కోరగా 41ఏ నోటీసులు ఇస్తేనే విచారణకు హాజరు అవుతానని లేకుంటే రాను అని అన్నారు.వైఎస్ఆర్‌సీ విభాగపు న్యాయవాది ఓబుల రెడ్డితో కలిసి రాఘవ రెడ్డి పోలీస్‌లతో మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఈ నెల 13 వ తేది వరకు పోలీస్ శాఖ అరెస్ట్ చేయకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది అని కావున విచారణకు హాజరు కావాలి అంటే నోటీసులు ఇస్తేనే హాజరు అవుతాను అని తెలిపారు. దీనితో పోలీస్‌లు చేసేదేమీ ఏమి లేక వెనుదిరిగి వెళ్లిపోయారు. విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపారు.

**అజ్ఞాతం వీడిన రాఘవరెడ్డి..**

సామాజిక మాధ్యమాలలో అసభ్యకర పోస్టులకు సంబంధించి నవంబరు 8వ తేదిన పులివెందుల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అవ్వగా కేసులో ముద్దాయి అయిన వర్రా రవీంద్ర రెడ్డినీ అరెస్ట్ చేయగా పోలీస్ విచారణలో వర్రా ఇచ్చిన వాంగ్మూలంలో ఎంపీ డైరెక్షన్‌లో పిఎ రాఘవరెడ్డి సూచనలతోనే పోస్ట్ పెట్టేవాడిని అని చెప్పడంతో రాఘవ రెడ్డి పేరును కేసులో నమోదు చేయడం జరిగింది. పోలీసులు రాఘవరెడ్డిని అరెస్టు చేస్తారని ముందుగా సమాచారం అందటంతో గత నెల పదవ తేదీ నుంచి రాఘవ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. పోలీస్ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి జల్లెడ పట్టి వెతికినా పోలీస్‌లు అదుపులోకి తీసుకోలేక పోయారు. అయితే రాఘవ రెడ్డి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కడప కోర్టులో పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించడంతో హై కోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు ఈనెల 13వ తేదీ వరకు పోలీసులు రాఘవరెడ్డిపై ఏటువంటి చర్యలు తీసుకోకూడదు అని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో దాదాపు నెల రోజుల పాటు అజ్ఞాతంలో వున్న రాఘవ రెడ్డి మొదటిసారి ఆదివారం పులివెందులలోని తన ఇంటికి వచ్చారు. దీంతో ఆదివారం రాఘవరెడ్డి పులివెందులలోని తన నివాసానికి రావడం జరిగింది.ఇంటికి వచ్చిన రాఘవ రెడ్డిని కలిసేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి కలిశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

>> తాతా కౌసల్యలు కొత్తకారుకు పూజలు చేయించుకోవడం కోసం, వీరిలో కొందరు ఆంజనేయస్వామి మాలధారణ విరమణ చేయుటకు మొత్తం 8మంది కొత్తకారులో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామివద్దకు వెళ్లి తిరిగి స్వగ్రామమైన సిరిపురంకు వస్తున్న క్రమంలో ఆదివారం తెల్లవారుజామున పల్నాడుజిల్లా పిడుగురాళ్ల బ్రాహ్మణపల్లి సమీపాన ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. కారు అతివేగంగా వెళ్లి చెట్టుకు ఢీ కొనడంతో తుళ్లూరు సురేష్(35), తుళ్లూరు వనిత(32), ఉప్పాల ఏబులు(60), తాతా తిరుపతి(55) ఈ నలుగురు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. మిగిలిన నలుగురికి తీవ్రగాయాలవడంవలన మెరుగైన వైద్యంకోసం గుంటూరుకు తరలించడం జరిగింది. వీరి స్వగ్రామమైన సిరిపురం గ్రామంలో తీవ్రవిషాదఛాయలు నెలకొన్నాయి. వీరంతా ఒకే గ్రామానికి చెందినవారైనందున ఆ గ్రామంలో వారి కుటుంబసభ్యులు ఈ విధంగా జరగడం చాలా బాధాకరమని ఆవేదన చెందుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.8.03, నవమి ఉ.6.01
పూర్వాభాద్ర మ.2.55
వర్జ్యం : రా.11.57-1.27
దు.మ.12.30-1.14, 2) మ.2.43-3.27
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేసి ముందుకు సాగుతారు. విందు, వినోదాలు.

**వృషభం :** అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు. అలాగని చేతులు కట్టుకుని ఊరికని కూర్చోండరు.

**మిథునం:** ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలంగా ఉంటుంది. ఆహ్వానాలు ఆనందం కలుగజేస్తాయి.

**కర్కాటకం:** చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలు చోటు చేసుకుంటారు. ఆకస్మికంగా ధనలాభం.

**సింహం:** ఆహ్వానాలు ఇరకాటంలో వేసే విధంగా ఉంటాయి. సహోద్యోగులతో మెలకువగా మెలగండి.

**కన్య :** స్వయంకృషి ప్రయోజనాల పరిరక్షణకు ఉపక్రమిస్తారు. బంధువులను కలుస్తారు.

**తుల :** మానవతా విలువలు, దేశభక్తి, దేశరాజకీయాల వంటివాటిపైన చర్చలను, సంభాషణలను సాగిస్తారు.

**వృశ్చికం:** ఆత్మీయులలో ఏర్పడిన అంతర్గత విభేదాలు తలనొప్పిగా పరిణమిస్తాయి. వస్తులాభం.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు.

**మకరం:** గృహం, స్థలాలు, వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం చేయూత

**విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం పూర్తి స్థాయి సహకారం: కేంద్ర మంత్రిమనోహర్‌లాల్ ఖట్టర్**

**రాష్ట్ర గృహ నిర్మాణ, పురపాలక పట్టణాభివృద్ధి, ఇంధన శాఖలు,ఏపీజెన్కో, ఏపీట్రాన్స్ కో, ఏపీ డిస్కమ్స్‌పై సమీక్ష**

**హౌసింగ్ లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరిన మంత్రి కొలుసు పార్థసారథి**



**విజయవాడ.డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి దోహదం చేసే అన్ని ప్రాధాన్యతా రంగాల్లో ఏపీకి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల, ఇంధన శాఖల మంత్రివర్యులు మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. విజయవాడలోని ఓహోటల్‌లో స్టేట్ హౌసింగ్, ఎనర్జీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలపై కేంద్రమంత్రి రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఆయా శాఖల పనితీరు, రాష్ట్ర ప్రభుత్వ చర్యలు, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు కేంద్రమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణం, పుర పాలకపట్టణాభివృద్ధి, ఇంధన రంగాలకు సం బంధించి కేంద్రం ఏపీకి కేంద్రం ఆర్థికంగాను, ఇతరత్రా అండగా ఉంటుందన్నారు. ఏపీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనితీరు చాలా బాగుందన్నారు. గృహ నిర్మాణ, పురపాలక పట్టణాభివృద్ధి, ఇంధన రంగాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రశంసించారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పీఎంఏవై అర్బన్ 2.0 కి శ్రీకారం చుట్టామన్నారు. పీఎంఏవైయు, హౌసింగ్ లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం లేఅవుట్లలో మౌలిక సదుపాయలను పట్టించుకోలేదన్నారు. దీంతో చాలామంది ఇప్పటికీ గృహ ప్రవేశానికి నోచుకోలేకపోతున్నారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి పార్థసారథి ప్రతిపాదనలకు కేంద్రమంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి గతంలోనే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా జరిగాయని తెలిపారు. అలాగే అమృత్ 2 పథకం పనులు కొనసాగింపునకు సహకరించాలని గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమృత్ పథకం అమలుకు నోచుకోలేదన్నారు. మంత్రి నారాయణ ప్రతిపాదనలకు కేంద్రమంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం.. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను మంత్రులు కొలుసు పార్థసారథి, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్ జ్ఞాపిక, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు విజయానంద్, అజయ్ జైన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ కన్నబాబు, హౌసింగ్ ఎండీ రాజాబాబు, పురపాలక శాఖ కమిషనర్ హరి నారాయణన్, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, మెప్మా ఎండీ తేజ్ భరత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య విభాగం ఇంజినీరింగ్ చీఫ్ మరియన్న తదితరులు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్‌ను క్షయరహితంగా మార్చేందుకు సహకారం: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశాన్ని క్షయరహిత దేశంగా పూర్తి స్థాయిలో మార్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ పూర్తిగా సహకరిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "నిక్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్" విజయవంతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాకు హామీ ఇచ్చారు. నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ కింద, "నిక్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్"ను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 347 జిల్లాల్లో ప్రారంభించింది. మన రాష్ట్రంలో విజయనగరం జిల్లాను ఈ ప్రచారం కోసం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా, కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సత్యకుమార్ యాదవ్‌తో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 25.52లక్షల మంది టీబీ రోగులు ఉన్నారని, ప్రతి లక్షమందికి 179 బాధితులు ఉన్నారని వెల్లడించారు. విజయనగరం జిల్లాలో "నిక్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్"ను విజయవంతం చేయాలని మంత్రిని కోరారు. కేంద్ర మంత్రి విజ్ఞప్తిపై సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు.

రాష్ట్రాన్ని క్షయ రహితంగా మార్చేందుకు శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో 76,590 మంది టీబీ బాధితులు ఉన్నారని చెప్పిన మంత్రి, క్షయ వ్యాధి, మరణాల రేటును గణనీయంగా తగ్గించేందుకు శక్తి వంచన లేకుండా పని చేద్దామని అన్నారు. "నిక్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్" విజయవంతానికి పూర్తి స్థాయిలో సహకరించాలని అధికారులకు సూచించారు.

"నిక్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్"లో భాగంగా, వైద్య ఆరోగ్య శాఖ విజయనగరం జిల్లాలో పెద్ద సంఖ్యలో శిబిరాలు, విస్తృతంగా అవగాహన ప్రచారాలు నిర్వహిస్తుంది. క్షయ సోకేందుకు ఆస్కారం ఉన్నవారితో పాటు సాధారణ ప్రజలకు కూడా పరీక్షలు చేసి టీబీ కేసులు గుర్తిస్తుంది. మధుమేహం ఉండి 60 సంవత్సరాలు పైబడిన వారికి, ధూమపానం మద్య పానం అలవాటు ఉన్నవారికి, గతంలో టీబీ నిర్ధరణ అయినవారికి సన్నిహిత కుటుంబ సభ్యులకు, బీఎంఐ 18 కంటే తక్కువ ఉన్నవారికి టీబీ నిర్ధరణ పరీక్షలు చేస్తారు. వైద్య శిబిరాలు, ప్రచార కార్యక్రమాల నిర్వహణతో పాటు క్షయ నిర్ధరణ పరీక్షలు చేసేందుకు ప్రత్యేకంగా "నిక్షయ్ వాహన్"లు ఏర్పాటు చేశారు. అక్కడికక్కడే ఛాతీ ఎక్స్‌రే తీయడానికి "నిక్షయ్ వాహన్"లో పోర్టబుల్ ఎక్స్‌రే మెషీన్ ఉంటుంది. నాట్ టెస్టింగ్ కోసం కూడా "నిక్షయ్ వాహన్"లో ఏర్పాట్లు ఉంటాయి. "నిక్షయ్ శివిర్" విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, పౌర సంఘాలు, ప్రైవేట్ ఆసుపత్రులు సహకరిస్తాయి, భాగస్వామ్యం తీసుకుంటాయి.

# దేశవ్యాప్తంగా రైల్వే ఎన్నికల్లో 83.68శాతం పోలింగ్

**పలుచోట్ల 90శాతం దాటిన వైనం**

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 8,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రైల్వే శాఖలో ఈ నెల 4నుంచి 6వరకు జరిగిన రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు-3-2024లో కార్మికులలో వచ్చిన మార్పు,చైతన్యాన్ని చూస్తుంటే ఈ ప్రభంజనం కార్మికలోకపు కళ్యాణానికి నిదర్శనమా?లేక నిశబ్ద విప్లవానికి నాందినా?అనే అభిప్రాయం వెల్లడవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైల్వేలో దేశవ్యాప్తంగా ఉన్న జోనల్,ఉత్పత్తి కర్మాగారాలలో కలిపి మొత్తం 11,12,078మంది ఓటర్లకు గాను 9,30,586మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా 83.68శాతం పోలింగ్ నమోదు చేసి నూతన శకానికి శుభారంభం చేసింది. ఇక మరికొన్ని రైల్వే జోన్‌లలో 90శాతం మైలురాయి మార్కును సైతం దాటడం చారిత్రాత్మకం. ఆయా రైల్వే జోన్లలో మొత్తం ఓటర్లు,నమోదైన పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి. సెంట్రల్ రైల్వే జోన్‌లో మొత్తం 90,195మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ ముగిసే సమయానికి 73,658మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 81.67శాతం పోలింగ్ నమోదైంది. తూర్పు రైల్వేలో 97,761ఓట్లకు గాను 78,928ఓట్లు పోల్ కాగా(80.74శాతం), ఈస్ట్‌సెంట్రల్ రైల్వేలో 78,228ఓటర్లకుగాను 62,133ఓట్లు పోల్ అయి(79.43శాతం),ఈస్ట్ కోస్ట్ రైల్వేలో 45,186ఓటర్లకు గాను 38,752 ఓట్లు పోల్ అయి(85.76శాతం),నార్తర్న్ రైల్వేలో 1,24,323మంది ఓటర్లకు గాను 1,05,886 ఓట్లు పోల్ అయి(85.17శాతం),నార్త్ సెంట్రల్ రైల్వేలో 65,734మంది ఓటర్లకు గాను 52,802మంది ఓట్లు పోల్ అయి(80.33 శాతం),ఈశాన్య రైల్వేలో 45,027మంది ఓటర్లకు గాను 37,504ఓట్లు పోల్ అయి(83.29శాతం),ఈశాన్య సరిహద్దు రైల్వేలో 52,699మంది ఓటర్లకు గాను 45,597మంది ఓట్లు పోల్ అయి(86.52శాతం),ఉత్తర పశ్చిమ రైల్వేలో 45,889మంది ఓటర్లకు గాను 41,380మంది ఓట్లు పోల్ కాగా(90.17శాతం), సదరన్ రైల్వేలో 76,653మంది ఓటర్లకు గాను 68,153మంది ఓట్లు పోల్ కాగా 88.91శాతం చొప్పున ఓట్లు పోల్ అయ్యాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 78,434ఓటర్లకు గాను 68,029ఓట్లు పోల్ కాగా 86.73శాతం పోలింగ్ నమోదైంది. ఆగ్నేయ రైల్వేలో 76,393 ఓట్లుండగా 56,750ఓట్లు పోల్ కాగా(74.29శాతం), మధ్య ఆగ్నేయ రైల్వేలో 44,219ఓట్లకు గాను 38,715ఓట్లు పోల్ కాగా(87.55శాతం),నైరుతి రైల్వేలో 36,935 ఓట్లకు గాను 31,683ఓట్లు పోల్ అయి(85.78శాతం) పశ్చిమ రైల్వేలో 86,699ఓట్లకుగాను 70,441ఓట్లు పోల్ కావడంతో 81.25శాతం,పశ్చిమ మధ్య రైల్వేలో 51,260ఓట్లుండగా 45,177ఓట్లు పోల్ కావడంతో 88.13శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

అలాగే చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్(సిఎల్‌డబ్ల్యూ)లో 7,535ఓట్లకుగాను 7,033ఓట్లు పోల్ కావడంతో 93.34శాతం, కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ(ఆర్‌సిఎఫ్)లో 5,605 ఓట్లకు గాను 5,055ఓట్లు పోల్ కావడంతో 90.19శాతం,మెట్రో రైల్వే జోన్‌లో 3,303ఓట్లకు గాను 2,910ఓట్లు పోల్ కావడంతో 88.10శాతం చొప్పున దేశవ్యాప్తంగా 19రైల్వే జోన్‌లు/ఉత్పత్తి కర్మాగారాలలో కలిపి మొత్తం 11,12,078మంది ఓటర్లకు గాను 9,30,586ఓట్లు పోల్ కావడంతో పోలింగ్ శాతం 83.68శాతంగా నమోదు కావడంతో వీటి ప్రభావం రానున్న ఫలితాలపై తీవ్రంగా చూపనుంది.

# అమరావతిలో బసవ తారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతిలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం 15 ఎకరాలను కేటాయించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు కీలక సమాచారం.నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని ఇటీవల ఆసుపత్రి చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ , సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ పరిశీలించారు. ఆ ప్రాంతంలో హెచ్‌టీ విద్యుత్తు లైన్లు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించాలని సీఆర్డీఏ అధికారులు ట్రాన్స్‌కోకు లేఖ రాశారు. లైన్ల తొలగించే పనులను ఇప్పటికే కాంట్రాక్టుకు ఇచ్చినట్లు సమాచారం.

**ఫేజ్1లో 300 పడకలతో** బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ని నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. భవిష్యత్తులో దీన్ని 1000 పడకలకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి యాజమాన్యం పలు డిజైన్లను తయారు చేసింది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇప్పటికే రెండు సార్లు సీఆర్డీఏ కార్యాలయానికి వచ్చి కమిషనర్‌తో సంప్రదింపులు జరిపారు. విద్యుత్ లైన్ల తొలగింపు పూర్తి అయితే జనవరిలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం.

## యువతిపై కత్తిదాడి నిందితుడిని వెంటనే అరెస్టు చేయండి

**కడప ఇన్‌ఛార్జి ఎస్పీకి మంత్రి సవిత ఆదేశం**



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లా వేముల మండలం కొత్తపల్లిలో యువతిని అతి కిరాతకంగా కత్తితో దాడి చేసిన ఉన్మాది కుళాయప్పను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇన్చార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడును జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రేమించాలంటూ యువతిపై ప్రేమోన్మాది దాడి చేసిన విషయం తెలిసిన వెంటనే ఇన్చార్జి ఎస్పీతో మంత్రి ఫోన్లో మాట్లాడారు. పరారీలో ఉన్న నిందితుడిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత యువతికి మెరుగైన వైద్యమందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. యువతికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితుడు ఎంతటివాడైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## విజయసాయిరెడ్డిపై బుద్దా వెంకన్న పోలీసులకు ఫిర్యాదు


**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఆయన విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబును కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డిపై కేసు నమోదు చేయాలని సీపీని కోరామని బుద్దా వెంకన్న వెల్లడించారు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళతామని స్పష్టం చేశారు.

కాకినాడ పోర్టు అంశాన్ని తప్పుదారి పట్టించేందుకు విజయసాయి మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. స్కాంలో ఇరుక్కున్న జగన్ జైలుకు వెళతారని తెలియడంతో విజయసాయి ఈ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఈ వ్యాఖ్యలు విజయసాయిలోని ఉన్మాదానికి పరాకాష్ఠ అని, ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. గత ఐదేళ్లలో వైకాంగ్రెస్ పార్టీ నేతలు లెక్కకు మిక్కిలిగా దారుణాలకు పాల్పడ్డారని, వారి బాధితులు ఇప్పుడు పోలీసులకు, కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. కేవీ రావు కూడా అలాగే పోలీసులకు ఫిర్యాదు చేస్తే, కులం అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను ఎత్తిచూపితే కులం పేరుతో కుట్రలు చేస్తారా? అని మండిపడ్డారు.

## వైఎస్సార్సీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించండి : వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు,పార్టీ కార్యకర్తల విశ్వాసం కోల్పోయిన జగన్మోహనరెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకొని విజయమ్మకు అప్పగించాలని మహిళామి కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ సూచించారు. ఏపీ సిఎం చంద్రబాబును మార్చాలంటూ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.విజయవాడలో ఎంపీ కేశినేని చిన్నిని కలిసిన తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వంలో ప్రతి స్కీం వెనుక స్కాం నడిపినట్లు ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయని, వీటిపై సమాధానం చెప్పుకోలేక ముఖ్యమంత్రి పదవిని వివాదం చేయడానికి అత్యుత్సాహం చూపుతున్నారని దుయ్యబట్టారు. తాను తెలుగుదేశంలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మవెల్లడించారు. వచ్చే వారం టిడిపిలో చేరేందుకు రంగం సిద్దమైందన్నారు. ఈ విషయమై ఎంపీ చిన్నితో చర్చించామన్నారు. ఈ భేటి రాజకీయంగా ప్రాధ్యాన్యం సంతరించుకోగా చేరిక ముహూర్తం ఇంకా నిర్ణయించలేదు. ఇటీవల ఆమె వైకాంగ్రెస్‌పార్టీలో కీలక స్పోక్స్ ఉమెన్‌గా వ్యవహరించిన వాసిరెడ్డి పద్మ మహిళా కమీషన్ చైర్మన్‌గా పనిచేసారు. ఆమె గత సార్వత్రిక ఎన్నికల్లో రాజమండ్రి వైకాంగ్రెస్ సీటు ఆశించి భంగపడ్డారు.ఆ పార్టీ ఓడిపోయిన తరువాత కొంత కాలం దూరంగా ఉన్నారు.తరువాత రాజీనామా చేసిన వాసిరెడ్డి తెలుగుదేశం నాయకులతో కీలకంగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి సన్నిహితంగా ఉంటున్నారు. ఆమెను టీడీపీలో చేర్చుకునేందుకు సీఎం చంద్రబాబు సముఖత తెలిపారంటున్నారు. పద్మ టీడీపీ చేరే సందర్భంలో రాజమండ్రి, నందిగామ,జగ్గయ్యపేటకు చెందిన కొందరు వైకాంగ్రెస్ పార్టీ నేతలను వెంటపెట్టుకుని వెళ్లే అవకాశం ఉందంటున్నారు.




మన బడి పత్రికను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యామంత్రి లోకేష్

## మనబడి మాస పత్రికను ఆవిష్కరించిన సిఎం

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రూపొందిన మనబడిమాసపత్రికను తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆవిష్కరించారని సమగ్ర శిక్షా పథక రాష్ట్ర సంచాలకులు బి శ్రీనివాసరావు గారు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ గారు, ఎంపీ టి కృష్ణ ప్రసాద్ గారు, ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ గారు, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గారు, డైరెక్టర్ విజయరామరాజు గారు, బాపట్ల కలెక్టర్ వెంకట మురళి గారు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కందీపికలా ఉపయోగపడే మనబడి మాసపత్రికను రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు అన్నింటికి నెలనెలా పంపుతామని తెలిపారు. సామాజిక మాధ్యమాలు, వాట్సప్, యాప్, వెబ్సైట్ ద్వారా ఖిమనబడిఖి ఈ కాపీ అందరికీ చేరుస్తామన్నారు. విద్యార్థులు వేసిన బొమ్మలు, రాసిన కథలు, కవితలు, పాటలు, వినూత్న ప్రయోగాలు, ఆటలు, సాధించిన విజయాలు బహుమతులు, విద్యార్థుల విజయ గాథలకు పత్రికలో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తల వ్యాసాలు, ఆలోచనలతో మాస పత్రికను అందంగా ,ఆకర్షణీయంగా తీసుకురావడం తమ లక్ష్యమని వివరించారు. మనబడి గౌరవ సలహాదారులుగా ఉన్నతాధికారులు, ఎడిటర్‌గా తాను, వర్కింగ్ ఎడిటర్‌గా సీనియర్ జర్నలిస్ట్ చల్ల మధుసూదన రావు, పీఆర్వోగా గణేశ్ బెహరా, సలహా సభ్యులు, ఎడిటోరియల్ కమిటీ మాసపత్రిక ప్రచురణ బాధ్యతలు చూస్తుందని తెలిపారు. రచనలు పంపాల్సిన చిరునామా: ఆసక్తిగల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ రచనలను "సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడిటర్, సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయం, కేబీసీ బాయ్స్ హైస్కూల్ కాంపౌండ్,పటమట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా,ఆంధ్రప్రదేశ్, పిన్ : 520 010, వాట్సాప్ నంబర్ : 87126 52298కు పంపవచ్చున్నారు.



## రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి రాహుల్ మీనా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలో పలు రైస్ మిల్లులను ఆదివారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆకస్మిక తనిఖీ చేశారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో దేవి రైస్ మిల్లును, కరప మండలం అరట్లకట్ల గ్రామంలో వెంకటేశ్వర ట్రేడ్స్ రైస్ మిల్లులను జాయింట్‌కలెక్టర్ రాహుల్ మీనా తనిఖీ చేశారు. రైస్ మిల్లులో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు, మద్దతు రేటు తదితర వివ రాలను ఆయన పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఏం దేవులా నాయక్, మండల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో కెనరాబ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్త :** విజయవాడలో కెనరాబ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాన్ఫాల్‌కోట, విజయప్రస్థ ను కెనరాబ్యాంక్ ఎండి, సిఇఓ కె సత్యనారాయణరాజు ఆదివారం ప్రారంభించారు. ఈ కాన్ఫాల్ కాజిల్‌నునిర్మించడంలో విశేష విజయం సాధించిన కె రవి కుమార్, సిబిఓఏ బృందాన్ని అభినందించారు. కెనరాబ్యాంక్ వృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న అసోసియేషన్ ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతిపాదించిన అనేక సంక్షేమ చర్యలకు సంబంధించి ఎండి, సిఇఓ తీసుకున్న తక్షణ నిర్ణయాలకు ఆయన అభినందించారు.

కార్యక్రమంలో సిబిఓఏ ప్రతినిథులు, కెనరాబ్యాంక్‌విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి, రాష్ట్రవ్యాప్తంగా కెనరా బ్యాంక్‌కు చెందిన 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.




ఆదివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న కెఆర్ సూర్యనారాయణ

## రాష్ట్ర వార్డ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీస్ సమస్యలు పరిష్కరించాలి

**విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్డ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీస్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడలో ఏపి రాష్ట్ర వార్డ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మంచి విద్యార్హతలున్న వారు ఈ వార్డు ఎన్విరాన్‌మెంట్ ఉద్యోగానికి కోరి మరీ వచ్చారని వారికి కనీసం సమయపాలన లేకుండా, పబ్లిక్‌హాలిడేలు లేకుండా నిర్విరామంగా పనిచేయిస్తున్నారని, వెంటనే కూటమి ప్రభుత్వం వారికి సమయపాలన తో పాటు పబ్లిక్ హాలిడేలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో టెక్నికల్ పోస్టులుగా తీసుకున్నారని, కానీ వారితో రోజుకు 10 గంటలకు పైగా చెత్తకుప్పలు, మురికి కాలువల వెంట తిప్పుతున్నారని, టెక్నికల్ పోస్టుల్లో నియామకమయిన వారిని వెంటనే టెక్నికల్ అవసరాలకు వాడుకోవాలని, నిర్ధిష్టమైన జాబ్‌చార్ట్ విడుదల చేయాలన్నారు. ఏపి గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను విలీనం చేస్తారా లేదా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని, విలీనం చేస్తే నోటిఫికేషన్లో తెలిపినట్లుగా పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్, ఎంఎఅండ్‌యుడిలో టెక్నికల్ పదోన్నతులు కల్పించాలన్నారు. సమావేశంలో ఏపిజిఎ రాష్ట్ర నేత రమేష్, నాగసాయి, ఎన్విరాన్‌మెంట్ సెక్రటీస్ నేతలు శంకరరావు, హనుమంతు, పార్థసారధి, భానుప్రకాష్, రఫీ, రమేష్, గణేష్, రేఖ, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా తక్షణ చర్యలు తీసుకోండి కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులు ఇప్పటికే పంట కోసి ధాన్యాన్ని రాసులుగా పోసి ఉంటే ఆధాన్యం వర్షాలకు తడవకుండా కాపాడేందుకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు,సంయుక్త కలెక్టర్లను ఆదేశించారు.ధాన్యపు రాశులను వర్షాలకు తడవకుండా సమీప రైసు మిల్లులకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా ఎక్కడైనా రైతులు కోతలు కోసి ధాన్యాన్ని రాసులుగా వేసి ఉంటే ఆధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు సమకూర్చాలని సియం జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. వర్షాలు పడే సమయంలో రైతులెవరూ పంట కోత చేయకుండా వ్యవసాయ శాఖ సూచనలను రైతులందరూ పాటించే విధంగా చుడాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు.ఆ మేరకు సీఎంవో కార్యాలయం నేటి రాత్రి ప్రకటన విడుదల చేసింది.

9-12Pg6exHMNWJQE.qxd:9-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1






# 11,12 తేదీల్లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

## తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలోనూ, సామాజిక కార్యక్రమాల్లోనూ, విద్యార్థులకు జీవిత మార్గాలను ఉపదేశించటంలో తిరుపతి ఐఐటి చొరవ చూపుతుంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఈనెల 11,12 తేదుల్లో నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 ప్రతిష్టాత్మక గ్రాండ్ పినాలేకు సిద్ధమౌతున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. ఈ ప్రతిష్టాత్మక పినాలేకు తిరుపతి ఐఐటికి కూడ అవకాశం వచ్చిందని ఇది గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో ఆవిష్కరణలు,సాంకేతిక పురోగతికి నాయకత్వం వహించటానికి విద్యామంత్రిత్వ శాఖ గుర్తించిన 51నోడల్ కేంద్రాలలో తిరుపతి ఐఐటికూడా ఒకటిగా గుర్తింపబడినట్లు వివరించారు. తిరుపతికి అవకాశం లభించటం గమనిస్తే ఇదో మైలు రాయి అని ఆయన అభివర్ణించారు. హ్యాకథాన్ 2024 ఎలైట్ టీంల కలయికకు సాక్షమివ్వనున్నదని సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. వీటిలో ప్రతి ఒక్కటి దేశ వ్యాప్తంగా ఉన్న ఆరుగురు ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులను కల్గి ఉంటుందన్నారు. వీరు అయుష్ మంత్రిత్వ శాఖ గుర్తించిన నాలుగు క్లిష్టమైన సమ్యల ప్రకటనలకు పరిష్కారం రూపొందించటానికి కఠిన మైన పోటీ ఉంటుందన్నారు.

**కీలక సమావేశంలో తిరుపతి ఐఐటి:** భారత దేశంలోని ప్రముఖ కళాశాలలతో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనేందుకు తిరుపతి ఐఐటికి అవకాశం రావటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమస్య ప్రకటనలు సంప్ర దాయ వైద్యం,సంపూర్ణఆరోగ్యం యొక్క డొమైన్‌లోని ఒత్తిడి అవసరాలను ప్రతిబింబిస్తాయని వివరించారు. ఈ రంగాలలో ఆవిష్కరణలను పెంపొందించడంలో ప్రభుత్వం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే టీంలు వారి ఆసాధారణమైన సమస్య-పరిష్కారం నైపుణ్యాలను విన్నూత్న ఆలోచనల కోసం నిశితంగా ఎంపిక చేయబడ్డాయన్నారు. దేశంలోని కొన్ని ప్రకాశంతమైన మనస్సుల ప్రదర్శనకు వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేయటం హర్షణీయం అన్నారు. ప్రతి సమస్య ప్రకటనపై విజేతలకు భారత ప్రభుత్వం నగదు బహుమతులను అందించి సత్కరిస్తుందన్నారు. యువతలో పరిశోధన మరియు అభివృద్ధి,సంస్కృతిని ప్రోత్సహించటంలో ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. ఈ గ్రాండ్‌పినాలె భారత దేశ విద్యార్థుల చాతుర్యాన్ని ప్రదర్శించటానికి వేదికగా మాత్రమే కాకుండా దేశ పురోగతిపై అర్థవంతమై ప్రభావాన్ని చూపటానికి సిద్దంగా ఉందన్నారు.

కొత్తతరం ఇంజనీర్లు, వ్యవస్తాపకులు పెంపొందించటంలో తిరుపతి ఐఐటి ముందంజలో ఉందని డైరెక్టర్ సత్యనా రాయణ అభిప్రాయపడ్డారు.స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. ఆవిష్కరణల శక్తి ద్వారా స్వాలంబన భారతదేశాన్ని ముందుకు నడిపిస్తుందని డైరెక్టర్ సత్యనారాయణ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.



శివయ్యను దర్శించుకునేందుకు వేచి ఉన్న భక్తులు

# తుఫాన్ హెచ్చరికలను లెక్క చేయని శివభక్తులు

## రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** ఓ వైపు వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలను జారి చేస్తున్నా శివభక్తులు లెక్క చేయక తండోపతండాలుగా కదలి వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 30వేల మంది భక్తులు హాజరయ్యారు. నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా 120 అభిషేకాలు జరిగినట్లు ఆలయాధికారులు రికార్డుప్రకారం ప్రకటించారు. భక్తుల రాకతో సన్నిధివీధిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. ప్రవేశ నాలుగవ గేటు పక్కనే ఆటోలు, కార్లు అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసినా పట్టించుకునే దిక్కులేదు. ఇక ఇక్కడ డ్యూటీలు నిర్వహిస్తున్న సెక్యూరిటి సిబ్బంది కానీ హోంగార్డులు కానీ ఆటోలను నియంత్రించలేకపోయారు.దాంతో ట్రాపిక్ గంటల కొద్ది నిలబడిపోయింది.

**శివనామస్మరణతో పునీతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.ఓ ఇటీవల ఫెంగలాన్ తుఫానుతో రాష్ట్రంలోనూ, తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురిసాయి.మరో వైపు ఈ నెల 11నుంచి మరో తుఫాను ముప్పు పొంచి ఉందని వాతావారణ శాఖ హెచ్చరికలు అయితే దానిని కూడా లెక్కచేయక భక్తులు తండోతండాలుగా కదలి వచ్చారు.ఆలయంలో ఎటుచూసినా జనమే జనం అన్నట్లు మారింది పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి శని, ఆది,సోమవారాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. చెన్నై నుంచి తండోపతండాలుగా భక్తులు కదలివచ్చారు. పలువురు భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడంతో ఆలయం భక్తుల సందడితో నిండిపోయింది. శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆదివారం రాహుకాల సమయంలో అధికసంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కోరిన భక్తులందరికి అభిషేకాల సేవలందించటానికి అధికారులు చొరవ చూపారు.

**కిక్కిరిసిన జనసందోహం:** ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం,, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం,హార హార మహాదేవ శంభోశంకరా అంటూ దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీని గమనించిన ఇఓ వి.కె సాగర్‌బాబు వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుతీసుకున్నారు. ఇక వచ్చిన భక్తులవాహనాలు ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేశారు.

కాంట్రాక్టర్లు సొమ్ములు వసూలు చేసుకుంటున్నారు కానీ వవాహనాలకు కనీసం నీడ కల్పించటం లేదు. వీధులే వారికి పార్కింగ్ మారుతుంది. సన్నిధివీధి, జలవినాయక బ్రిడ్జిపై వచ్చిన భక్తులు వాహనాల పార్కింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. దేవస్థానం అధికారులు ఏడాదికి కోట్లు పార్కింగ్‌ఫీజులను వసూలు చేసుకుంటున్నారు. కానీ వాహనాల పార్కింగ్‌కు సరైన స్థలం లేదు.

# మంచు ఫ్యామిలీలో అంతుబట్టని అంతర్గత కలహాలు

## పరసర్వం దాడులంటూ పెద్దఎత్తున ప్రచారం

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కుటుంబంలో విభేదాలు అంటూ ఆదివారం ఉదయం నుండి సోషల్ మీడి యాలో విపరీతంగా ప్రచారం జరిగింది. ఈ విషయం గురించి వార్తలు వైరల్ కావడంతో మంచు మోహన్‌బాబు వైపు నుండి మధ్యాహ్నాం ఒక నోట్ విడుదల చేశారు. ఎలాంటి గొడవలు జరగలేదని, కేవలం అపోహలు మాత్ర మేనని, నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలు ప్రసారం చేయవద్దన్నారు. అయితే మోహన్‌బాబు కుమారుడు తనపై దాడి చేశారని 100కు కాల్ చేశా రని పోలీసులు అంతర్గతంగా నిర్ధారించారు. దీనికి బలం చేకూరుస్తూ మంచు మనోజ్ దంపతులు జూబ్లీహిల్స్‌లోని ఓ ఆసుపత్రికి కట్లతో తన భార్యతో కలసి వచ్చిన దృశ్యాలు బయటకువచ్చాయి. ఈ విషయం గురించి పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్నా మోహన్‌బాబు కుటుంబం నుంచి కానీ, మనోజ్‌వైపు నుండి కానీ ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. ఇటు పోలీ సులు కూడా ఈ విషయంలో మౌనం వహించారు. కాగా గత కొంతకాలంగా తండ్రీకొడుకుల మధ్య ఆస్తుల విషయంలో గొడవలు తీవ్రస్థాయిలో జరుగుతున్నట్లు ఫిలింనగర్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వారిరువురు నోరు తెరిచి మాట్లాడితే కానీ నిజానిజాలు బయటపడవు. అప్పటివరకు ఈ ఊహాగానాలు రకరకాలుగా జరుగుతూనే ఉంటాయి.

# వీనులవిందుగా సాగిన కృష్ణవేణి సంగీత నీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కేంద్ర పర్యాటక శాఖ సంయుక్తంగా నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం ఆదివారం దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ గాత్రసంగీత కళాకారులు పాల్గొన్నారు. విజయవాడ కళాకారుల త్యాగజార పంచరత్న కీర్తనల ఆలాపన, కర్నాటక సంగీత గానామృతం ఈ ఉత్సవంలో భక్తులను ఆద్యంతం అలరించింది. అలనాటి మేటి ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలను ఉద్దండులైన సంగీత విద్వాంసులు మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్, మల్లాది మోదుమూడి సుధాకర్, పోవూరి గౌరీనాథ్, పోవూరి గాయత్రి, విష్ణుబొట్ల కృష్ణవేణి, మల్లాది కార్తిక త్రివేణి, నరసమ్మ బృందం కీర్తనల ఆలాపనలతో భక్తులకు కర్ణామృతాన్ని పంచారు. ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ఈ కార్యక్రమం ద్వారా మరోమారు భక్తులకు అందిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా సంగీత కళాకారులను ఘనంగా సన్మానించి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.






గానామృత ఝురితో మైమరపిస్తున్న సంగీత విద్వాంసులు, విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మఆలయంలో జరిగే నిత్యాన్నదానపథకానికి ఏలూరుకు చెందిన అముజూరి సత్యవాణి రు.1లక్షను విరాళంగా ఆదివారం అందించారు. దాతకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మకు ఆదివారం విజయవాడకు చెందిన రాజేశ్వరి నృత్యనికేతన్ నాట్యాచార్యులు ఆర్ఎస్‌వై రాజేశ్వరి నేతృత్వంలో తిలోత్తమబాయి, లక్ష్మిచైత్ర, తనుశ్రీ, రిషిత, ఉషారాణి, పియూష, హస్విక, హర్షప్రియ, భవానీ తదితర 15 మంది కళాకారులు అల రింపు, వినాయకకౌతం, దశావతారములు, థిల్లా నా, సంధ్యసమయం, వేణుగానరవంబు, ముద్దు గారే యశోధ, జయజగధ్ జననీ తదితర అంశాలకు నృత్యప్రతిభను ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

కళాకారులకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.



# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాకుంటే చరిత్రహీనుడు కానున్న కెసిఆర్

### పదేళ్లలో ఏంచేశారని మాపై బిఆర్ఎస్ చార్జీషీటు

### మోడీని, బిజెపి హామీలపై కేంద్రమంత్రులను నిలదీయాలి

### రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ విగ్రహావిష్కరణకు బిఆర్ఎసే అధినేత కెసిఆర్ రాకుంటే చరిత్రహీనుడిగా మిగిలిపోతా రంటూ రాష్ట్ర ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చ రించారు. ఆదివారం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలో ఏర్పాట్లను ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. సభప్రాంగణం మొత్తం కలియతిరిగి పరిశీలించి అధికా రులకు పలు సూచనలు కొమటిరెడ్డి చేశారు. వేదికపై ప్రజాప్రతినిధులు అందరు కూర్చునేలా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు.సభకు వచ్చేవారికి ముఖ్యంగా మహిళలకు ఎటువంటి అసౌకర్యం వుండకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.సచివాలయం భద్రతా సిబ్బంది పోలీసులు సమన్వయంతో పని చేయాలని సందర్శకుల రాకపోకలను ఏలాంటి ఇబ్బందులు లేకుండా నియంత్రణ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బం దులు వారికి కలుగకుండా చూడాలని ఆయన పోలీ సులను కోరారు. అనంతరం ఆయన చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు రావాలని అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానించామని మంత్రి కొమటిరెడ్డి వివరించారు. తెలంగాణపై, తెలంగాణతల్లిపై ప్రేమ ఉన్నవారు ప్రతిఒక్కరు వస్తారని ఆయన తెలిపారు. నిజమైన తెలంగాణ వాదులు ఎవరో తెలిసే వేదిక ఇది అని ఆయన అన్నారు. తెలంగాణ విగ్రహావిష్కరణకు రానివారంత తెలంగాణ ద్రోహులే అని ఆయన సిద్దాంతీకరించారు.త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం అని కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీకాంతచారి చావునోట్లో తలపెట్టిచని పోతే కెసిఆర్ మాత్రం ఎట్ల బయటపడ్డారో ప్రజలందరికి తెలుసని కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. హారీశ్‌రావు, కెటిఆర్‌లది రాజకీయ ఉనికి కోసం చేసే పోరాటం అని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షపాత్ర పోషించడంలో వారు విఫలమైనారని ఆయన విమర్శించారు.

హారీశ్‌రావు కెటిఆర్ గురించి మాట్లాడడం అనవసరం అని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించా ఇక నేను కూడా మాట్లాడను అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి కాంగెస్ పాలనపై చార్జ్‌షీట్ వేసేంద నైతికత లేదని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని అలా చేయకపోతే తలనర్కుకుంటానని ఒక్కటికాదు వందలసార్లు చెప్పికూడా ఆయన ఏవీ ఆచరించలేదని అటువంటి అప్పుడు ఎందుకు చార్జీషీటు వేస్తున్నట్లు అని మంత్రి వెంకటరెడ్డి ప్రశినంచారు. బిజెపి పార్టీకి కూడా కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే స్థాయి ఉందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌కుమార్‌లు ముందుగా గత సంవత్సరకాలంలో ప్రతికూల పరిస్థితిలో కూడా మేం చేసిన అభివృద్ధి,ప్రభుత్వశాఖలలో ఉద్యోగకల్పనను చూడాలని ఆయన సూచించారు. బిజెపి 2014లో అధికారంలోకి రాగానే నల్లధనం తీసుకొచ్చి ప్రతి వ్యక్తి అకౌంట్లో 15లక్షల రూపాయలు జమచేస్తామని చెప్పి 11ఏళ్ళగా ఎందుకు చేయలేదో వివరణ ఇచ్చుకొని మాపై విమర్శలు చేయాలని ఆయన సూచించారు. బిజెపి ఇచ్చిన పలు హామీలు, రాష్ట్రపునర్విభజన చట్టం ప్రకారం కేంద్రం తెలంగాణకు ఇవ్వాల్సిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల గురించి మోడీని కేంద్ర మంత్రులు బండిసంజయ్, కిషన్‌రెడ్డిలు ప్రశ్నించాలని కొమటిరెడ్డివెంకటరెడ్డి హితవు చెప్పారు.

# సిరియా అధ్యక్షుడు

>> వ్యతిరేక దిశలోకి తిరిగిప్రయాణించడం మొదలై తర్వాత ఫ్లైట్‌రాడార్‌మ్యాప్‌నుంచి కనిపించకుండాపోయినట్లు తేలింది. అయితే సిరియా అధికారులు మాత్రం ధృవీకరించడంలేదు. జామింగ్, ట్రాకింగ్, ఎర్ర్, లేదా కూల్చివేసినా ప్రమాదానికి గురైనా ఇలా జరగుతుందని చెపుతున్నారు. ఇదిలా ఉంటే సిరియా ఆర్మీ కమాండ్ ఇప్పటికే అధ్యక్షుడు అసద్ శకం ముగిసిందని తమ ఆఫీసర్లకు సమాచారం అందించారు. సిరియా ప్రధాన ప్రతిపక్షం హాది అల్ బహ్రా కూడా దేశరాజధాని అసద్‌నుంచి విముక్తిపొందిందని తెలిపింది. 50 ఏళ్ల అణిచివేత, 13 ఏళ్ల నేరాలు దౌర్జన్యాలు సుదీర్ఘకాలం పాటు అవస్థలు యుద్ధం ఆక్రమిత సేనల నియంత్రణ నేటితో ముగిసాయని ప్రకటించారు. ఇక సిరియాలో కొత్తశకం మొదలయిందన్న సోషల్‌మీడియా పోస్టులు పెరిగిపోయాయి. 2000వ సంవత్సరంనుంచి దేశాన్ని పాలించిన ఆయన దేశాన్ని వదిలిపారిపోయాడు. 1971లో ఆయన తండ్రి హాఫెజ్ అల్‌అసద్‌పాలనతోకలిపి సుమారు ఆరుదశాబ్దాలు ఉక్కుపిడికిలితో పాలించిన అసద్‌ల కుటుంబ పాలనకు తెరపడింది. అరబ్ వసంతం ప్రభావంతో 2011లో తిరుగుబాటు వచ్చింది. సిరియాలో అంతర్యుద్ధం జరిగింది. తుర్కియే, ఇరాన్,అమెరికా, సౌదీ అరేబియా,ఖతార్, హెజ్‌బొల్లాలు రంగప్రవేశంచేసాయి. దీనితో ఘర్షణలు మరింత ముదిరాయి. 2015లో అసద్ పదవీచ్యుతివరకూ వచ్చాడు. ఆయన షియావర్గం అల్లవీట్‌కు చెందిన వ్యక్తిఇ. 12శాతం జనాభా ఉంది. బషర్ షియా వర్గం కావడంతో ఇరాన్‌రంగంలోకి దిగి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాను దించింది. రష్యన్‌వాయుసేన రంగంలోకి దిగి తిరుగుబాటుదారుల కేంద్రాలపై దాడులుచేయడంతో వెనక్కుతగ్గారు. అసద్‌పెద్దన్న బషీర్ రాజకీయ వారసుడని భావించారు. అయితే 1994లో బషీర్‌రోడ్డుప్రమాదంలో చనిపోయాడు. లండన్‌లో డాక్టర్ అయిన బషర్ దేశానికి వచ్చి అధ్యక్షుడుగా ఉన్న తండ్రి మరణించడంతో బషర్‌ను తదుపరి అధ్యక్షుడుగా ప్రకటించారు. బషర్‌కు 34 ఏళ్లేకావడంతో ఆయన కోసం ప్రత్యేకించి చట్టాన్ని కూడా సడలించారు. బషర్‌ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలు దేశానికి నష్టంగా మారాయి. ద్రవ్యోల్బణంపెరిగింది. 2011లో పెద్ద ఎత్తున ఉద్యమయాలులేచినా ఉక్కుపాదంతో అణిచివేసారు. దీనితో పౌరయుద్ధం అంతర్యుద్ధం పెచ్చుమీరింది. పదిలక్షలకుపైగా ప్రజలు బలైయిపోయారు. లక్షలమంది వలసలు వెళ్లారు. ఇప్పటికిప్పుడు సిరియా పునర్నిర్మాణం కష్టమే. నగరాలు పట్టణాలు గ్రామాలు దాదాపు 70శాతం ఘర్షణలతో స్మశానంగా మారాయి. కొత్తగా అధికారం చేపట్టేవారు జాతుల ఘర్షణలు నివారించాలి. అతివాదులు అధికారంలోకి వస్తే పశ్చిమదేశాలు సహకారం ఉండదు. అంతేకాకుండా దేశ పునర్నిర్మాణానికి లక్షలకోట్ల డాలర్లు కావాలి. అరబ్‌దేశాలు అందించేస హాకారంతోపాటు అభివృద్ధిచెందిన దేశాలు చేయూతనివ్వాలి. ఏంజరుగుతుందో కాలమే సమాధానం చెపుతుందన్న అంచనాలున్నాయి.

# ప్రభుత్వ అసమర్థతకు ఆర్ఒబి నిదర్శనం

### అధికారులతో చర్చించి వంతెన పూర్తి చేయిస్తాం

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

**ఘట్‌కేసర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులు అసంపూర్తిగా ఉండటం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శ నమని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఘట్ కేసర్‌లో రైల్వే వంతెన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరా హారదీక్షలు 8వ రోజుకు చేరుకుంది. జెఎసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు కూర్చొని నిరసన తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేరుకొని దీక్ష శిభిరాని సందర్శించి దీక్ష చేస్తున్న నాయ కులతో చర్చించిన అనంతరం వారికి నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, నాయకులు సోమసాని రమేశ్, చుక్కల రవిశంకర్, బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, మెడబొయిన నరేశ్, ఉదయ్ కుమార్, నాని, సుమిత్, ప్రతాప్‌లు దీక్షలో కూర్చుకున్నారు. ఈసందర్భంగా ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇక్కడ ఆర్ఓబీ పనులు పూర్తి కాకపోవడం ఎక్కడ చూడలేదనా న్నరు. వంతెన మంజూరు చేయాలని నిరాహారదీక్షలు చేస్తారు గాని పూర్తి చేయాలని దీక్షలు చేయడం ఎక్కడ చూడలేదని అన్నారు. పాలకుల తప్పుడు విధానాల కారణంగా దాదాపు రూ.2 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్‌కు అందకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శిం చారు. జమ్మికుంటలో రైల్వే వంతెన మంజూరు చేసినప్పుడు ఘట్‌కేసర్ ఆర్ఓబీ కూడాకి నిధులు కేటాయించారని జమ్మికుంటలో కొన్ని సంవత్స రాల క్రితమే వంతెన పూర్తి చేశారని ఇక్కడ మాత్రం ప్రభుత్వాలు మారినా వంతెన పూర్తి కాకపోవడంతో రైల్వేగేటుతో ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రైల్వేట్రాక్‌పై కేంద్ర రైల్వేశాఖ కొన్ని సంవత్సరాల క్రితమే వంతెన పూర్తి చేసిందని ఇరువైపులా వంతెన పనులు చేయించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, బాధితులకు నష్టపరిహారం చెల్లించడంలో, న్యాయపరమైన అడ్డంకులు తొలగించే ప్రక్రియల్లో విఫలమైందని ఆయన విమర్శించారు. ఆర్అండ్‌బి, రెవెన్యూశాఖల అధికారులతో చరి ్చంచి వంతెన పనులు త్వరగా పూర్తి అయ్యేలా తనవంతు కృషి చేస్తామని ఈటల హామీ ఇచ్చారు. అంతకుమందు మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సోసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, రిటైర్డ్ హెచ్ఎం బచ్చు మారయ్యగుప్త, నాయకులు బచ్చు ప్రమోద్‌గుప్త, అల్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.




నిరాహారదీక్ష శిభిరంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి రాజేందర్

# తెలంగాణ అస్తిత్వమే రచయితల లక్ష్యం కావాలి

### ఘనంగా తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, వర్తమాన సందర్భం ప్రధానాంశంగా తెరసం పదేళ్ల సాహిత్య సభలో వక్తలు




సభలో ప్రసంగిస్తున్న డా. నందిని సిధారెడ్డి, నాళేశ్వరం శంకరం, వేణుగోపాలస్వామి తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రచ యితల సంఘం తెరసం, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు తెలంగాణ అస్తిత్వ సాహిత్యం-వర్తమాన సందర్భం ప్రధానాంశంగా పదేండ్ల సాహిత్య సభలు అర్థవంతంగా ఘనంగా జరిగాయి. తెరసం అధ్యక్షుడు డా. నాళేశ్వరం శంకరం సభాధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ప్రధాన కార్యదర్శి డా. వి.శంకర్ సంఘ పదేళ్ల నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశానికి ఘనపురం దేవేందర్ స్వాగతం పలు కగా ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయుడు పరాంకుశం వేణుగోపాల స్వామి ప్రారంభోప న్యాసంలో ఉద్యమంకాలం నాటి తెలంగాణ సోయి రచయితలకు ఎల్లప్పుడూ ఉండాలని, పాలకులు తెలంగాణ అస్తిత్వ చిహ్నా లకు దూర మవుతున్నప్పుడు తప్పక ప్రశ్నిం చాలని అన్నారు. విశిష్ట అతిథి ప్రఖ్యాత కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ కాకతీయ తోరణం, బతుకమ్మ, చార్మినార్ మొదలైనవి తొలగించడాన్ని రచయి తలుగా ఖండించాలని అభిప్రాయపడ్డారు. విద్వేష సంస్కృతిని వ్యతి రేకించాలన్నారు. తెలంగాణలోని బహుళ, సామ రస్య సంస్కృతి పెంపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ భాష, జీవితం, సంస్కృతిని మార్కెట్ సరుకుగా మారుస్తున్న ధోరణి నశించాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథి ప్రసిద్ధకవి నికిలేశ్వర్ తెలంగాణ రచయితలకు ప్రగతిశీల దృక్పథం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం తెలంగాణ అస్తిత్వ సాహి త్యం-వర్తమాన సందర్భం అనే అంశంతో మధ్యాహ్నం జరిగిన సాహిత్య సదస్సులో ఆచార్య సి.కాశీం సాహిత్యం; కొల్లాపురం విమల సంస్కృతి, ఆచార్య బాణాల భుజంగరెడ్డి భాష గురించి ప్రసంగించారు. తెలంగాణ అస్తిత్వమనేది నిరంతర ప్రక్రియని, తెలంగాణ ఉన్నన్ని రోజులు తెలంగాణ జీవితం, సాహిత్యం ఉంటుంది.. ప్రజాస్వామిక, మానవీయ విలువలు కోసం తెలంగాణ రచయితలు కృషియాలని వారు అన్నారు.

తదుపరి తెలంగాణ రచయితల సంఘం తరఫున ప్రచురించిన ఇల్లు కవితా సంకలనం; నిశిత సాహిత్య వ్యాసాలు; పచ్చబొట్టు కవితా సంపుటి, కాలవదారుల్లో పుస్తకాలను ఆవిష్కరించారు. చివరిగా రాత్రి జరిగిన కవిసమ్మేళనంలో ప్రముఖ కవులు చమన్, ఆశారాజు, దాశరాజు రామారావు, కందుకూరి శ్రీరాములు, మోత్కూరు అశోక్‌కుమార్, ధూళిపాల అరుణ, సామిడి జగన్‌రెడ్డి, నెల్లుట్ల రమాదేవి, జి.నరసింహస్వామి, ఎం.కవిత, కొండపల్లి నీహారిక, సిహెచ్.ప్రకాష్, నల్లగొండ రమేష్, దాసరి మోహన్, యరకల యాదయ్య తదితరులు పాల్గొని తమ తమ కవితాగానంతో ఆహుతులను తన్మయుల్ని చేశారు.

9-12Pg5exHMNWJQE.qxd:9-12Pg5exHMNWJQE.qxd 1/1/02 5:58 AM Page 1



# ఉక్రెయిన్‌కు యుఎస్ తాజాగా బిలియన్ డాలర్ల సాయం

## సాయాన్ని వేగవంతం చేసిన బైడెన్ సర్కార్



**న్యూయార్క్, డిసెంబరు 8:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసేరోజు దగ్గర పడే కొద్దీ బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తోంది. తాజాగా ఉక్రె యిన్‌కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ. 8.4 వేల కోట్లు) సాయం చేస్తామని అమె రికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిక్ ప్రకటించారు. ఇప్ప టికే దేశ కాంగ్రెస్ ఆమోదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టక ముందే కీవ్‌కు అందజేసేందుకు తొందర పడు తోంది. 'త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభు త్వం చేతికి వెళుతుంది. వారే ఈ యుద్ధం ఏ మార్గం లో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నే ళ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముం దుకెళ తారని ఆశిస్తున్నాను' అని లాయిడ్ ఆస్టిన్ పేర్కొన్నారు.

ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనీషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు.

భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలి యన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటివరకు 62 బిలియన్ డాలర్ల ఆయుధాలు, ఇతర సాయం అందిం చారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను గణనీయంగా పెంచింది. దీనికితోడు ఉత్తరకొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి.

అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్‌కు రెండో విడత సాయం కింద ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇటీవలే అందిం చింది. వీటి సాయంతో తాము రష్యా క్షిప ణులను కూలుస్తున్నట్లు జెలెన్స్కీ కూడా ధ్రువీ కరించారు. రెండేళ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడు లకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్‌కు అనుమతులు లభించాయి.





## సమిస్తిపూర్ రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై కోతుల కొట్లాట

# ఆగిపోయిన పలు రైళ్లు

**పాట్నా, డిసెంబరు 8:** రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారమ్‌పై రెండు కోతుల మధ్య ఫైట్ జరిగింది. రబ్బరు వంటి వస్తువును ఒక కోతి విసిరేసింది. అది కాస్తా విద్యుత్ ఓవర్‌హెడ్ వైర్‌ను తాకింది. ఆ కారణంగా షార్ట్ సర్క్యూట్ కావడంతో పలు రైళ్లు ఆగిపోయాయి. బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం సమస్తిపూర్ జంక్షన్ రైల్వే ప్లాట్‌ఫారమ్ నంబరు 4 సమీ పంలో అరటిపండు కోసం రెండు కోతులు కొట్లా డుకున్నాయి. వాటిలో ఒక కోతి రబ్బరు వంటి వస్తువును మరో కోతిపైకి విసిరింది. అయితే ఆ వస్తువు ఓవర్‌హెడ్ వైర్‌ను తాకడంతో షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో విద్యుత్ వైరు తెగి రైలుబోగిపై పడింది. ఈనేపథ్యంలో రైల్వే సిబ్బం ది మరమ్మతులు చేశారు. కాగా, ఈ సం ఘటన వల్ల ప్లాట్‌ఫారమ్ నంబరు 4పై నిలిచి ఉన్న సంపర్క్ క్రాంతిఎక్స్‌ప్రెస్ సుమారు 15 నిమి షాలు ఆలస్యంగా బయలుదేరింది. అలాగే పలు రైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.

# సిరియా అధ్యక్షుడు అసద్‌పై రష్యా, ఇరాన్‌కు ఆసక్తి లేదు



## అతడి పని ముగిసింది : డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 8:** పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌ను రష్యా, ఇరాన్‌ను కాపాడలేదని అమె రికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన తాజాగా సిరియా లో ప్రభుత్వ పతనంపై సోషల్ మీడియా ట్రూత్ లో స్పందించారు. 'అసద్ వెళ్లిపోయారు. ఆయన దేశం నుంచి పారిపోయారు. ఇన్నాళ్లు రక్షించిన పుతిన్ నేతృత్వంలోని రష్యా కూడా ఆయనపై ఏమాత్రం ఆసక్తి చూపలేదు. సిరియా యుద్ధానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు మాస్కోకు ఎలాంటి కారణం కనిపించలేదు. ఉక్రెయిన్‌తో యుద్ధం అసలు జరగాల్సింది కాదు.. ఇప్పుడు ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. దీనిలో దాదాపు ఆరు లక్షల మంది సైనికులు గాయపడటమో.. మరణించడమో జరగడమే అసద్‌ను పట్టించుకోక పో వడా నికి కారణం. రష్యా, ఇరాన్ బలహీనంగా ఉన్నాయి. యుద్ధం, చెత్త ఆర్థిక స్థితి, ఇజ్రా యెల్ వరుస విజయాలు దీనికి కా రణం. మరో వైపు జెలె న్స్కీ కూడా ఈ పిచ్చి పని ఆపేం దుకు వెంటనే ఓ ఒప్పందం చేసుకోవాలి. ఇప్పటికే నాలుగు లక్షల మంది ఉక్రెయిన్ సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పో యారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి.. చర్చలు మొదలుపెట్టాలి. చాలామంది జీవితాలు వృథా అయ్యాయి..చాలా కుటుంబాలు నాశనమ య్యాయి. ఇదే కొన సాగితే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది నాకు పుతిన్ సంగతి బాగా తెలుసు. తగిన చర్యలు చేపటా ల్సిన సమయం ఆసన్నమైంది. చైనా సాయం చేయొచ్చు. ప్రపంచం ఎదురు చూస్తోంది' అనిట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

# విపక్ష కూటమి నేతృత్వానికి మమతాబెనర్జీ సమర్థురాలే

## 'ఇండియా' బ్లాక్ నేతగా శరద్‌పవార్ మద్దతు



**ముంబై, డిసెంబరు 8:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణ మూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్‌పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నా యని చెప్పారు. 'దేశంలో సమర్థ నాయకురాలు, కూటమికి నాయకత్వం గురించి చెప్పే హక్కు ఆమె ఉంది. ఆమె పార్లమెంట్‌కు పంపిన ఎం పిలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నారు' అని అన్నారు. కాగా, హర్యానా, జమ్ము కాశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేప థ్యంలో మమతాబెనర్జీ దీనిపై ఇటీవల స్పందిం చారు. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహిం చడానికి సుముఖత వ్యక్తం చేశారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా తనపాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్షఫ్రంట్‌ను నడిపే బాధ్య తను కూడా తాను నిర్వహించగలనని మీడియా తో అన్నారు.

# ధర్మమార్గంలో యుద్ధం ముగించాలన్నదే మా అభిమతం

## ట్రంప్,మేక్రాన్‌లతో జరిగిన త్రైపాక్షిక చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు



**వాషింగ్టన్, డిసెంబరు 8:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్‌నేత డొనాల్డ్‌ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మ్యాక్రాన్‌లతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. రష్యా ఉక్రెయిన్‌యుద్ధాన్ని న్యా యమైన మార్గంలో ముగించాలని తామంతా కోరుకుంటున్నట్లు జెలెన్స్కీ తెలిపారు. భవిష్యత్తులో మూడుదేశాలమధ్య సంబంధాలు సహకారంపై చర్చించినట్లు వెల్లడించారు. ఎలిసీ ప్యాలెస్‌లో డొనాల్డ్‌ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మేక్రాన్‌లతో త్రైపాక్షిక సమా వేశంలో పాల్గొన్నాను. రష్యాతోకొనసాగుతున్న యు ద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. యుద్ధం ముగింపు విషయంలో ట్రంప్ ఎప్పటిలాగే దృఢ నిశ్చ యం తో ఉన్నారని, ఉక్రెయిన్‌లో తిరిగి శాంతిని నెల కొల్పడం ప్రజలభద్రత తదితర అంశాలపై రెండు దేశాల అధినేతలతో చర్చించినట్లు జెలెన్స్కీ తెలి పారు. ఉక్రెయిన్‌కు వారి మద్దతు ఉంటుందని, యుద్ధ నివారణకు కృషిచేస్తామని హామీ ఇచ్చా రన్నారు. ఈ సమావేశం నిర్వహించిన మేక్రాన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్‌యుద్ధం త్వరలోనే ముగిసిపోవాలని కోరుకుంటున్నట్లు ట్రంప్ మేక్రాన్‌లు పేర్కొన్నారు. అయితే ఇందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న అంశంపై స్పష్టత రాలేదు. తాను అధికారంలోకి వస్తే రష్యా ఉక్రెయిన్‌యుద్ధాన్ని ముగిసానతనని, మూడో ప్రపంచ యుద్ధం రాకుండాచర్యలు తీసుకుంటానని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. 2019లో అగ్నిప్రమాదానికి గురైన ఫ్రాన్స్‌లోని నోట్రేడామ్ కేథడ్రల్‌ను పునఃప్రారంబించిన నేపథ్యంలో ట్రంప్ ఆకార్యక్రమానికి హాజర య్యారు. ఆదేశధ్యక్షుడు ఇతర నేతలతో సమా వేశం అయ్యారు. అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తొలిపర్యటన ఫ్రాన్స్‌సందర్శించిన ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మేక్రాన్ ఇరుదేశాల అధ్యక్షులతో చర్చల్లో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పెట్రోల్ బంకు ఆఫీస్‌లో దొంగతనం

## చోరికి ముందు దేవుడిని ప్రార్థించిన దొంగ!



**భోపాల్, డిసెంబరు 8:** పెట్రోల్ బంఉ ఆఫీస్‌లోకి ఓ దొంగ చొరబడ్డాడు. అక్కడి పూజా ప్రదేశాన్ని చూసిన అతడు దేవుడిని ప్రార్థించాడు. ఆ తర్వాత లక్షల్లో నగదు దొంగిలించి పారిపోయాడు. ఆ ఆఫీసులోని సిసిటివిలో రికార్డు అయిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మధ్యప్రదేశ్‌లోని మచల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి సుజల్‌పూర్ హైవేపై సోయత్ కలాన్ వద్దపెట్రోల్ బంకు ఆఫీస్‌లోకి ఒక వ్యక్తి చొరపడ్డాడు. లోపలున్న పూజా స్థలాన్ని చూసిన అతడు దేవుళ్ల ముందు ఒంగి ప్రార్థన చేశాడు. ఆ తర్వాత సిసిటివి కెమెరాను గమనించి దానిని ఆఫ్ చేసేందుకు ప్రయత్నించాడు. తర్వాత అక్కడ వెతికి రూ. 1.57 లక్షలు చోరీ చేశారు. కాగా, ఆ దొంగ పారిపోతుండగా పెట్రోల్ బంకు వద్ద నిద్రించిన సిబ్బంది మేల్కొన్నారు. ఆ వ్యక్తిని పట్టుకునేందుకు వెంబడించినా ఫలితం లేకపోయింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘ టనా స్థలంలో ఇనుపరాడ్, చీరను గుర్తించారు. పెట్రోల్ బంకులోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీ సులు పరిశీలించారు. దొంగను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నమీబియా మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా నెటుంబో



**విండ్‌హాక్(నమీబియా), డిసెంబరు 8:** నమీబియా యొక్క శాసనసమితి సభ్యులుగా శ్వాపో పార్టీకి చెందిన నేత నెటుంబో నాండిన్డైత్వా నమీబియా కొత్త రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఆమె ఈ దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచే యనున్నారు. 72 ఏళ్ల నాండిన్డైత్వా ప్రస్తుతం ఉపాధ్యక్షురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్ని కల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రమంత్రి ఎన్నికల్లో ఆమె 57 మంది ఓట్లను సాధించి, అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ విధంగా 50 కన్నా ఎక్కువ ఓట్లు గెలవడం ద్వారా ఆమె విజయాన్ని సాధించారు.ఆమె ఎన్నిక అనంతరం నమీబియాలో ప్రజలు శాంతి మరియు స్థిరత్వాన్ని ఎన్నుకున్నారు" అని ప్రక టించారు. ఆమె ఈ దేశాన్ని శాంతియుతంగా, ప్రజల సంక్షేమానికి అనుగుణంగా నడిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నమీబియా, దక్షిణ పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న దేశంగా ప్రసిద్ధి. గత కొన్ని దశాబ్దాలుగా ఈ దేశం స్వతంత్రత కోసం పెద్ద పోరాటాలను కొనసాగించింది. నమీబియా ఇటీవల కాలంలో మరింతగా శాంతియుతదేశంగా అభివృద్ధి చెందుతున్నట్లు గుర్తింపు పొందింది. నాండిన్డైత్వా అధ్యక్ష పదవిలో ఉన్నంతకాలం ఈ దేశం మరింత ప్రగతిశీల మార్గంలో కొనసాగాలని చూస్తోంది. శాంతి మరియు స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం, ప్రజల ఆరోగ్యం, ఆర్థిక సంక్షేమానికి కృషి చేయడం ఆమె ముఖ్య లక్ష్యాలని చెపుతున్నారు. ఈ ఎన్నికలతో నమీబియాలోఅనేకమంది మహిళలకు పోటీ చేసే అవకాశాలు మరియు నాయకత్వ స్థాయిలలో ఉన్న అవకాశాలను మరింత పెంచేలా ఉన్నాయి. నమీబియా మహిళా నాయకత్వంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం పెరుగుతుందన్న విశ్వాసం ఆ దేశ ప్రజల్లో ఇపుడిపుడే పెరుగుతోంది. నమీబియా అధనయక్షపదవికి జరిగిన ఎన్నికల్లో ఈసారి నాండి ఎన్‌డైత్వాకు భారీ పోలింగ్ లభించింది. విపక్ష స్వతంత్ర అభ్యర్థి పేట్రియట్స్‌ ఫర్‌ఛేంజ్ పార్టీనుంచి పోటీచేసిన వ్యక్తికి 25.5శాతం మాత్రమే పోల్ అయ్యాయి. ఈ ఎన్నికలను తాము గుర్తించడం లేదని అనేక అవకతవకలు జరిగాయని ఐపిసి ప్రకటించింది. ఖనిజవనరులు పుష్కలంగా ఉన్న దేశం కావడంతో నైరుతి ఆఫ్రికా పీపుల్స్ ఆర్గనైజేషన్(స్వాపో) పార్టీ ఆధ్వర్యంలోఉన్న ఎన్‌డైత్వా మొట్టమొదటి మహిళా అధ్యక్షురా లుగా రికార్డుసాధించారు. 1990లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన తర్వాత మొట్టమొద టిసారి మహిళ అధ్యక్షపదవికిఎనినకయ్యారు. గర్భస్రావాలపై ఆమె కఠిన కార్యాచరణ అవలంబిస్తామన్నారు. సుమారు 1.5 మిలియన్ల రిజిస్టరు అయిన ఓటర్లు ఓటుహక్కు వినియో గించుకున్నారు. 77శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలోని ఉత్తర ప్రాంతాలయిన ఓహాంగ్వేనా, ఓముసాటి వంటి ప్రాంతాలు స్వాపోకు మంచి పట్టున్న ప్రాంతాలు. అత్యధిక జనసాంద్రత ఉన్న ఖోమా స్ప్రాంతంలో 67శాతం పోలింగ్ నమోదయింది.

# సిఎం ప్రమాణస్వీకార సభలో దొంగల చేతివాటం



**ముంబయి, డిసెంబరు 8:** మహారాష్ట్రలో మహా యుతి కూటమి నాయకత్వంలోప్రభుత్వం కొలు వుదీరే సమయంలో దొంగలు తమ చేతివాటం చూపించారు. వేల సంఖ్యలో వచ్చిన ప్రజల నుంచి బంగారం, విలువైన వస్తువులు కాజే సారు. ఈ ఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచినచంది. దక్షిణముంబయిలోని ఆజాద్‌మై దాన్‌లో మహారాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులతోకలిపి దాదాపు ఐదువేలమందికిపైగా హాజరయ్యారు. ఈ క్రమం లోనే కొందరు కేటుగాళ్లు దొంగ తనానికి పాల్ప డ్డారు. 13 బంగారు గొలుసులను కాజేసినట్లు తేలింది. కొందరినుంచి సుమారు రూ.12 లక్షలకుపైగా విలువైన వస్తువులు చోరీ చేసారు. మరో మహిళ 20 గ్రాముల నగపోయిందని తెలిపింది. ఈవిధంగా మొత్తం 13 మంది ఫిర్యా దుచేసారు. కేసులునమోదుచేసిన ఆజాద్‌మైదాన్ పోలీసులు దర్యాప్తుచేపట్టారు. నిందితులను గుర్తించేందుకు సిసిటివి ఫుటేజిని పరిశీలి స్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల వెలువడిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతికూటమి 230 స్థానాలతో అఖండ విజయం సాధించింది. అయితే ఈ కార్యక్రమానికి సుమారు నాలుగువేలమందికిపైగా పోలీసులను నియమించారు. అయినాకూడా దొంగలు హాల్‌చల్‌చేసారంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. బంగారు గొలుసులు, ఫోన్లు, పర్సులు మొత్తం అందినకాడికి దోచేసుకున్నారని పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. సిసిటివి ఫుటే జిలను కూడా తనిఖీచేస్తున్నారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు జరగలేదని క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు తెలిపారు.

# ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై టియర్‌గ్యాస్



## చలో ఢిల్లీని నిలిపివేసిన రైతు నేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** రాజధాని సరిహద్దుల్లోని శంభువద్ద సుమారు 101 మందికిపైగా రైతులు నిరసనలు చేపట్టడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. రోడ్లను మొత్తం స్తంభింపచేసే ప్రయత్నాలను చెదరగొట్టారు. ఒకదశలో వారిపై భాష్పవాయు గోళాలు వదిలారు. కనీసమద్ద తుధరకు చట్టబద్ధత కల్పించాలన్న ఏకైక డిమాండ్‌తో హర్యానా సరిహద్దుల్లోని శంభువద్ద వీరు నిరసన ప్రదర్శనలు హోరెత్తిం చారు. అయితే పోలీసులకు రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో తొమ్మిది మంది రైతులకు తీవ్ర గాయాలు కావడంతోప్రస్తుతం నిరసనను వాయిదా వేసారు. అలాగే ఛలో ఢిల్లీని కూడా ఒకరోజువాయిదావేసినట్లుప్రకటించారు. అంతర్గతంగా సమావేశాలునిర్వహించుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడిం చారు. ఆదివారం మా నిరసనను నిలిపివేయాల నుకున్నామని, అయితే ఆందోళన మాత్రం కొనసాగుతుందని తెలిపారు. తమలో ఒకరైతు పిజిఐఆసుపత్రిలోచేరారని, విషమపరిస్థితుల్లో ఉన్నాడని, మరో తొమ్మిదిమందికి తీవ్ర గాయాల య్యాయన్నారు. అందువల్లనే తాత్కాలికంగా నిలిపివేసామన్నాడు. సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తామని రైతు నేత సర్వన్‌సింగ్ పాంథర్ చెప్పారు.

# స్పీకర్ పదవికి నర్వేకర్ నామినేషన్

**ముంబయి, డిసెంబరు 8:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బిజెపినేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలుచేసారు. ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్‌ఫవార్, బిజెపి రాష్ట్ర చీఫ్ చంద్ర శేఖర్ భవాంకులే చంద్రకాంత్‌పాటిల్ సమక్షంలో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. షెడ్యూలు ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో సోమవారం స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఏక్‌నాథ్‌షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. ఫడ్నవిస్ సీఎంగా షిండే,అజిత్‌ఫవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు.


# ఇవిఎంలపై విపక్షాల ఆరోపణలు అర్థరహితం

## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, డిసెంబరు 8:** మహారాష్ట్రలోని ప్రతిపక్షాలపై డిప్యూటి సీఎం ఏక్‌నాథ్‌షిండే ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈవీఎంలపై చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించకూడదని విమర్శించారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. ఈ వీఎంలపై తప్పుడు సమాచారాన్ని ప్రచారంచేసి ప్రజలకు అవాస్తవాలు చెపుతు న్నారని ముందుగా ఎన్నికల ఫలితాలను అంగీకరించాలని ఒకవేళ ఎన్నికల్లో మీరు గెలిస్తే ఈవీఎంలపై ఇలాంటి ఆరోపణలుచేస్తారా అని ఓడిపోయారు కాబట్టేప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేస్తున్నారన్నారు. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని ఓడిపోయామని ప్రతిపక్షాలు అంగీకరించకపతప్పదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని మహాయుతి కూట మికి 43.55 శాతం ఓట్లురాగా ఎంవిఎకు 43.71శాతం ఓట్లువచ్చాయి. ప్రతిపక్ష కూటమికి 31సీట్లురాగా అధికార కూటమికి 17 సీట్లు వచ్చాయి. అక్కడ స్కామ్ జరిగినట్లు చెప్పే ధైర్యం ఉందా అన్నారు. కాగా 288 స్థానాలున్న మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమికి 230 సీట్లతో మహాయుతి భారీ విజ యం సాధించింది. ఈ ఫలితాలపై ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగిందని ఎంవిఎపార్టీలు ఆరోప స్తున్నాయి. ఫలితాలపై ప్రజల్లో అనుమానాలు న్నాయని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఈవీఎంలపై ప్రజల్లో విశ్వాసంలేదని అయినా ఓటువేసార న్నారు. ప్రపంచమంతా బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తుంటే భారత్‌లోమాత్రమే ఈవీఎంలు ఎందుకని ప్రశ్నించారు. తాజాగా స్పందించిన షిండే ఈ వ్యాఖ్యలు చేసారు.

# ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్న కానిస్టేబుళ్లు



**శ్రీనగర్,డిసెంబరు 8:** జమ్ముకాశ్మీర్‌లోని ఉదం పూర్‌లో ఇద్దరు పోలీసులు ఒకరినొకరు కాల్చు కున్నారు. ఈ ఘటనలో మరో పోలీస్ గాయ పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకుని మృతదేహాలను స్వాధీనంచేసుకున్నారు. కేసునమోదు చేసి దర్యా ప్తుప్రారంభించారు.

ఆదివారం ఉదంపూర్‌జిల్లా కేంద్రంలోని కాళీమాత ఆలయం వెలుపల పోలీస్ వ్యాన్‌లో బుల్లెట్ గాయాలతో మృతి చెందిన పోలీసులు మృతదేహాలు కనిపించాయి. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసు బృందం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతోనే ఇద్దరు మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఇద్దరిమధ్య కలహాలే కారణమని అనుమా నిస్తున్నారు.

గ్రహంబల్ ప్రాంతంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని ఆతర్వాత ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతో ఇద్దరు మృతిచెందారని మరొకరు గాయపడ్డారని ఎస్సెస్పీ అమోద్ నాగ్‌పురే అన్నారు. డిపార్టు మెంట్ వాహనంలో సోపోర్‌లోని ఎస్టీసీ తల్వా రాకు వెళుతుండగా ఈ ఘటన జరిగిందని ఈ ఘటన వెనుకనక నిజానిజాలను తెలుసుకు నేందుకు విచారణ జరుపుతున్నట్లు వివరించారు. ప్రాథమిక విచా రణలో ఎకె47 రైఫిల్ ఉపయో గించినట్లు తేలింది.

గాయపడ్డ వ్యక్తి సురక్షితంగా ఉన్నాడని, పోస్టుమార్టం కోసం మృతదేహాలు ఉదంపూర్ జీఎంసికి తరలిం చినట్లు చెప్పారు.

## విశాఖలో నేరగాళ్లు తప్పించుకోలేరు!




(మొదటి పేజీ నుంచి)

పరిష్కార మార్గాన్ని చూపేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని సంబంధిత అధికారులతో, ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి వీలైనంత త్వరగా క్లెయిమ్ మొత్తం బాధిత కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.కాగా నగరంలో నమోదవుతున్న వివిధ రకాల కేసులకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు.

## ఆరిలోవలో నూతన పోలీస్ భవనాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత



(మొదటి పేజీ నుంచి)

నిమిత్తం జీవీఎంసీ నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావు, కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చీ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేపాడ చిరంజీవి రావు, డీసీపీ అజిత్, డి ఐ జి గోపీనాథ్, ఏసీపీ అన్నపు నరసింహమూర్తి, ఆరిలోవ సి ఐ హెచ్ మల్లేశ్వరరావు తో పాటు పోలీసు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాట్య సోయగం.. "మయూరి" వార్షికోత్సవం..!

### హృదయ కవాటాలు తెరచిన కూచిపూడి ప్రదర్శనలు

విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

అందెల రవళి అదిరింది. నాట్య సోయగం నవరసావిష్కారం చేసింది. ఆదివారం సాయంత్రం కళాభారతిలో నగరంలోని బాలయ్య శాస్త్రి లే-ఔట్‌కు చెందిన మయూరి నృత్య నికేతన్ 37వ వార్షికోత్సవం నయనమనోహరంగా సాగింది. నటరాజ విగ్రహానికి పుష్పమాలాలంకరణ తర్వాత నిర్వాహకులతో కలసి అతిథులు లాంఛనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవానికి శ్రీకారం చుట్టారు. తొలి ప్రదర్శనాంశంగా పురందర దాసర్ సంకీర్తన 'గజవదనా బేడువే గౌరీ తనయ......స హంసధ్వని రాగం లో ప్రేక్షకుల కరతాళధ్వనుల్ని సుతారంగా మీటుతుండగా నాట్య మయూరాలు పురివిప్పనారంభించాయి. గౌళ,ఆరభి రాగమాలికలో జేమ జేమ తనన.., పున్నాగవరాళి రాగంలో త్యాగరాజ స్వామి కృతి గంధము పుయ్యరూ..... రసప్లావనాయలను శృతి చేశాయి. మోహన రాగం ఆది/త్రిపుట తాళాలలో రాయారణ శబ్దం, షణ్ముఖ ప్రియ, బిహారి, మధ్యమావతి రాగమాలిక మిశ్రచాపు తాళంలో మండోదరి శబ్దం కృతులకనుగుణంగా కూచిపూడి అందెల రవళికి ఆడిటోరియంలో చప్పట్ల వర్షం కురిసింది. "శ్రీ శివ స్తోత్రనిధి" పారాయణ గ్రంథములో నుంచి తీసుకున్న స్తోత్రనిధి శివాష్టకం భక్తిభావనలొలికించింది. పదకవితా పితామహుడు అన్నమాచార్యుడి కలం నుంచి జాలువారిన చేరి యశోదకు శిశువితడు....మోహన రాగం/రూపక తాళం, మధ్యమావతి రాగం/ఆది తాళంలో అదివో అల్లదివో .... ఆనందభైరవి రాగం/రూపక తాళంలో ఇట్టి ముద్దులాడి బాలు డేడవాడు.... ( రాగం: ఆనంద భైరవి ) (తాళం: రూపక మెచ్చుకోలును సాగాయి. కళానిధి రాగం, ఆదితాళంలో కంచెర్లగోపన్న రచన గరుడగమన రారా నను నీ కరుణ నేలుకోరా...., మరకత మణిమయచేల తరంగం, అన్నమాచార్య సంకీర్తన చిన్ని శిశువు.. దేనికదే తమ ప్రత్యేకత చాటుకొని నాట్య గురువుల విశిష్టతను శిఖరాయమానంగా నిలిపాయి. హంసానంది రాగం, ఆదితాళంలో ఆలోకయే శ్రీ బాలకృష్ణం సఖి ఆనంద సుందర తాండవ కృష్ణం...., అఠాణ రాగంలో జతిస్వరం, కాపీ రాగంలో థిల్లానా.. ప్రదర్శనాంశాలన్నీ ప్రేక్షకులకు మధురానుభూతులు మూటగట్టాయి. మయూరి నృత్య నికేతన్ సంగీత, నృత్య సంస్థ వ్యవస్థాపక గురు ఉషారాణి, ఎం. మురళీ మోహన్‌ల నట్టువాంగ నిర్వహణ నాట్యకచేరీలను అద్భుతం మంచి రసపట్టులో నడిపించింది. గాన కోకిల కె. సూర్యనారాయణ అందించిన గాత్రం, ఆలాపనలు, వాయులీనంపై పి. గణపతి, మృదంగంపై అనంతరావు, తబలాపై ఫణికుమార్ అందించిన వాద్య సహకారం వీనుల విందు చేశాయి. ఎం. సన్ని, సిహెచ్ గీతిక, బి. వైష్ణవి, పి. గమ్య, జి. శారదా ప్రణతి, సీహెచ్ వైషుకి శ్రీవల్లిక, కె. కృతిక, కె. జ్ఞానిక ఈ వేదికపై అరంగేట్రం చేశారు. విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులతో ఆడిటోరియంలో పండగ వాతావరణం నెలకొంది. అతిథులు కూచిపూడి నాట్యంలో విశేష ప్రతిభ కనబరచిన చిన్నారులను జ్ఞాపికలతో సత్కరించారు. సంప్రదాయ కళలను భావితరాలకు యథాతథంగా అందించడంకోసం కంకణం కట్టుకొని పనిచేస్తున్న నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందించారు. తమ పిల్లల్ని సంప్రదాయ నృత్య, సంగీతాలతో మిళితం చేసి పెంచుతున్న తల్లిదండ్రులను అభినందించారు.

## వంజంగి మేఘాల కొండ, కొత్తపల్లి జలపాతం వద్ద కిక్కిరిసిన పర్యాటకులు..



పోయింది.జలపాత అందాలను తిలకిస్తూ జలపాతం వద్ద ఉన్న కొలనులో పర్యాటకులు స్నానాలు చేస్తూ ఎంజాయ్ చేసారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు.అల్లూరి జిల్లా లో ఉన్న అరకు అందాలు,జలపాతాలు,ప్రకృతి ప్రసాదించే అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులతో పర్యాటక ప్రదేశాలన్నీ కిక్కిరిసి పోయాయి.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అనంతబాబు



దేవీపట్నం,డిసెంబర్, 08, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పజిల్లాబాద్ గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అనంతబాబు ఆయన మాట్లాడుతూ ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రంపచోడవరం నియోజకవర్గం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని ఆ సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్నాను అని అనంత బాబు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం వైయస్సార్ సిపి కోఆర్డినేటర్ నాగులపల్లి ధనలక్ష్మి ఎంపీపీ కుంజ మురళి జెడ్పిటిసి శిరసం సత్యవేణి పెద్దబ్బు అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు కందుల బ్రహ్మీజీరావు మాజీ జడ్పిటిసి మట్టరాణి రాంబాబు వైఎస్ఆర్సిపి కార్యకర్త బొడ్డు శివాజీ తదితరులు పాల్గొన్నారు

## 400 మందికిపైగా కంటి పరీక్షలు

### 133వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

అచ్యుతాపురం, డిసెంబర్, 08, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 550మంది హాజరు కాగా 405మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 282కి ఉచిత అద్దాలను అందించి మిగతా 90 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 45మంది కి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, ఫలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ – ఇండియా పార్ట్ నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లా డుతూ, "బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం". బ్రాండ్ క్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం.

## సాంస్కృతిక ప్రదర్శనతో అలరించిన జాతీయ గిరిజన సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త




జాతీయ గిరిజన యువ సమ్మేళనంలో రెండవ రోజు సాంస్కృతిక ప్రదర్శనలతో మారుమోగిపోయింది. గీతం విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో చతిస్గడ్, ఒడిస్సా రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతిలను అలరించాయి. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గీతం యూనివర్సిటీలో జరుగుతున్న 16వ జాతీయ గిరిజన యువ సమ్మేళనంలో ఆదివారం వివిధ సాంస్కృతిక ప్రదర్శనను విద్యార్థులు ప్రదర్శించారు. రాష్ట్రాల నుంచి విచ్చేసిన ఆదివాసి విద్యార్థులు చక్కటి ప్రదర్శనలతో అందరిని మైమరిపించారు ఉదయం యోగాతో మొదలైన కార్యక్రమంలో జాతి నిర్మాణంలో దేశ భక్తి అంశంపై వకృత్వ నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధికారి గొర్లె మహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.వి.కె శ్రీకాకుళం జిల్లా అధికారి కె వెంకట్ ఉజ్వల్ ఏవో పృధ్వి అల్లం రాంప్రసాద్, ప్రసన్న, శ్వేత, జేమ్స్ జ్ఞానదీప్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ఎఐయు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఛాంపియన్‌షిప్ (మహిళల) యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ గెలుపు



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఎఐయు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఛాంపియన్‌షిప్ (మహిళల): యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ గెలుచుకుంది గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యంలో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఎఐయు) దక్షిణ మండల (సౌత్జోన్) పరిధిలోని 5 రాష్ట్రాలకు చెందిన అంతర్ విశ్వవిద్యాలయాల మధ్య మహిళల చదరంగం పోటీలను తేది: 08-12-2024న గీతం ఇన్చార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు ట్రోఫీని అందజేశారు. గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్, గీతం విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, గీతం క్రీడా విభాగం మేనేజర్ రితేష్ సిన్హ, వివిధ క్రీడా విభాగాలకు చెందిన కమిటీ అధికారులు పాల్గొన్నారు. ఎఐయు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఛాంపియన్షిప్ (మహిళల): తుది ఫలితాలు ప్రకటించబడ్డాయి ఎఐయు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఛాంపియన్‌షిప్ (మహిళల) అసాధారణమైన ప్రతిభను, దక్షిణ భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుండి పాల్గొనేవారిలో తీవ్రమైన పోటీని ప్రదర్శించడం ద్వారా ఘనంగా ముగిసింది.

**1వ స్థానం :** యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్

టోర్నమెంట్ అంతటా వ్యూహాత్మక నైపుణ్యం మరియు వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ద్వారా మద్రాస్ విశ్వవిద్యాలయం అద్భుతమైన ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలిచింది.

**2వ స్థానం:** అన్నా యూనివర్సిటీ

అన్నా యూనివర్శిటీ చదరంగంలో తమ సత్తాను నిరూపించుకుంటూ చివరి వరకు అత్యుత్తమ పోరాటాన్ని అందించి రన్నరప్ స్థానాన్ని కైవసం చేసుకుంది.


**3వ స్థానం:** భారతియార్ విశ్వవిద్యాలయం, కోయంబత్తూరు, తమిళనాడు

కర్నాటక విశ్వవిద్యాలయం స్థిరమైన గేమ్‌ప్లే మరియు బలీయమైన ప్రత్యర్థులపై నిలదొక్కుకోవడంతో మూడో స్థానంలో నిలిచింది.

**4వ స్థానం:** ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, తమిళనాడు

ఛాంపియన్‌షిప్ అంతటా విశేషమైన జట్టుకృషిని మరియు ప్రశంసనీయమైన కృషిని ప్రదర్శించి కేరళ విశ్వవిద్యాలయం నాల్గవ స్థానాన్ని సంపాదించుకుంది. ఈ ఈవెంట్ చదరంగం స్ఫూర్తిని మరియు ఈ మేధో క్రీడలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యతను జరుపుకుంది, పోటీతత్వమైన ఇంకా సామూహిక వాతావరణంలో విశ్వవిద్యాలయాలను ఒకచోట చేర్చింది.చివరగా ఎఐయు సౌత్‌జోన్ ఇంటర్ - యూనివర్సిటీ చెస్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమంలో జీఎం వైశాలి రమేష్ బాబును డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ సత్కరించింది.

## మానవాళికి మంచి మార్గ నిర్దేశాలు భగవద్గీత శ్లోకాలు



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఆధునిక సమాజంలో మానవాళికి భగవద్గీత శ్లోకాలు మంచి మార్గ నిర్దేశం చేస్తాయని ఎంవిపి కాలని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖపట్నం శాఖ క్లస్టర్ సూపరింటెండెంట్ ఎం.కాంతి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎంవిపి కాలని టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో జరిగిన పిల్లల భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచమంతా విద్వేషం, ఉన్మాదంతో రగిలి పోతున్న ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో మానవాళికి భగవద్గీత శ్లోకాలు మంచి మార్గంలో నడుపుతా యన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యన్నారాయణ మాట్లాడుతూ భగవద్గీత అభ్యాసం చేసే పిల్లలు సంస్కార వంతంగా జీవిస్తూ, క్రమశిక్షణ, కఠోర పరిశ్రమలతో జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటా రన్నారు. వీటిని అనునిత్యం అభ్యసించి అనుసరిస్తే మానవ జీవితం సుఖ శాంతులతో నిండుతుం దన్నారు. ఈ భగవద్గీతా శ్లోకాల పోటీల్లో 6,7,8,9 తరగతులు చదువుతున్న 70 మంది బాల బాలికలు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు, రెండో బహుమతి 750 రూపాయలు, మూడో బహుమతి 500 రూపాయలు అంద చేసారు. 6,7 తరగతుల విభాగంలో ప్రథమ బహుమతి ఎన్ .సమన్విత, ద్వితీయ బహుమతి ఎం.భానుశ్రీ, తృతీయ బహుమతి వి.తేజస్విని, 8,9 తరగతుల విభాగంలో ప్రథమ బహుమతి పి.కీర్తన, ద్వితీయ బహుమతి జి.సమీరా, తృతీయ బహుమతి పి.తేజశ్రీ, సంపూర్ణ భగవద్గీత విభాగంలో ప్రథమ బహుమతి కె.లలిత, ద్వితీయ బహుమతి కె.పద్మావతి, తృతీయ బహుమతి ఎస్.కృష్ణ వేణిలు సాధించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పి.సత్య కుమార్, కె.రమాదేవి, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేసారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి మానవాళికి భగవద్గీత, రామాయణం పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా ఎస్. శ్రీదేవి, బి.సత్య ప్రసాద్ శర్మ, ఎం.బాబ్జి, బి.పద్మజ వ్యవహరించారు.

## ఘనంగా తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమం




రంపచోడవరం డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లల చదువులు అభివృద్ధి చేయుటకు పాఠశాలల్లో భాగస్వాములు అవ్వాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ సమావేశానికి రంపచోడవరం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, ట్రైనింగ్ కలెక్టర్ భావన, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సమావేశం పాఠశాల చైర్మన్ డి. సురేందర్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్ సమావేశం ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ఏజెన్సీలోని విద్య అభివృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం డివిజన్ లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని అందరు విద్యార్థులు బాగా చదువుకొని జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ఉద్యోగాలు పొందే విధంగా బాగా చదువుకోవాలని ఆయన అన్నారు. ఈ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో విద్యార్థులు వివిధ ఆటలు ఆడుకునే విధంగా ఈ గ్రౌండ్ అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే విధంగా అందరం కలిసికట్టుగా బాల్యవివాహాలు నిరూపించే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులను ప్రాజెక్ట్ అధికారి కోరారు. అసిస్టెంట్ కలెక్టర్ భావన మాట్లాడుతూ ఏజెన్సీలోని విద్యార్థులకు విద్యతోపాటు జాతీయస్థాయిలో ఆటల పోటీల్లో పాల్గొని ఏజెన్సీకి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా అందరూ మంచి ఆరోగ్యంగా ఉండాలని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని విద్యను అభివృద్ధి చేసే విధంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆమె అన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్ మీటింగ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉద్యోగాలు పొందే విధంగా ఒక గోల్ పెట్టుకోవాలని విద్యార్థులను ఆయన కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు ఏ ఏ పనులు చేయుచున్నది తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని ఆయన అన్నారు. విద్యార్థులు చెడు స్నేహాలు చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో విద్యార్థులు మాదక ద్రవ్యాల అలవాటు పడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని డబ్బులు ఎరవేసి యువతీ యువకులకు మోసపూరితమైన మాటలు చెప్పి మిమ్ములను మోసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని ఆడపిల్లలు ఇంస్టాగ్రామ్ లో ఫోటోలు అప్లోడ్ చేసి మోసపోవద్దని ఆడపిల్లలకు ఆయన తెలిపారు. రంపచోడవరం ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు ద్వారా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అభివృద్ధి చేసే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా మధ్యాహ్నం భోజన పథకం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని మంచి చదువులు చదవాలని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని మంచి చదువులు చదవాలని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు లోను కాకుండా వాల్ పోస్టర్లను ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదుగా , ట్రైనింగ్ కలెక్టర్ గారి చేతుల మీదుగా, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు, కన్యాశులకం నాటకాము నిర్వహించారు. విద్యార్థులతో మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లులతో ముగ్గుల పోటీలు, సంస్కృతిక అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రైజులు అందజేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు యం.నాగేంద్ర పెద్ద మనసుతో భోజన ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా ఈ భోజన ఏర్పాట్లు చేసినటువంటి నాగేంద్రకు అందరూ అభినందనలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులతో విద్యాభివృద్ధి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ పి. స్రవంతి, ప్రధానోపాధ్యాయురాలు యం. పద్మ వతి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సబ్ ఇన్స్పెక్టర్ షరీఫ్, ఫిజికల్ డైరెక్టర్ కె. భవాని పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ బోర్డు సిబ్బంది నిర్లక్ష్యం - మూగజీవుల పాలిట శాపం

### తరచూ గోవుల మృతితో రైతుల ఆవేదన

గూడెం కొత్తవీధి, డిసెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలో ఆర్ వి నగర్ రేంజ్ కాఫీ బోర్డు సిబ్బంది నిర్లక్ష్యం గోవుల పాలిట శాపంగా మారాయి.వివిధ పనుల నిమిత్తమై గోతులు తవ్వి పూడ్చకపోవడంతో మేతకు వెళ్తున్న గోవులు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నాయి.దీంతో ఆ ప్రాంత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం మాలిగూడ గ్రామానికి చెందిన కొర్ర ముకుంద్ దుక్కిటెద్దు గోతులో పడి మృత్యువాత పడింది. దీంతో రైతు విచారం వ్యక్తం చేస్తూ కాఫీ బోర్డు సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ మూగజీవులు మృత్యువాత పడుతున్నాయని పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదని వాపోయారు.వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న తమకు గోవుల మృత్యువాతతో జీవనాధారం కోల్పోవలసిన పరిస్థితులు ఏర్పడతాయని సంబంధిత కాఫీ బోర్డు సిబ్బంది తక్షణమే స్పందించి గోతులను పూడ్చాలని డిమాండ్ చేశారు.

## మౌలిక సదుపాయాల కరువు - పట్టించుకునే వారెవరు?

### పూర్వ మావోయిస్టు అడ్డ మెట్టగుడకు కానరాని అభివృద్ధి

గూడెం కొత్తవీధి, డిసెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలో మారుమూల ప్రాంతమైన పూర్వ మావోయిస్టు అడ్డాగా పేరుగాంచిన మెట్టగూడ గ్రామానికి మౌలిక సదుపాయాల కష్టాలు వెంటాడుతున్నాయి. త్రాగునీరు లేక గ్రామానికి రహదారి సౌకర్యం లేక దాహం కేకలతో రవాణా కష్టాలతో ఆ గ్రామం అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో ఆ గ్రామానికి చేరడం లేదని సుమారు 40 కుటుంబాలు జీవనం సాగిస్తున్న తమ గ్రామానికి ఎటువంటి త్రాగునీటి పథకం గాని, రహదారి మంజూరు గాని ఇప్పటివరకు జరగలేదని గ్రామస్తులు వాపోయారు. ఇటీవల మంజూరైన పీఎం జన్మన్ గృహాల నిర్మాణానికి గృహపకరణాలు తరలించేందుకు రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామస్తులె నడుంబిగించి చేయి చేయి కలిపారు. శ్రమదానంతో తాత్కాలిక రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పోలీసు శాఖ సహకారంతో ప్రభుత్వం చొరవతో గ్రామానికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

## లంబసింగిలో పోలీసుల వాహన తనిఖీలు

చింతపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త



గిరిజన ప్రాంత ముఖద్వారమైన లంబసింగిలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఆదివారం ఎస్సై వెంకటేశ్వం రావు పర్యవేక్షణలో పోలీసులు వాహనా లను తనిఖీ చేశారు. ఏవోబీలో సీపీఐ మావోయిస్టులు పీఎల్జీఏ వారోత్సవాలు జరుపు కుంటున్నారు. వారోత్సవాలు ముగుస్తుండడంతో మావోయిస్టులు హింసా త్మక సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నదని పోలీసులు అప్రమత్తమ య్యారు. మరోవైపు పర్యాటకుల ముసుగులో గంజాయి సమ్మగర్లు సంచరించే అవకాశం ఉన్నదని పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈనేపథ్యయంలో లంబ సింగి జంక్షన్ వద్ద ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి విచిడిపెట్టారు. అనుమానితులపై ఆరా తీస్తూ గుర్తింపు కార్డులను పరిశీలించి విడిచి పెడుతు న్నారు.



# నాట్య సోయగం.. "మయూరి" వార్షికోత్సవం..!

- వార్త 6లో..



## విశాఖలో నేరగాళ్లు

# తప్పించుకోలేరు!

- చట్టానికి లోబడి సివిల్ కేసుల పరిష్కారం
- ఆటోవాలాల ఆగడాలకు చెక్
- రోడ్డు ప్రమాద బాధితులకు ప్రత్యేక సహాయ కేంద్రం
- భద్రంగా క్రైమ్ రికార్డులు
- కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి వెల్లడి

**ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖ నగరంలో క్రైమ్ రేట్ కూడా పెరుగుతూ వస్తోంది. దీనిని అరికట్టేందుకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. గత కొంతకాలంగా ఆర్థిక నేరగాళ్లు, పరాయి వ్యక్తుల ఆస్తులు కాజేసేవాళ్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సివిల్ కేసులు పోలీస్ స్టేషన్లలో సెటిల్ చేయకూడదన్న నిబంధన ఉన్నందున నేరుగా పోలీస్ కమిషనరేట్ ఫిర్యాదులు తీసుకుని సంబంధిత బాధితులకు త్వరితగతిన న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలియజేశారు.**



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

నగరంలో ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా ఆటోలు నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అంతేకాకుండా ఆటోలలో గంజాయి, మద్యం తరలింపు అలాగే ఆటోలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న విషయాన్ని గమనించామని వీటిపై కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇకపై నగరంలో ఆటోలను ఇష్టం వచ్చినట్లు నడపడానికి వీల్లేదని, ఓవర్ లోడ్ తో నడిపే ఆటో డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఆటో డ్రైవర్ల పూర్తి వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నామని ఆయన చెప్పారు. నగరంలోని నాలుగువేల మంది ఆటో డ్రైవర్లకు వీటన్నిటిపై అవగాహన కల్పించడంతోపాటు శిక్షణ ఇస్తామని రోజుకు 250 మందికి ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు.

ఇదిలా ఉండగా ప్రీలిటిగేషన్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం కింద వివిధ ఆస్తులకు సంబంధించిన వివాదాలను పరిష్కరిస్తున్నామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. మోసం చేసి డబ్బులు, ఆస్తులను కాజేసిన వారిని బాధితుల ఫిర్యాదు మేరకు ఇరుపక్షాల వారిని పిలిపించి సంబంధిత పత్రాలను పరిశీలించిన తర్వాత ఆస్తి హక్కు కలిగిన వారికి వాటిని తిరిగి ఇప్పించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. చిట్టీల పేరుతో డబ్బులు తీసుకుని ఎగ్గొట్టిన వారి నుంచి కూడా డబ్బు రాబట్టి బాధితులకు అందజేశామని చెప్పారు. చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న వీటిని ఇటీవల పెద్ద ఎత్తున పరిష్కరించి బాధితులకు న్యాయం చేసామని సి.పి వెల్లడించారు. ఈ ఏడాది జూలై 1వ తేదీ నుంచి డిసెంబరు మూడో తేదీ వరకు 172 వివాదాలను సామరస్యంగా పరిష్కరించామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. పది, పదిహేను సంవత్సరాల నుంచి పరిష్కారం కానీ అనేక కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేశామని ఆయన చెప్పారు. గతంలో అన్ డిటెక్టెడ్ కేసులను కూడా ఇప్పుడు డిటెక్ట్ చేస్తున్నామని సి.పి వివరించారు.

**రాష్ట్రంలో తొలిసారిగా రోడ్డు ట్రాఫిక్ ప్రమాద బాధితుల సహాయ కేంద్రం ఏర్పాటు**

ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో మరి ఎక్కడా లేనివిధంగా విశాఖ నగరంలో తొలిసారిగా రోడ్డు ట్రాఫిక్ ప్రమాద బాధితుల సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ సహాయ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాలలో చనిపోయిన, లేదా క్షతగాత్రులకు రావలసిన యాక్సిడెంట్ క్లైమ్ సకాలంలో అందడం లేదని దీని వలన బాధిత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అని చెప్పారు. బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలకు

వివరాలు 6లో..



## ఆరిలోవలో నూతన పోలీస్ భవనాన్ని

# ప్రారంభించిన హోంమంత్రి అనిత

**పోలీస్ విభాగం పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి**

ఆరిలోవ, డిసెంబర్, 08, ప్రభాతవార్త



ఆరిలోవ హనుమంతువాక వద్ద ఎకరం స్థలంలో 17 గదులతో విశాలముగా నిర్మించిన ఆరిలోవ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ఆదివారం రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమములో భాగంగా మంత్రి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేసి నూతన పోలీస్ స్టేషన్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆరిలోవ పోలీస్ స్టేషన్ అంటేనే అందరికీ జాలి ఉండేదని, తుఫాన్ షెల్టర్ భవనంలో ఎప్పుడు ఉంటుందో... ఎ ప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో పోలీస్ స్టేషన్ ఉండేదని, 2018లో శంకుస్థాపన జరిగినా కూడా ఐదు సంవత్సరాల్లో గత ప్రభుత్వంలో పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి నోచుకోని దాకానే లేదని తెలిపారు. కూ టమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీస్ శాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. సమాజంలో గుడి, బడి తో పాటు పోలీస్ స్టేషన్ కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ భవనంలో ఏసీబీ కార్యాలయం నిర్మాణం కోసం అదనపు అంతస్తు నిర్మించడానికి 2.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు కోసం ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో ఫర్నిచర్ ఇచ్చిన డివిస్ లేబరేటరీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేద ప్రజలకు మేలు జరుగుతుందని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిపించే ఘనత చంద్రబాబు దేనని తెలిపారు. పోలీస్ స్టేషన్ వద్ద మెరుగైన రహదారి

వివరాలు 6లో..

## జాతీయ కరాటే పోటీల ట్రోఫీ ఆవిష్కరణ



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఈనెల 15 నుంచి విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ పోర్టు స్టేడియంలో జరగనున్న జాతీయ కరాటే పోటీల ఓవరాల్ చాంపియన్ షిప్ ట్రోఫీని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ వడోకాయ్ కరాటే డో అసోసియేషన్, డ్రాగన్ ఫోర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 2వ వైజాగ్ ఓపెన్ జాతీయ పోటీలు విజయవంతం కావాలని ఈ సందర్భంగా గంటా ఆకాంక్షించారు. కార్యక్రమంలో వడోకాయ్ కరాటే డో అసోసియేషన్ అధ్యక్షుడు చిగురుపల్లి సతీష్ కుమార్, 8 వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, 42 వ వార్డు టీడీపి అధ్యక్షుడు అక్కిరెడ్డి జగదీష్, కరాటే అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్

# ఏపీ కోచ్‌గా అబ్బు



నర్సీపట్నం డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు న్యూఢిల్లీ ఇండోర్ స్టేడియంలో జరిగే నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ %-%17 బాక్సింగ్ టోర్నమెంట్ కు ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్గా నర్సీపట్నంకు చెందిన శాప్ కోచ్ అబ్బు ఎంపికయ్యారు. ద్రోణాచర్య అవార్డు గ్రహీత ఐ. వేంకటేశ్వరావు అబ్బును ఎంపిక చేసి పంపిస్తున్నారు. నర్సీపట్నంలో బాక్సింగ్లో ఎంతో మంది నేషనల్, ఇంటర్నేషనల్ బాక్సర్లను తయారు చేసిన అబ్బుకు ఈ అవకాశం రావడం పట్ల నర్సీపట్నం నింజాస్ అకాడమీ, నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్లు, డైరెక్టర్లు, చైర్మన్ వెలగా నారాయణరావు ప్రత్యేకంగా అభినందించారు.



# వైభవంగా శ్రీరామ పాదుకా ఆరాధన పూజ

## ఘనంగా గీతా జయంతి వేడుకలు





విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

దేశాభివృద్ధి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ పాలన ఆ శ్రీరాముని పాలనల ఉండాలని వాటికోసం ప్రార్దిద్దాం అని అపర రామానుజులు, ఆధ్యాత్మిక ఆచార్యులు త్రిదండి చిన్న జీయర్ స్వామి పిలుపునిచ్చారు. వారి ప్రత్యక్ష నిర్వహణ లో విశాఖ లో శ్రీరామ పాదుకా ఆరాధన పూజలు వైభవం గా జరిగాయి. స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణ లో నిర్వహిస్తున్న గీతా జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం భక్తుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం స్వామివారు భక్తుల తో స్వయంగా శ్రీరామ పాదుకా ఆరాధన పూజలు నిర్వహించారు. జీయర్ స్వామి వారు స్వయంగా భక్తులు అందరికీ శ్రీరామ పాదుకలు అందించారు. శ్రీరామ సహస్ర నామాలతో పూజ చేయించారు. దేశం, రాష్ట్రం అభ్యున్నతి చెందడానికి మనవంతు భాద్యతగా స్వామిని ప్రార్ధించాలన్నారు. అంతకు ముందు కోలాటాలు, భజనలు, వేద పారాయణం తో భారీ ఊరేగింపు గా జీయర్ స్వామి ఆరాధ్య దైవమైన శ్రీరామ పెరుమాళ్ ను ప్రవచన మండపం లోకి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో, వికాస తరంగిణి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ ఆర్ వర్మ, వారిజ వేద పాఠశాల అధ్యాపకులు ముడుంబై శ్రీకాంత్ స్వామి, సంతోష్ కుమార్ స్వామి, వారిజ కమిటీ సభ్యులు ఏం ఎస్ రాజు, కాసి రాజు, సాతూలురి రామానుజం, నారాయణ రెడ్డి, నేత్ర విద్యాలయ నిర్వాహకులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ వర్షాలు

## కొనసాగుతున్న అల్పపీడనం, ఈ నెల 14 లేదా 15న మరో అల్పపీడనం



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతం-హిందూ మహాసముద్రాన్ని ఆనుకొని ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు కోస్తాంధ్ర, తమిళనాడు, పుదుచ్చేరి తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం తీరం వెంబడి 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని తెలిపింది. శ్రీకాకుళం, కృష్ణా, నెల్లూరు తీర ప్రాంతాల్లో అలలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు ఈ నెల 14 లేదా 15వ తేదీల్లో అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడవచ్చని ఐరోపాకు చెందిన వాతావరణ మోడల్ సూచిస్తోంది. ఇది 16, 17వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వైపు పయనిస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఏపీలో కొద్దిరోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## వంజంగి మేఘాల కొండ, కొత్తపల్లి జలపాతం వద్ద

# కిక్కిరిసిన పర్యాటకులు..



పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా లో పర్యాటక ప్రదేశాలన్నీ పర్యాటకులతో ఆదివారం కిటకిటలాడాయి. ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన వంజంగి మేఘాల కొండను తిలకించేందుకు పర్యాటకులు తెల్లవారు జాము నుంచే వంజంగి మేఘాల కొండకు చేరుకుని మంచు మేఘాలు.. చీల్చుకుంటూ ఉదయించే సూర్య కిరణాలు దృశ్యాలను తిలకించిన పర్యాటకులు ఎంతో తన్మయం చెందుతూ వింత అనుభూతిని పొందారు. సూర్యుడు ఉదయించే సమయంలో సూర్య కిరణాలు మంచు మేఘాల నుంచి ప్రకృతి ప్రసాదించే అందమైన దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. పర్యాటకులు మంచు మేఘాలను, దీవుల్లా తపించేలా కొండలు దర్శనం ఇవ్వడంతో పర్యాటకులు అందమైన దృశ్యాలను సెల్ ఫోన్లలో సెల్ఫీలు తీసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. వంజంగి మేఘాల కొండకు ఆదివారం కావడంతో వెలాదిగా పర్యాటకులు రావడంతో వంజంగి మేఘాల కొండ ప్రదేశం అంతా కిక్కిరిసి పోయింది. ఆ రహదారి అంతా పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారింది. అలాగే మరో పర్యాటక ప్రదేశం కొత్తపల్లి జలపాతం సందర్శించడానికి వెలాదిగా పర్యాటకులు వచ్చారు. దీంతో జలపాతం అంతా పర్యాటకులతో కిక్కిరిసి

వివరాలు 6లో..

## దేవాలయం మహిళా సేవకులకు వస్త్రదానం



జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ప్రముఖ గాయకుడు దెందేటి భూపతి రావు, భార్య వెంకటరత్నం పుట్టినరోజు సందర్బంగా దంపతులు శ్రీ శ్రీ శ్రీ బాల త్రిపుర సుందరి సహిత మల్లేశ్వర స్వామి వారి దేవాలయం మహిళా సేవకులకు వస్త్ర దానం, ధన సహాయం చేశారు. భూపతి రావు , ఆలయ ధర్మకర్త శ్రీ కృష్ణంరాజు మరియు సభ్యులు వెంకటరావు గాయకుడు పోలీస్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. విశాఖ గాయనీ గాయకుల తరపున ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తన అభిలాష అని భూపతి అన్నారు. అందరూ వెంకటరత్నంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేసారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం..

### వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు

జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తామని దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు అన్నారు. కంచరపాలెం దళిత సేన కార్యాలయంలో, అలాగే రాంజి అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో రాంజీ ఏస్టేట్ వద్ద శుక్రవారం ఉదయం వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి బ్రిటిష్ విశ్వవిద్యాలయం సంఘంలో సభ్యుడిగా అంబేద్కర్ ఉండటం భారతదేశానికే గర్వకారణం అన్నారు. ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ఒకరిని, ఆయన చూపిన బాట భవిష్యత్తు తరాలకే నాందిగా ఉందన్నారు. అణగారిన కులాల అనగదొక్కే కాలం నుండి పోరాడి హక్కుల సాధనకు కృషిచేసి వెనుకబడిన తరగతులుకి ఉన్నత స్థానాన్ని కల్పించిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పుచ్చ కామేశ్వరరావు, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా సిటీ సెక్రటరీ పట్నాల ఝాన్సీ, ఉపాధ్యక్షుడు తాటిపూడి సీతారాం, నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లికార్జున రావు, రాంజీ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కల్యాణం



జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త

అస్సాంగార్డెన్స్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో గల ఉపాలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు . అర్చకులు బులుసు సాయి కృష్ణ శర్మ శైవ ఆగమ సంప్రదాయంలో స్వామివారి కళ్యాణ ఉత్సవాన్ని జరిపారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగిస్తూ దైవాన్ని ఆరాధించడం వల్ల కలిగే ప్రయోజనాలను భక్తులకు తెలిపారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జివి రమాభాయి , ఆలయ సిబ్బంది కే మన్మధ రెడ్డి , అధిక సంఖ్యలో భక్తులు పరిసర ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు . విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు .

## అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జిఎంఆర్ నెహ్రూ సారధ్యంలో శ్రీదేవి మహానటి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో " నీవు లేక వీణ " పేరున సినీ సంగీత విభావరి జరిగింది . ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించి కళాకారులను అభినందించారు . అతిథులుగా పి రాజేంద్రప్రసాద్. , టీ ఎల్ ప్రసాద్ , ఎస్ఎస్ఎన్ రాజు పాల్గొన్నారు . గాయని గాయకులు అమ్మాజీ రావు మురళియాదవ్ కందర్ప రాధ ఉమాదేవి రమణి రూపవాణి తదితరులు వివిధ తెలుగు చలనచిత్రాల సినీగీతాలను ఆలపించి అందరి మన్ననలు పొందారు .

## త్రిదండి చిన్న జీయర్ స్వామి వారికి ఆహ్వానం



జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త

గీతామృత ప్రవచనాలకు విచ్చేసి సీతమ్మధార పాత ఈనాడు కార్యాలయ ప్రాంగణంలో ఉన్నటువంటి త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని ఇస్కాన్ మాతాజీ నితాయ్ సేవిని సాధర పూర్వకంగా కలిసి ఈనెల 11వ తేదీన గురజాడ కళాక్షేత్రంలో సాయంత్రం 4 గంటలకు ఇస్కాన్ నిర్వహిస్తున్న శ్రీ గీతా జయంతి ఉత్సవానికి విచ్చేసి అనుగ్రహ భాషణం చేయమని ఇస్కాన్ మాతాజీ చిన్న జీయర్ స్వామి వారిని ఆహ్వానించారు . వీరితోపాటు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ సంస్థ ప్రతినిధులు వంశీకృష్ణ ప్రభు స్వరూప్ ప్రభు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి నిర్మూలనకు కూటమి ప్రభుత్వ చర్యలేవి

జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త



గంజాయి నిర్ములణకు కూటమి ప్రభుత్వ చర్యలు ఏవని వైసీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. లలిత నగర్ లోని ఆయన కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ్రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి పుష్కలంగా, పుష్కలంగా పట్టణాలలో సైతం దొరుకుతుందని దీనివలన యువత చెడు మార్గంలో ప్రయాణిస్తు గంజాయి కు మత్తు పదార్థాలకు బానిసలై నేర ప్రవృత్తిని అలవాటు చేసుకుంటున్నారన్నారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తి అయినా ఇంతవరకు గంజాయిని నిర్మూలించే దిశగా ఈ కూటమి ప్ర%ట%భుత్వం పటిష్టమైన కార్యరూపం దాల్చలేదన్నారు .ఈ మధ్యనే రాష్ట్రస్థాయిలో EAGLEని ఏర్పాటు చేసిన ఇంత వరకు క్షేత్రస్థాయిలో సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించడం జరగ పోవడం వలన గంజాయి స్మగ్లర్లు విచ్చలవిడిగా గంజాయిని ఇతర రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేస్తున్నారని ఆరోపించారు .అధికారంలోకి రాకముందు ఇప్పటిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాటి వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని విమర్శిస్తూఆంధ్రప్రదేశ్ గంజాయి కి హబ్ గా మారిందని మేము అధికారంలోకి వస్తే గంజాయి రహిత రాష్ట్రంగా చేస్తామని హామీ ఇచ్చారాన్నారు .అదే విధంగా ఆరోజు ఇప్పటి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నవంబర్ డిసెంబర్ మాసాలలో 4 వేల కోట్ల గంజాయి బయట రాష్ట్రాలకు తరలి వెళ్తుందని తెలియజేస్తూ అధికారంలోకి రాగానే48 గంటల్లో ఈ సమస్యను ఏపీ పోలీసుల ద్వారానే పరిష్కరిస్తామని చెప్పారన్నారు. అదే విధంగా ఆనాడు ఇప్పటి డిప్యూటీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ దీని వెనక ప్రభుత్వ పెద్దలు ఉన్నారు అని తెలియజేసినారు,అదేవిధంగా ఇప్పటి హెూమ్ మినిస్టర్అనిత గారు మాట్లాడుతూ గంజాయిని నిర్మూలిస్తామని, గంజాయి సమాచారం ఇచ్చిన వారికి బహుమతులు ఇస్తామని చెప్పడం జరిగింది. ఎంత మేర నిర్మూలించారు,మరి ఎంతమందికి ఈ ప్రభుత్వం బహుమతులు ఇచ్చిందో తెలియజేయాలని కోరారు. అదేవిధంగా రెండు లక్షల కేజీల బరువు, 50 కోట్ల విలువచేసే పట్టుబడిన గంజాయిని అప్పటి డిజిపి గౌతమ్ సవాంగ్ గారి ఆధ్వర్యంలో పోలీసులుబహిరంగంగా కాల్చడంజరిగింది. అదేవిధంగా గిరిజనులను చైతన్యం చేసే విధంగా వారికి అవగాహన కల్పిస్తూ అవగాహన సదస్సులు,గోడ పత్రికలు, 93 ర్యాలీలు, 1963 ప్రచార అవగాహన సదస్సులు అధికారికంగా ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా గిరిజనులే 395 ఎకరాలు ధ్వంసం చేసే విధంగా చర్యలు చేపట్టింది అని తెలియజేశారు. గంజాయి నిర్మూలనలో భాగంగా ముఖ్యంగ యువతకు "యువహెూ"అనే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి యువత గంజాయి వైపు మరలకుండా క్రీడల్లో నైపుణ్యం సాధించే విధంగా చర్యలు చేపట్టింది. యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇచ్చి,బ్యాంకుల ద్వారా లోన్ లు ఏర్పాటు చేసిందన్నారు.ఈ సమావేశం లో వై. సి. పి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు .

## ఆశ్రమం పేరుతో కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న మిషన్ - ఆహాంబ్రహ్మాష్మీ



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ఆశ్రమం పేరుతో కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న మిషన్ - ఆహాంబ్రహ్మాష్మీ వారి దురాగడాలు నుండి మా కుటుంబాన్ని రక్షించి మా కుటుంబ సభ్యులు నాతో కలిసి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నగర పోలీస్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్టు పాత డైరీ ఫారంలో నివసిస్తున్న ఉడతా సత్యనారాయణ తెలిపారు. ఆదివారం డాబాగార్డెన్స్ వి. జె. ఎఫ్ ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతు గత 25సం గా కుటుంబంతో కలిసి కాపురముంటున్నాని నేను కన్సల్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నన్నారు. గురుమాత గా పిలువబడే సహస్ర తన అనుచరుల కుటుంబాలతొ మైండ్ గేమ్ ఆడుతూ మా కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు సృష్టించి కుటుంబ సభ్యులను మానసికంగా లొంగదీసుకుని తన అధినం లో ఉండే విధంగా మారుస్తున్నారని ఆరోపించారు, దీనివలన కుటుంబంలో ఒకరికొకరికి సంభందాలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. మిషన్ తార విశాల్ పేరుతో బోధనలు చేసేవారని అన్నారు. ఏదేమైనా ఆహాంబ్రహ్మాష్మీ వారి దురాగతలపై చర్యలు తీసుకొని నా కుటుంబం తో కలిసి జీవించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## వైజాగ్ జూనియర్ రామకృష్ణకు పలువురి సత్కారం



జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త

ప్రముఖ గాయకుడు విశాఖ రామకృష్ణ గా పేరు గాంచిన గోక రామకృష్ణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరానికి చెందిన విశాఖ గాయిని గాయకుల సంస్కృతిక సేవ సంస్థల నిర్వాహకులు గాయకులు బంకపల్లి ఫణిభూషణ్, ఎం. కృష్ణమరాజు ఆయన నివాసం లో కలిసి ఆయనను పూలమాలతో, షాలువతో సత్కరించారు. జూనియర్ రామకృష్ణగా అందరికి సూపరిచితుడు అలాగే గెవీ వెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ గా అవార్డులు రివార్డులు రామకృష్ణ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురి గాయకులు భూపతి రావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మ్యూజియంగా ఋషికొండ ప్యాలెస్‌ను మార్చాలి

### - ఎమ్మెల్యే వంశీకృష్ణకు బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త



నగరంలోని ఋషికొండ ప్యాలెస్ ను రాష్ట్ర మ్యూజియంగా మార్చాలని బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జనసేన జిల్లా అధ్యక్షుడు, దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం. మల్లయ్య రాజు, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో నగరంలోని శివాజీ పాలెంలోని ఆయన నివాసంలో ఆదివారం వినతి పత్రాన్ని అందజేసి చర్చించారు. విశాఖ జిల్లా బుద్ద చారిత్రక వారసత్వం కలిగిన ప్రాంతమని జైనమతం ఆ నవాళ్లు కూడా ఈ ప్రాంతంలో అనేక ఉన్నాయని తెలిపారు. తొట్ల కొండ, బొజ్జన్న కొండ, భావికొండ లతోపాటు శ్రీకాకుళం దాటి పొరుగు రాష్ట్రాల వరకు ఈ సంస్కృతి,సంప్రదాయాలు ప్రాప్తి చెంది ఉన్నాయని పేర్కొన్నారు. పరిశోధనలు నేపథ్యంలో అనేక చారిత్రక ఆధారాలు బయటకు వచ్చాయని తెలిపారు. కళింగ ప్రాంతంలో భాగమైన బరంపురం నుండి మద్రాసు తీర ప్రాంతం చివరి వరకు తెలుగు భాష,సాంస్కృతిక సాంప్రదాయాలు చెప్పుకో తగ్గవిగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాంతానికి చెందిన అనేక చారిత్రక సంపద హైదరాబాద్ మ్యూజియంలో ఉండిపోయిందని చెప్పారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక మ్యూజియం లేదని చారిత్రక వారసత్వ సంపదకు భద్రపరిచే నిలయంగా ఋషికొండ ప్యాలెస్ ను మార్చాలని తెలిపారు. బౌద్ధ ధర్మం ప్రభావం ప్రపంచంలో అనేక దేశాల్లో ఉందని ఇలాంటి మ్యూజియం వల్ల అనేక మంది పర్యాటకులు సందర్శన ద్వారా విదేశీ మారక ద్రవ్యం లభిస్తుందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వంశీకృష్ణ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్తానని,తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఎన్ . ధర్మారావు, బి .ఉమామహేశ్వరి, వేణుగోపాల్, బి .బాలరాజు, అప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా 'క్యూఎంబీ చర్చి వజ్రోత్సవం'



జగదాంబ, డిసెంబర్, 08, ప్రభాతవార్త

స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలోనే విశాఖలో ఏడు బాప్టిస్టు సంఘాలు నెలకొల్పి క్రీస్తు సువార్త విస్తరణకు నడుంకట్టి పనిచేసిన రెవరెండ్ ఈఎల్ క్వర్క్ దార్శనికత చరిత్రపుటల్లో చెరగని సంతకం చేసిందని క్వర్క్ మెమోరియల్ బాప్టిస్టు సంఘం (క్యూఎంబీ) అధ్యక్షు టి. ఐజక్ ప్రశంసించారు. ఆదివారం ఆరాధన అనంతర రేసపువాని పాలెంలోని సంఘ ఆవరణలో చర్చి 75వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఐజక్ మాట్లాడుతూ 1948 నుంచి నేటి వరకూ సంఘ పరిచర్యలు దినదిన ప్రవర్ధమానం చెందడంలో సహాయ సహకారాలందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యదర్శి కాటపల్లి ఇజ్రాయిల్ తన ప్రసంగంలో చరిత్రపుటల్లోంచి నిరుపమానమైన అంశాలను వెలికి తీశారు. సంఘాభివృద్ధికి తమ వంతు శాయశక్తులా సేవలందించిన పూర్వపు సేవకుల పరిచర్యల్ని, త్యాగనిరతిని గుర్తు చేశారు. గత మూడు తరాలుగా తమ వంశీకులు, తన తండ్రి గొంపాన పీటర్ సేవలందించిన ఇదే సంఘానికి ప్రస్తుతం కాపరిగా పనిచేయడం దైవ సంకల్పమని రెవరెండ్ డాక్టర్ జి. స్టీవెన్ పీటర్ ఉద్విగ్నంగా మాట్లాడారు. పాస్టర్ చార్లీ మోజెస్, భాస్కర రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గం తరపున అందరికీ ఫలాహారాలు పంపిణీ చేశారు, అధిక సంఖ్యలో ఆహ్వానితులు హాజరయ్యారు.

## శిథిలమైన బస్‌షెల్టర్‌తో ప్రయాణికులకు ఇక్కట్లు

ఆనందపురం, డిసెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని వెల్లంకి పంచాయితి బొడ్డపాలెం వద్ద నిర్మించిన బస్ షెల్టర్ పూర్తిగా శిథిలమైంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. భీమిలి - నర్సీపట్నం రోడ్డు పక్కన పదేళ్ళ క్రితం బస్ షెల్టర్ నిర్మించారు. కాగా నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడం తో ప్రస్తుతం పూర్తిగా శిథిలమైంది. షెల్టర్ లోపల తుప్పలు పెరిగి నిలబడ దానికి కూడా వీలు లేని పరి స్థితి నెలకొంది. స్లాబు పెచ్చులు ఊడి రాలి పోతుండడంతో ప్రయాణికులు అందులో నిరీక్షించడానికి బయపడుతున్నారు. దీంతో ఎండలో ఆరు బయటే ప్రయాణికులు బస్ లు కోసం వేసి చూడవలసిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్ షెల్టర్ కు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక 1985 ఎస్ ఎస్ సి బ్యాచ్ కోరువాడ హై స్కూల్, కె.కోటపాడు మండలం అనకాపల్లి జిల్లా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఈరోజు అబ్బబ్బా అద్భుతంగా జరిగింది,మరల ఆ కనుల పండగ,ఆ వీనులవిందు మరలా దొరకదు,ఎంతో ఎంజాయ్ చేసాము,పాత మిత్రులు అందరం కలిసాము,ఎవరి మోహము చూసినా ఆనందమె సుమారు 39 సంవత్సరముల అనుబంధమం అందరూ కనిపించారు,కొందరు వీలుపడకా,తీరిక లేకొ రాలేదు,ఇంత అద్భుతమైన కలయిక మరలా జరుగుతుందొ లేదు,ఇది మాత్రం మరుపు రాని మధురమైన అనుభూతి.

## శిథిలమవుతున్న పద్మనాభం గోస్తనీ నది బ్రిడ్జి రెయిలింగ్



పద్మనాభం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

పద్మానాభం గ్రామం వద్ద గోస్తనీ నదిపై ఉన్న బ్రిడ్జి రెయిలింగ్ శిధిలావస్థకు చేరుకొంది. దీంతో ప్రయాణికులు, పాదచారులు భయాందోళన చెందుతున్నారు. సుమారు నలభై సంవత్సరాల క్రితం అప్పట్లో లక్షలాది రూపాయలతో ఈ బ్రిడ్జిని పద్మనాభం గ్రామం వద్ద గోస్తనీ నదిపై నిర్మించారు. అయితే బ్రిడ్జిపై ఉన్న రెయిలింగ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికే ఈ రెయిలింగ్ సగబాగం శిథిలమైంది. దీంతో ఈ బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న వాహనదారులు, నడుస్తున్న పాదచారులు భయభ్రాంతులు చెందుతున్నారు. మరో రెండు నెలలో మిగిలి ఉన్న రెయిలింగ్ కూడా శిథిలమవడానికి సిద్దంగా ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపితే నదిలో పడిపోయే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు ఈ బ్రిడ్జి రెయిలింగ్ ను పట్టించుకొనే నాదులే కరవయ్యారు. ప్రమాదం జరగక ముందే నూతన రెయిలింగ్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుకు లేఖ సేవారత్న అవార్డు

విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త



లేఖ శిస్టకరణ వాళ్లు ,శిష్ట కరణ ఐక్యవేదిక వాళ్లు సైనికంగా సంయుక్తంగా విశాఖపట్నం నకు చెందిన సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుకు లేఖ " సేవా రత్న అవార్డు " ఘనంగా సత్కరించారు ఆల్ ఇండియా సంఘం సంఘం అధ్యక్షుడు డివి కృష్ణారావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు, ఇది డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు చేసిన ఉచిత వైద్య సేవలు కోవిడ్ వైద్య సేవలు వృద్ధాశ్రమ వైద్యశాలలు గిరిజన ప్రజల అనాధాశ్రమం వైద్య సేవలు అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు తన వైద్య సేవలను మారుమూల ఉన్న గ్రామాల నుండి పట్టణాల వరకు విస్తరించారు డాక్టర్ సురేష శిష్టికరన సభ్యులకు ఐక్యవేదిక సభ్యులకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ రాజా జీవీ చంద్రబాబు ఆది విష్ణు వందన సదాశివని లక్ష్మణరావు పి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం పూలమాల తొలగింపుపై పోలీసులకు ఫిర్యాదు

ఆనందపురం, డిసెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని వేములవలస గ్రామం ఎస్సీ కాలనీలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అలంకరించిన పూల మాలను దుండగులు తొలగించారని దళిత నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 6 న దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే రోజు మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో కొంతమంది దుండగులు పూలమాలను తొలగించారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రాజ్యాంగ నిర్మాతను హేళన చేసిన వారిని శిక్షించాలని నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని ఆ ఫిర్యాదులో దళిత నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భాగం గోపాలరావు, ఉప్పాడ అప్పారావు, సియాద్రి రాంబాబు, బి.సన్నిబాబు, ఉప్పాడ సీతారామ్, ఉప్పాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబుకు సత్కారం



ఆరిలోవ, డిసెంబర్, 08, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్ )డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఘనంగా సత్కరించారు. ఆదివారం విమ్స్ ప్రాంగణంలో ఆరిలోవ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా విమ్స్ ఆస్పత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న డాక్టర్ రాంబాబును హెూం మంత్రి అనిత, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావు ఘనంగా సత్కరించారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం విమ్స్ ఆస్పత్రి 1.08 ఎకరాల స్థలం ఇవ్వటం అభినందనీయమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ శంకబ్రత భాగ్చీ, ఎమ్మెల్సీ వ్యాపాద చిరంజీవి రావు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు , డీసీపీ అజిత్ డిఐజి గోపీనాథ్, అన్నపు నరసింహమూర్తి , ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గోసేవతో మానవుని జీవితం పరిపూర్ణం

ఆనందపురం, డిసెంబర్, 08, ప్రభాతవార్త



గోవులను రక్షించి వాటి మనుగడకు పాటు పడిన వారి జీవితం పరిపూర్ణమవుతుందని హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్త దాస చెప్పారు. మండలంలోని గంభీరం లో ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిర ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ గోశాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాత మానవ శరీరాన్ని పరిపూర్ణంగా అభివృద్ధి చేయడానికి అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. గోవులకు రక్షణ కల్పించడం మానవ ధర్మమని చెప్పారు. కావున మానవ జీవితం భక్తిశ్రద్ధలతో కూడినది. భారతదేశంలో జన్మించిన వారు గోవులకు, బ్రాహ్మణులకు, విష్ణు భక్తులకు భక్తితో సేవ చేయడం ద్వారా తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలన్నారు. వేద సంస్కృతిలో గోవులు ముఖ్యమైనవిగా పరిగణించ బడ్డాయన్నారు. గోసంరక్షణ యొక్క ప్రాముఖ్యతతో పాటు స్థిరమైన, ఆధ్యాత్మిక స్పృహతో కూడిన జీవన విధానాన్ని ప్రోత్సహించడంలో గోశాల పాత్ర కీలకమన్నారు. అంతర్జాతీయ హరే కృష్ణ ఉద్యమం సంకీర్తన మేళాలో భాగంగా మధ్యాహ్నం 12 గంటలనుంచి 2 గంటలవరకు ఆఖండ సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యదురాజా దాస, భక్తులు పాల్గొన్నారు.

## పెదగదిలిలో భక్తిశ్రద్ధలతో అంబలం పూజ

ఆరిలోవ, డిసెంబర్, 08, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పెద గదిలి జంక్షన్ వద్ద పోలమాంబ ఆలయం ఆవరణలో శ్రీ కనకదుర్గాదేవి పీఠం భక్త బృందం వారి ఆధ్వర్యంలో భారీ అంబలం పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గురు భవాని త్రినాథ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తి పాటలను ఆలపించారు. భవాని తో పాటు అయ్యప్ప మాలలు ధరించిన స్వామిలు కూడా ఈ అంబలం పూజలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తెదేపా 9వ వార్డ్ ఇంచార్జ్, అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు బుడుమూరి గోవింద్ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గోవింద్ కు కనకదుర్గాదేవి పీఠం భక్త బృందం వారు ఘనంగా సత్కరించారు.

## పద్మనాభం మండలంలో ముమ్మరంగా వరిపంట కోతలు



పద్మనాభం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాలలో గత ఖరీఫ్ సీజనులో వేసిన వరిపంట కోతలు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో రైతులు, కూలీలు క్షణం తీరికలేకుండా బిజీబిజీగా నిమగ్నమై ఉన్నారు. ఇటీవల ఫెంగల్ తుఫాను వదలడమే కాకుండా బంగాళా ఖాతంలో మళ్ళీ అల్పపీడనం ఏర్పడిందని ప్రసార మాధ్యమాలలో వార్తలు రావడంతో రైతులు పంటపొలాలోకి పరుగులు తీస్తున్నారు. అంతేకాకుండా వరిపంటను కోయడానికి,పొలాల నుండి పంటను బయటకు తీయడానికి రాత్రి పగలు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి తుఫానులు వెంటాడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పదిరోజుల పాటు వర్షాలు కురవకపోతో తిండిగింజలే కాకుండా పశువులకు గడ్డికూడా మిగులుతుందని రైతులు వాపోతున్నారు.

## బంగ్లాదేశ్లో హిందువులపై దాడులను తక్షణమే ఆపాలి

విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త




బంగ్లాదేశ్లో హిందూ మతస్థులపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని దారులు చేసిన వారిని తక్షణమే శిక్షించాలని రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాది బాలాజీ తెలియజేశారు బంగ్లాదేశ్లో జరిగిన దారులు ఖండిస్తూ ఆదివారం సాయంత్రం బీచ్ రోడ్ లో అన్నమయ్య విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేశారు కార్యక్రమంలో గాది బాలాజీ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో ఇస్కాన్ సంస్థ గురూజీ అయిన చెన్నై దాస్ ను అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని అలాగే ఆయనకు బెయిలు రాకుండా ఏ లాయర్లు కేసును తీసుకోకుండా ఉండేవిధంగా చేయటం అరాచకం ఇలా హిందువులపై దాడి చేయడం బాధాకరమని తక్షణమే ఇలాంటి నీచమైన పద్ధతిని బంగ్లాదేశ్ ప్రభుత్వం జరక్కుండా తగు చర్యలు తీసుకొని ఆయన తక్షణమే ఇస్కాన్ సంస్థ మత గురువు చెన్నై దాసు కు బెయిలు ఇప్పించాలని కోరుతున్నామని తెలియజే శారు కార్యక్రమంలో తెలగపూడి శ్రీనివాసరావు, మహేంద్ర, గోవిందా, శివ కుమార,కోటేశ్వరరావు, ఏడిద భార్గవ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## చాత్తాద శ్రీవైష్ణవులకి కులగణన చేయాలి



విశాఖపట్నం, డిసెంబర్, 08, ప్రభాతవార్త

చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం జిల్లా, పట్టణ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కుర్మయ్య పేట పెయ్యల వాని పేట నవభారత జంక్షన్ శ్రీ రాజ రాజేశ్వరీ దేవి ఆలయం పక్కన గల మామిడి తోటలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, తెలుగు దేశం పార్టీ నాయకుడు, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కంచర్ల అచ్యుత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చాత్తాద శ్రీ వైష్ణవుడు ఆచార వ్యవహారాలు దేశ వ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్నాయి అని గుర్తు చేశారు. ఈ సామాజిక వర్గం వెనుకబడి పోతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ చైతన్యం ఇంకా పెరగాల్సి వుందని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా తమ సామాజిక వర్గం గీత మారడం లేదు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక కార్పొరేషన్ ఇచ్చినా గత ఐదేళ్లలో నిధులు మాత్రం అందలేదు అని విచారం వ్యక్తం చేశారు. తద్వారా బలం నిరూపించుకోవాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కూడా రావడం లేదు అని విచారం వ్యక్తం చేశారు. తాము ధనుర్మాసంలో పిక్నిక్ జరుపుకుంటాం అని గుర్తు చేశారు. రాష్ట్రంలో తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. లోక కల్యాణం కోసం జీవితాలు ధారాదత్తం చేస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి కుల గణన చేయాలి అని కోరారు. కనీసం నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వడం లేదు అన్నారు. తమ సామాజిక వర్గంలో 95 శాతం నిరుపేదలే వుంటున్నారు అని విచారం వ్యక్తం చేశారు. మెగా రక్త దాన శిబిరానికి వచ్చి రక్త దానం చేసిన వారికి ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. అంతకు ముందు సంఘం పట్టణ, జిల్లా టీమ్ ఆధ్వర్యంలో కంచర్ల అచ్యుత రావుని గజ మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరము సంఘం నాయకులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ, జిల్లా కార్య వర్గ సభ్యులు , అధిక సంఖ్యలో చాత్తా ద శ్రీ వైష్ణవులు పాల్గొన్నారు.




# రెండు లారీలు ఢీ

## లారీ శకటాలు మధ్య తెగిపడిన లారీ డ్రైవర్ కాలు...

## రోడ్డు పొడవునా నిలిచిన వాహనాలు..







**ఎలమంచిలి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

ఎలమంచిలి సమీపంలో సోమన్నపాలెం గ్రామం దగ్గర ఆదివారం ఎలమంచిలి వైపు వస్తున్న నల్లరాయి తరలిస్తున్న రెండు భారీ వాహనాలు ఒకదాని వెనకాల ఒకటి వస్తుండగా ముందు వాహనం కారును తప్పించబోయి సడన్గా బ్రేక్ వేయడంతో వెనకాల ఉన్న వాహనం ముందు వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో వెనక వస్తున్న వాహన డ్రైవర్ లాలం గొల్ల బాబు లారీలో ఇరుక్కుపోవడంతో కాలు తెగిపడిపోయింది. వాహనములోనే డ్రైవర్ బయటికి రాలేని పరిస్థితి నెలకొంది డ్రైవర్ ఆహాకారాలు చేశాడు . ఈ సంఘటన అక్కడున్న వారి హృదయాలు చలించ వేసింది.కొంతమంది కన్నీళ్లు పెట్టుకునే హృదయ విచార సంఘటన..స్థానికులు స్పందించి వెంటనే డ్రైవర్ని వాహనంలోంచి బయటికి తీశారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర సంఘటన స్థలానికి చేరుకుని వాహన డ్రైవర్ను అత్యవసర చికిత్స నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద సంఘటనలో రోడ్డు పొడవునా వాహనాలు స్తంభించిపోయాయి. పోలీస్ సిబ్బంది వాహనాలను ఒకదాని తర్వాత ఒకటి పంపించారు. రోడ్డుకి ఇరువైపులా తుప్పలు బాగా పెరిగిపోవడంతో ఈ ప్రాంతంలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి , వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తప్పులను తీయించి వేయాలంటూ స్థానికులు కోరుకుంటున్నారు.

## రోడ్డు డివైడర్ను ఢీకొని మహిళ మృతి



**కశింకోట డిసెంబర్, 08, ప్రభాతవార్త**

మండలంలోని నరసింగపల్లి జాతీయ రహదారిపై డివైడర్ను ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ఇవి. విశాఖపట్నంలో హార్డ్వేర్ షాపులో పనిచేస్తున్న ఇనుపకుర్తి సాయి గీత 35 ఎలమంచిలి లో ఉన్న తన తండ్రి వెంకటరమణ వద్దకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నర్సింగబిల్లి జాతీయ రహదారిపై అదుపుతప్పి ద్విచక్ర వాహనంతో డివైడర్ పై పడిపోయింది. ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది. సంఘటన స్థలానికి నేషనల్ హైవే అధికారులు చేరుకొని అంబులెన్స్ సహాయంతో అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు. కాగా మృతురాలికి ఒక కుమార్తె ఉన్నారు. తన భర్త గత ఏడాది మృతి చెందినట్లుగా తెలిసింది.

### శ్రీ లలిత మల్టీ హాస్పిటల్

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**మాకవరపాలెం డిసెంబర్, 08, ప్రభాతవార్త**

మండల కేంద్రం మాకవరపాలెం రామాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ మేరకు ఆదివారం మాకవరపాలెం రామాలయం వద్ద గ్రంథాలయం ఆవరణలో శ్రీ లలితా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ( నర్సీపట్నం) వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలము రాము మండల తెలుగు యువత సీనియర్ సభ్యులు రుత్తల నాని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నర్సీపట్నం 5రోడ్ల జంక్షన్లో ఉన్న శ్రీ లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు శిబిరాన్ని నిర్వహించారు. ఆదివారం జరిగిన ఉచిత మెగా శిబిరాన్ని 150 మంది రోగులు పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ అనుతేజ ఆదపరెడ్డి మాట్లాడుతూ శ్రీ లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తరపున మాకవరపాలెం గ్రామ పెద్దల కోరిక మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణంగా ఎక్కువ మంది వైద్య పరంగా ఇబ్బంది పడే ప్రధానమైన రుగ్మతలైన కీళ్లవాతవు, చర్మ సంబంధిత వ్యాధులు, నరాల బలహీనత, ఎముకల సంబంధించిన, గుండె సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ పృధ్వీరాజ్ అట్టాడ,చర్మవ్యాధి నిపుణులు శృతి చెలికాని రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపసర్పంచ్ లాలం రాము టిడిపి యువజన విభాగం నాయకులు రుత్తల నాని మాట్లాడుతూ మాకవరపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శ్రీ లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద మధ్యతరగతి కుటుంబాల చెందిన వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి అందుబాటులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి, పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేయడం వారి సేవాభావానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులుపాల్గొన్నారు.

### క్రిమిలేయర్కు వ్యతిరేకంగా 19న ఛలో అమరావతిని

## విజయవంతం చేయాలి

### దళిత బహుజన పార్టీ (డిబిపి)రాష్ట్ర నాయకులు దాసరి అన్నపూర్ణ

**పాయకరావుపేట, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ ఈ నెల 19న నిర్వహించతలపెట్టిన మాల మహానాడు ఛలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ నాయకురాలు దాసరి అన్నపూర్ణ విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీలోని గల పరివర్తన నిలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె చలో అమరావతి పోరాటానికి సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు. డిబిపీ రాష్ట్ర నాయకురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ దళిత జాతుల భవిష్యత్తును దెబ్బతీయడానికే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహా బీజేపి సర్కార్ లు అసంబద్ధమైన వర్గీకరణను చేపట్టాయని ఆరోపించారు.రాజ్యాంగ వ్యతిరేక వర్గీకరణ క్రిమిలేయర్ ను అడ్డుకోకపోతే దళిత జాతులకు బానిసత్వం తప్పదన్నారు.చలో అమరావతి పోరాటానికి అధిక సంఖ్యలో మాల మహానాడు సోదరులు తరలి రావాలని మాల మహానాడు రాష్ట్ర నాయకురాలు అన్నపూర్ణ పిలుపునిచ్చారు. ఇందులో మాలమహానాడు పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ బడుగు అచ్చారావు, పార్టీ నాయకులు బోడపాటి లక్ష్మి,చిరుకూరి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనవాని కార్యక్రమం..



**ఎలమంచిలి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

నియోజకవర్గ రాంబిల్లి మండలం వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో నేడు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తెలియజేశారు. దీనిలో భాగంగా సమస్యలపై ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. నియోజవర్గంలో గల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ జాతీయ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా "రాంబాబు"





**నక్కపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

అఖిలభారత భవానీ దీక్షా వ్యవస్థాపక గురు పీఠం,-ఆల్ ఇండియా భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ జాతీయ కమిటీ లో ఉపమాక గురు భవానీ దవరసింగి రాంబాబు కు చోటు లభించింది. ఆదివారం విజయవాడలో నిర్వహించిన ఆల్ ఇండియా భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ జాతీయ సదస్సు లో జాతీయ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా రాంబాబు ను ట్రస్ట్ జాతీయ అధ్యక్షుడు లంకా గణేష్ గురు భవానీ నియమించారు.గతంలో రాష్ట్ర సెక్రటరీగా రాంబాబు పనిచేశారు. భవానీ దీక్షల ప్రాచర్యం కోసం పనిచేస్తూ, మూఢ నమ్మకాల నిరోధానికి రాంబాబు కృషి చేస్తున్నారు. నిరంతరం అమ్మవారి సేవలో వుండే రాంబాబు ను జాతీయ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా నియమించినందుకు పలువురు భవానీ దీక్షా పరులు అభినందనలు తెలియజేశారు.

## 300 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**గొలుగొండ డిసెంబర్, 08, ప్రభాతవార్త**

చోద్యం సమీపంలో బొడ్డేరు గెడ్డ ఒడ్డున సారా తయారీ బట్టి పై దాడి చేసి 300 లీటర్ల పులుపు ధ్వంసం చేసినట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు బ్రిడ్జి అవతల ఆనుకొని నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేశామని అన్నారు. ఈ దాడిలో నిల్వ ఉంచిన బెల్లపు పిలుపు గుర్తించి అక్కడే ధ్వంసం చేశామని ఎస్ ఐ తెలియజేశారు. ఈ దాడిలో ఎవరూ పట్టుబడలేదని సారా తయారీ అమ్మకాలు నిషేధమని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, నాటు సారా నమ్మకాలు, తయారీదారులు, గంజాయి అమ్మకాలు తరలించేవారు వివరాలు తెలియజేయాలని వారి వివరాలు గోపిగా ఉంచుతామని ఎస్ ఐ అన్నారు. ఈదాడిలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**నర్సీపట్నం డిసెంబర్, 08, ప్రభాతవార్త**



నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి పి. దమయంతి అధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అనుకున్నది సాదించాలి అనే కథను చదివించారు. ఈ సందర్భంగా కృషి, పట్టుదల ఉన్నప్పుడు ఏదైనా సాధించగలమని రీసోర్స్ పర్సన్ సిహెచ్. భవాని విద్యార్థులకు వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాద్యాయుడు పి.ప్రభాకర్ పిల్లలకు చిన్న చిన్న జీకే ప్రశ్నలు అడిగారు. గ్రంధాలయాధికారి మాట్లాడుతూ తరగతి పుస్తకాలతో పాటు, గ్రంధాలయంకు వచ్చి ఇంకా జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.

## జంగమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**అనకాపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

ఆర్థికంగా వెనుకబడిన జంగమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జంగమ కులాల రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పలపాటి మారుతి నాగలింగం అన్నారు. ఆదివారం బొజ్జన్న కొండ వద్ద అనకాపల్లి రెవెన్యూ డివిజన్ జంగమ సేవా సంఘం ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన జంగమ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుని అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు. పిల్లలకు, పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 1500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూడి ఈశ్వరరావు, కార్యదర్శి పతివాడ మూర్తి, కోశాధికారి నంది కాశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తిలి ఈశ్వరరావు, ప్రచార కార్యదర్శి లోకనాధం రఘురామ్, వసంతరావు, మల్లిబాబు, రమణమూర్తి, అప్పికొండ మహేశ్వరరావు, ప్రభాకర్, నానాజీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల తరలింపు కేసు నమోదు




**నక్కపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

అక్రమంగా ఆవులను తరలిస్తున్న వ్యాన్ నక్కపల్లి పోలీసులు ఆదివారం మధ్యాహ్నం పట్టుకున్నారు. ఎస్సై సన్ని బాబు తనిఖీలు నిర్వహిస్తుండగా అనకాపల్లి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఎనిమిది ఆవులున్న వ్యాన్ తనిఖీల్లో భాగంగా పట్టుకున్నారు. ఈ మేరకు ఆవులను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సన్నిబాబు తెలిపారు.

## తోటాడలో ఘనంగా గీతా జయంతి



**అనకాపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

గీతా జయంతి మహోత్సవాలు తోటాడలోని శ్రీ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల్లో భగవద్గీత పట్ల ఆసక్తిని పెంపొందించడం కోసం ట్రస్ట్ చేస్తున్న కృషి ప్రసంశనీయమని అన్నారు. గీతా సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే జీవితమంటే ఏమిటో తెలుస్తుంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులంతా ముక్తకంఠంతో శ్లోకాలను పఠనం చేశారు. పాల్గొన్న చిన్నారులందరికీ పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట చలం, గెడ్డం సూర్య నారాయణ, చంద్ర కళా రాజు, నూక లక్ష్మీ నారాయణ, రమణ, దేశెట్టి లక్ష్మణ, హేము, కిషోర్, మురళి, శంకర్, భాస్కర్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.






నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా ప్రిన్సిపాల్ సువర్ణ చైర్మన్ విజయలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించిన దృశ్యం.. ముందుగా డ్రగ్స్ వద్దు బ్రదర్ అంటూ గోడపత్రికను విడుదల చేసిన సందర్భం.. ఈ కార్యక్రమంలో పోలినాటి వీరబాబు తదితరులు ఉన్న సంఘటన..

( నక్కపల్లి ప్రభాతవార్త)




# అంతో.. ఇంతో.. మరెంతో...!

## మండల కేంద్ర రోడ్డు విస్తరణపై స్థానికుల అయోమయం



**కొయ్యూరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

అంతో.. ఇంతో.. మరెంతోనంటూ.. మండల కేంద్రం రోడ్డు విస్తరణ కొలతలపై స్థానికులు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా మండలకేంద్రం ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ చేయనున్నట్టు గట్టి ప్రచారమే సాగుతోంది. దీనికితోడు నాలుగైదు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణదారులను సర్వే చేసి గుర్తించడం జరిగింది. అంతేగాక మండల కేంద్రంలో ఏడు మీటర్ల వెడల్పు గల తారు రోడ్డు నిర్మాణానికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానాలు చేయాలంటూ జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు కూడా వచ్చినట్టు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ తరుణంలో అసలు ఈ రోడ్డు విస్తరణ ఎక్కడ నుండి ఎక్కడ వరకు జరుగుతుంది? ఎంత వెడల్పు గల రోడ్డును నిర్మించనున్నారు? అనే అంశాలపై స్పష్టత లేక స్థానికులు ముఖ్యంగా వ్యాపారులు అయోమయానికి గురవుతున్నారు. పూర్తిగా ఆర్ అండ్ బి రోడ్డు పరిధి స్థలంలో ఉన్న చిరు వ్యాపారులు ఇప్పటికే ప్రత్యామ్నాయాలను వెతుక్కునే పనిలో పడ్డారు. ఈ రోడ్డు విస్తరణ ప్రతిపాదనలకే పరిమితం, ఇప్పట్లో జరిగే పని కాదంటూ మరి కొంతమంది కొట్టిపారేస్తున్నారు. అయితే మండల కేంద్రంలో ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ జరుగుతుందా? అది ఎప్పట్లో జరుగుతుంది? అనే వివరాలు రెవెన్యూ అధికారులకు కూడా తెలియకపోవడంతో మరింత ఆందోళన నెలకొంది. అయితే తాజాగా కాకరపాడు నుండి మండల కేంద్రం వరకు రూ. 12 లక్షలు మరమ్మతుల కొరకు నిధులు విడుదల కావడంతో, ఆ పనులు ప్రారంభమయ్యాయి. దీనినిబట్టి విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని స్థానికులు మరొక అభిప్రాయానికి గురవుతున్నారు.

### జిసిసి, ఐటీడీఏ పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఏఐటీయూసీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ - అమర్




**చింతపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో చింతపల్లి జి.సి.సి పెట్రోల్ బంక్ పంపు బాయ్స్ సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ పాల్గొని మాట్లాడుతూ జి.సి.సి మరియు ఐ.టి.డి.ఏ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇంప్లిమెంటేషన్ చేయడం లేదని అలానే వేతనాలతో కూడిన నాలుగు రోజులు సెలవుదినలు ఇవ్వడం లేదని, పనిచేస్తున్న ఎంప్లాయిలు ఎవరికి కూడా గుర్తింపు కార్డులు మంజూరు చేయలేదని అన్నారు. జి.సి.సి పెట్రోల్ బంక్ లలో పనిచేసిన సిబ్బందికి 3ర్డ్ పార్టీ అయినా మోదమాంబ మ్యాన్ పవర్ ఏజెన్సీ యాజమాన్యం కార్మికుల కష్టాన్ని దోచుకోవడం జరిగిందని అన్నారు. నేటి వరకు కూడా పి.ఎఫ్. ఖాతాలు తెరిపించకపోవడం మరియు వీరికి ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయలేదని మండిపడ్డారు. తక్షణమే వీళ్ళకి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని పి.ఎఫ్. ఖాతాలు తెరిపించి నేటి వరకు వీళ్ళు పనిచేసినటువంటి జీతాలకు సంభందించిన తగిన పి.ఎఫ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిముఖ్యంగా వేతనాలు తో కూడిన సెలవు దినాలు యొక్క జీతాలను మోదమాంబ మ్యాన్ పవర్ ఏజెన్సీ, జి.సి.సి యాజమాన్యం కుమ్మక్కై కార్మికుల శ్రమను దోచుకోవడం జరిగిందని అన్నారు. నేటి వరకు కూడా నాలుగు రోజుల సెలవు దినాలు ఇవ్వకుండా జి.సి.సి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఉన్నారని విమర్శించారు. అలానే కొన్ని బంకులలో నిర్వాహకులు అయినటువంటి వారు వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. మాన్ పవర్ ఏజెన్సీ ని తొలగించి జి.సి.సి. ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. సేల్స్ ప్రకారం కాకుండా జీతాలు కేటాయించడం కాకుండా శ్రమకు తగిన వేతనం గా ఇవ్వాలని అన్నారు. అలానే ఏడాదికి రెండు జతలు యూనిఫామ్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పెట్రోల్ బంక్ లలో పనిచేస్తున్న సిబ్బంది 12 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నారని, అలా కాకుండా వారు కూడా 8 గంటల మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని డిమాండ్ చేశారు. అలానే తదితర అంశాలపై త్వరలోనే లేబర్ కమిషనర్ వద్దకు ఈ అంశాలను ప్రస్తావించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) అధ్యక్షులు శివశంకర్, సిపిఐ జిల్లా నాయకులు కంకిపాటి సత్తిబాబు, ఏఐటీయూసీ చింతపల్లి మండల నాయకులు లోవరాజు,యూనియన్ ఉపాధ్యక్షులు మాత్స్య రాజు,అలానే యూనియన్ నాయకులు గంగరాజు,రవి, నాని, నిర్మల,శేఖర్,సువార్త,రాణి తదితరులు పాల్గొన్నారు.

### దండబాడు - లింబగుడ రోడ్డు పనులకు

## సర్పంచ్ చిన్నబాబు శంకుస్థాపన



**అరకులోయ,డిసెంబర్, 08, ప్రభాతవార్త**

అరకులోయ మండలం సుంకర మెట్ట పంచాయతీ దండబాడు - లింబగుడ డబ్ల్యూ బి ఎం రోడ్డు పనులకు ఆదివారం సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు శంకుస్థాపన చేశారు. 90 లక్షల రూపాయలతో సుమారు రెండు కిలోమీటర్లు దూరం వరకు నిర్మించబోయే ఈ రోడ్డు పనులకు సర్పంచ్ చిన్నబాబు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కాగా గతంలో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగినప్పటికీ పనులు జరగకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నిరాశ చెందారు. దండబాడు నుండి లింబగుడ వరకు రోడ్డు పూర్తి చేసి నట్లయితే ఈ రెండు గ్రామాల ప్రజలకే కాకుండా హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ ప్రజలకు కూడ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి.రాజు, కేశవ్, బాబురావు, వార్డు మెంబెర్ దేవన్న పి.రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

## సహకార పంట రుణాలు చెల్లించని 100 మందికి నోటీసులు

**రాజవొమ్మంగి డిసెంబర్, 08, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి సహకార పరపతి సంఘ రుణాలు రూ.40 లక్ష లు తీసుకొని చెల్లించని 100 మంది రైతులకుడి సి సి బి బ్యాంకు నందుగల డి. ఆర్.ఒ. ఎస్. డి వారి ఆదేశాలుతో సేల్ ఆఫీసర్ వి. సత్యనారాయణ (అసిస్టెంట్ రిజిస్ట్రారు )వారు యొక్క అమీనా బి. శ్రీనివాస్ 7తేదీన సెక్షన్ 71 సమన్లను ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంఘ సి ఇ ఒ, జె. గోపాలకృష్ణ, అసిస్టెంట్ సి ఇ ఒ, కె. అప్పారావు పాల్గొన్నారు.

## దూరపాలం గిరిజనులకు రగ్గుల పంపిణీ



**కొయ్యూరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

ఎప్పుడూ ఏదో ఒక సేవా కార్యక్రమంలో ముందుండే కొయ్యూరు గ్రామానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ మరలా ఒక సేవా కార్యక్రమం చేసి తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ, దూరపాలం గ్రామ గిరిజనులకు ఆదివారం దాత దుమంతి సత్యనారాయణ, ఆయన సతీమణి దుమంతి కుమారితో కలిసి రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత దుమంతి సత్యనారాయణ మాట్లాడుతూ - చలికాలం నేపథ్యంలో గిరిజనుల అవసరతను,అవస్థను గుర్తించి రగ్గులు పంపిణీ చేసినట్టు వివరించారు.

## పర్యాటక ప్రాంతాల్లో సందడి చేసిన పర్యాటకులు

**దుంబ్రిగుడ రూరల్ డిసెంబర్, 08, ప్రభాతవార్త**



:ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి, అంజోడా సిల్క్ ఫారం లో ఆదివారం పెద్ద సంఖ్యలో మైదాన ప్రాంతం నుంచి పర్యాటక ప్రాంతం తిలకించే పర్యటకులు అధిక శాతం రావడంతో ప్రాంతాలు కిటకిట లాడింది కుటుంబ సమేతంగా పర్యాటక ప్రాంతాలు తిలకించి ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడపారు. చాపరాయి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడపారు. జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న చెట్ల నీడలో వనభోజనాలు చేస్తూ దర్శనమిచ్చారు.

## బోటుకు మరమ్మతులు చేయించిన మ్యూజియం అధికారులు



**అరకులోయ,డిసెంబర్, 08, ప్రభాతవార్త**

అరకులోయ గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసిన బోటు లో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని మ్యూజియం అధికారులు మరమ్మత్తులు చేయించారు. బోటు లో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సవరించి పర్యాటకులకు ఆదివారం నుండి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా మ్యూజియం మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా నాణ్యమైన బోటును కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. పర్యాటకులకు అసౌకర్యం కలగకుండా వెంటనే మరమ్మత్తులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. మ్యూజియం లో ఏర్పాటు చేసిన బోటు షికారు ను పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దాతృత్వం చాటుకున్న సీఐ భరత్

### రొబ్బసింగి పాఠశాలకు దేశనాయకుల ఫోటోలు వితరణ

**కొయ్యూరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపకరిస్తాయన్న సదుద్దేశంతో తన స్నేహితుడు సమస్య చెప్పిన వెంటనే స్పందించి, పాఠశాల విద్యార్థులకు నాణ్యత ఫ్రేములతో కూడిన దేశ నాయకుల ఫోటోలను వితరణగా అందించిన సీఐ భరత్ తీరును పలువురు కొనియాడుతున్నారు. మండలంలోని డౌనూరు పంచాయతీ, రొబ్బసింగి గ్రామ ఎంపీపీ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పునస్కరించుకుని పాఠశాల హెచ్ఎం గోరా.పంతులుబాబు తన స్నేహితుడైన సీఐ భరత్ తో పాఠశాల అవసరతలు తెలియజేసిన వెంటనే స్పందించిన సీఐ, స్వాతంత్ర్య సమయోధుల ఫోటో ఫ్రేమ్స్ అత్యంత నాణ్యత తో తయారు చేయించి పాఠశాలకు పంపించారు. ఫోన్లో చెప్పగానే స్పందించి వెంటనే పాఠశాల యొక్క అవసరతను తీర్చిన సీఐ భరత్ కు పాఠశాల హెచ్ఎం గోరాపంతులుబాబు, ఎస్ఎంసిచైర్మన్ చిన్నబ్బాయి,వైస్ ఛైర్మన్ సుగుణ, గ్రామ పెద్దలు గంగరాజు,విద్యార్థులు ధన్యవాదాలు తెలిజేస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రాంతంలో పనిచేస్తున్న సీఐ భరత్ అవకాశం ఉన్నప్పుడు తమ పాఠశాలను సందర్శించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి ఎలాంటి అవసరత ఉన్న తనను సంప్రదించాలని సీఐ భరత్ పాఠశాల కమిటీకి భరోసానిచ్చారు.

## నాయకుల తీరుతో సభ్యత్వాల బేజారు

### టిడిపి నేత, మాజీ ఎంపీటీసీ శివరామరాజు ఫైర్



**కొయ్యూరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

ప్రస్తుతం పాడేరు నియోజకవర్గం లో టిడిపి నేతల తీరుతోనే, పార్టీ సభ్యత్వాలు ఆశించినంత స్థాయిలో నమోదు కాలేదని మండల టిడిపి నేత, మాజీ ఎంపీటీసీ బి. శివరామరాజు ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ - గ్రూపు రాజకీయాలు కూడా సభ్యత్వాలు స్లో అవడానికి ఒక కారణమన్నారు. మండలంలోని మంప పంచాయతీ, గంగవరం బూత్ నెం.86 లోని సుమారు 450 మంది ఓటర్ల పేర్లు, టీడీపీ సభ్యత్వాలు నమోదు చేసే సమయంలో గూడెంకొత్తవీధి మండలం, దారకొండ గ్రామం పేరుతో చూపిస్తున్నాయని, దీనిపై నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇక ముఖ్య నేతలెవరూ సభ్యత్వాల నమోదుపై దృష్టి సారించడం లేదని ఆయన దుయ్యబట్టారు.

## మంచినీటి ఎద్దడి నివారణే ప్రథమ లక్ష్యం

### గొందిపాకలు నూకాలమ్మ ఆలయ బోరు ప్రారంభంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య

**చింతపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



రానున్న వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి నివారణ ప్రథమ లక్ష్యమని, ఇందులో భాగంగా ఆలయం వద్దకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకే గొందిపాకలు నూకాలమ్మ ఆలయం వద్ద మంచినీటి బోరును నిర్మించినట్టు చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని, గొందిపాకలు పంచాయతీ, గొందిపాకలు గ్రామంలోని నూకాలమ్మ ఆలయం వద్ద జెడ్పీటీసీ నిధులతో నిర్మించిన మంచినీటి బోరును స్థానిక సర్పంచ్ సాగిన వరలక్ష్మితో కలిసి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ -ఈ మంచినీటి బోరు వలన ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు.అదే క్రమంలో మండలంలో మంచినీటి ఎద్దడిని తీర్చడానికి జెడ్పి నుండి బోర్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ఈ బోర్లు వేయడం జరుగుతుందని అన్నారు.మండలంలో మంచి నీటి సమస్య లేకుండా చేయడానికి గౌరవ కలెక్టర్ ను, గౌరవ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ని , గౌరవ ఎంపీని కలిసి మరిన్ని మంచి నీటిబోర్లు మంజూరు చేయించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మండలంలో మంచినీటి సమస్య లేకుండా చేయడమే తన లక్ష్యం అన్నారు. ఏదిఏమైనా వేసవికాలంలోపు మండలంలో మంచినీటి సమస్య లేకుండా చేయడానికి ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచుల సహాయ సహకారాలు తో కృషి చేస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బూసరి కృష్ణారావు , శశి కాంత్,తిరుణ్,మధు, సింహాచలం,అయ్యప్ప నాయుడు,రూపకాంత్,సాయి.రామకృష్ణ, లింగమూర్తి, గంగరాజు పాల్గొన్నారు.

### పాడేరు అమ్మవారి దర్శనానికి

## పోటెత్తిన భక్తజనం





**పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవత మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి నీ దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేసారు.ఆదివారం ఆలయానికి వచ్చిన భక్తులకు కోరుకొండ చంద్రశేఖర్, మధ్యాహ్నం అన్న ప్రసాద దాతలు లైన్మెన్ డబ్బాగ శ్రీనివాసరావు తండ్రి డబ్బాగ అప్పలస్వామి జ్ఞాపకార్థం ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని నగదు సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ హాజరుకాగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బోనంకి వెంకటరమణ, సల్లా రామకృష్ణ, కొణతాల సతీష్, దన్నేటి పలాసి రాము, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కొమ్మోజి వెంకటరమణ,కారం దేముడు, లకే రత్నాబాయ్, కిల్లు చంద్రమోహన్ కుమార్, రాము ,పిట్ట నవీన్ ,చిన్ని దిలీప్, కిల్లు శేఖర్ బాబు నాయుడు, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, సత్యనారాయణ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు శివస్వాములు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లాలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

**పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) పరీక్ష ఆదివారం ఉదయం 10.00 గం నుండి ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించారు. ఈ పరీక్ష, పాడేరు డివిజన్లో 2 పరీక్షా కేంద్రాలలో, రంపచోడవరం డివిజన్లో 3 కేంద్రాలలో మొత్తంగా అల్లూరి జిల్లా వ్యాప్తంగా 5 కేంద్రాలలో నిర్వహించారు.ఈ పరీక్ష కు, 638 విద్యార్థులకు గాను, 585 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ (ప్రభుత్వ పరీక్షలు) అర్.శశి కుమార్, జిల్లా నోడల్ అధికారి సి హెచ్ .రత్న కుమార్ పాడేరు తలారిసింగి కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు చేసారు.అలాగే పరీక్ష జరిగిన 5 పరీక్ష కేంద్రాలను సంబంధిత మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షించారు. జరిగిన పరీక్షా కేంద్రాలలో, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని అల్లూరి సీతారామ రాజు జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు స్థానిక విలేకరులకు తెలియజేసారు.

## కాఫీ ఏడి ఎం.అశోక్ అకాల మరణం

**పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



ఐటిడిఏ పీహెచ్ఓ, కాఫీ సహాయసంచాలకులు ఎన్ .అశోక్ విజయవాడలో అకాల మరణం చెందారు. గత నాలుగు రోజుల నుండి గుండె నొప్పితో విజయవాడలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, సహాయ ప్రాజెక్టు అధికారులు ఎం. వేంకటేశ్వర రావు.వి.ఎస్.ప్రభాకర రావు,పరిపాలనాధికారి ఎం.హేమలత ,కాఫీ ఏ.ఈ.వో అప్పలనాయుడు తదితరులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు.

### ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక ఉద్యోగ నియామక

## చట్టం చేయాలి : ఎటిఏ డిమాండ్




**ఎటపాక, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

స్థానిక ఎంపిడిఓ మీటింగ్ హాల్ నందు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల మహాసభ ఆదివారం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కణితి శేఖర్ హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులు, చట్టాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో ఆర్టికల్ 244 (1) ,పేరా 4 ప్రకారం ఉద్యోగ నియామకాలు శత శాతం స్థానిక ఆదివాసులకి ఇవ్వాలని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ టిఎసి.ఎపి తీర్మానం తేదీ: 18 -06-2020 ప్రకారం ప్రత్యేక ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు జీవో నెంబర్ 3కి వ్యతిరేకంగా స్థానిక ఆదివాసులకు రావలసిన ఉద్యోగాలు మైదాన ప్రాంత గిరిజనేరులకు షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రంపచోడవరం డిప్యూటీ డైరెక్టర్ గారు ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులను అక్రమంగా తమ శాఖ కాకపోయినా అత్యుత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో నియమించిన అక్రమ డిప్యూటేషన్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయకపోతే న్యాయపోరాటం చేసి కోర్టులో దోషిగా నిలబెడతామని అన్నారు. గురుకుల ఒప్పంద ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి - 2 సరియం రాజులు,రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను ,జిల్లా అధ్యక్షులు సరియం అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ ,మండల అధ్యక్షులు కాక రాజు ,ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్ , నూప అనిల్, మహిళా అధ్యక్షులు సంఘం గంగాభవాని, వేప సునీత పాయల తులసి పదం పుల్లమ్మ కుర్సం కవిత తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం





**రాజవొమ్మంగి డిసెంబర్, 08, ప్రభాతవార్త**

సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం 7తేదీన విద్యాకమిటీ చైర్మన్ కొచ్చా రామలక్ష్మి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు సుబ్రమణేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. విద్యాప్రగతిని తెలుసుకోవడానికి ఈకార్యక్రమం ఒక వేదిక అని మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజు అన్నారు. విద్యార్థినులు ఎగ్జిబిషన్ ను తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ కె. వి.వి.సత్యనారాయణదొర చూసారు. ముగ్గులు, తాడు ఆటల పోటీలను నిర్వహించారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి వారి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ముగ్గులు పోటీల్లో మూడు స్థానాల విజేతలకు బహుమతులను ఇచ్చారు. వివిధ సాంస్కృతిక నృత్యాలను విద్యార్థినులు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కొచ్చా రామలక్ష్మి, వైస్ చైర్మన్ పల్లి సత్యవతి,గ్రామ పెద్దలు మోడిద నాగమణి, దాసరి సత్యనారాయణ రెడ్డి, హెచ్.యం.పి.సుబ్రమణ్యేశ్వరి , సి.ఆర్పీ చవల సతీష్, వి.లక్ష్మీబాయి, కె. ఆర్.శాంతిపాప, యం.సత్యవతి, డి.స్రవంతి, కె. గౌతమి దేవి, బి.ప్లొరెన్సుమణి, బి.రాణి విక్టోరియా, సి.హెచ్. లావణ్య, కె. వరలక్ష్మి, కె. భవాని, యం.ఎస్.భాస్కరరావు, సి.హెచ్.నాగదేవి, కె నూకరాజు, పి.రాజ్యలక్ష్మి, అటెండర్ లక్ష్మి, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి గిరిజన బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం చైర్మన్ కె. అప్పన్నబాబు అధ్యక్షత న ప్రదానోపాధ్యాయులు యం.రాజ్ దినకర్ అద్వరంలో ఘనంగా జరిగింది. మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజ్, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, యం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు ముఖ్య అతిధులుగా విచ్చేసి విద్యార్థులు రూపొందించి సైన్స్ ఎగ్జిమిషన్ చూసారు. తల్లులు ముగ్గులు పోటీలు, తండ్రులు 200 నడక పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులు నాటక, నృత్య ప్రదర్శనలు చేశారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కె. అప్పన్నబాబు, వైస్ చైర్మన్ లోతా సన్యాసిరెడ్డి, సి.ఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు జె.రాజబాబు, యం.కృష్ణ, వి.చిన్నబ్బాయి, యం.సుజనదొర, బి.హెచ్ శేఖర్ బాబు, యం.రాంబాబు, వార్డెన్ రాజబాబు, బి.వి.శ్రవణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాకమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వి గోపాలకృష్ణ అధ్యక్షతన పాఠశాల పి ఎం సి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది..స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ. జాన్ రాజ్, ఎంపిడిఓ ఎల్ . యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యన్నారాయణ, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు, తిలకించి విజేతలకు అభినందనలు తెలియజేశారు. స్థానిక సి ఐ సన్యాసినాయుడు , ఎస్ ఐ నరసింహ మూర్తి, విద్యార్థి తల్లిదండ్రులకు సైబర్ నేరాలు, డ్రగ్ నేరాలపై జాగ్రత్త వహించాలని తెలిపారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దాతలు పెదిరెడ్ల సత్యనారాయణ, కనిగిరి వీరబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బోర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు రమేష్ బాబు, రాజవొమ్మంగి బాలికల ఆశ్రమో న్నత పాఠశాలలో హెచ్.యం. నాగసుశీల అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళన కార్యాక్రమాలను నిర్వహించారు.

## మత్తు పదార్థాలు జోలికి విద్యార్థినులు పోవద్దు.. ఎస్ఐ చిన్నబాబు



**రాజవొమ్మంగి డిసెంబర్, 08, ప్రభాతవార్త**

విద్యార్థినులు మత్తుపదార్థా లయిన గంజాయి వాటికి జోలికి పోవద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు విద్యార్థినులు జోలికి పోవద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అవగాహనను కల్పించారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో 7వతేదీన చైర్మన్ కోసూరి రాజ్యలక్ష్మి అధ్యక్షతన హెచ్.యం.శైలజ అధ్వర్యంలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్.ఐ. చిన్నబాబు మాట్లాడుతూ గంజాయి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చునని అన్నారు. డ్రగ్స్ జోలికి పోమని విద్యార్థినులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఉన్నత లక్ష్యాలను చేరడానికి విద్య ఒక బ్రహ్మాస్త్రమని ఏ. టి.డబ్ల్యు. ఓ కృష్ణమోహన్ అన్నారు. అనంతరం వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏ. టి.డబ్ల్యు.ఓ కె. కృష్ణమోహన్ , ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, చైర్మన్ కోసూరి రాజ్యలక్ష్మి,యం.ఇ.ఓ.లు కె. వి.వి.సత్యనారాయణదొర, సిఆర్పి సి.హెచ్. సతీష్, హెచ్.యం శైలజ, వార్డెన్ సత్యనారాయణమ్మ, ఉపాధ్యాయులు శ్రీదేవి, సత్యవతి, వెంకటరత్నం, సూరకత్నం, హైమాగంగారత్నం, పద్మ, వినయ, సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ మెంబర్లు, 170 మంది విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఏ. పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం చైర్మన్ పొట్టవోయిన అచ్చియ్యమ్మ అధ్యక్షతన ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. 2023..24 సం.పదోతరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన వి.యామిని 553/600, డి.భ్రాంతిశ్రీ సునంద 529/ 600 సాధించిన ఇరువురు విద్యార్థినులకు ప్రసంసాపత్రాలను విద్యాకమిటీ సభ్యులు, ప్రిన్సిపాల్ అందించి అభినందించారు. ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం విద్యాకమిటీ చైర్మన్ పొట్టవోయిన అచ్చియ్యమ్మ, ఉపాధ్యాయులు కె. రమణ, వీరబాబు, సింహచలం, రమేష్, సురేష్, రవి, బాపన్నదొర, అరుణ క్రాంతి, లోవకుమారి, అచ్చియ్యమ్మ, సత్తిబాబు, రాజేష్, పాపాయ్యమ్మ, విజయదుర్గ, దత్తాత్రేయ, దుర్గాప్రసాద్ విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అధిక సంఖ్యలో టిడిపి సభ్యత్వాలు నమోదు చేయాలి

**టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు**

**పెద్ద పీర్ల పంజా వీధిలో చురుగ్గా టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ**





**పాయకరావుపేట, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

టిడిపి అధిష్ఠాన ఆదేశం మేరకు పట్టణంలోని అన్ని వార్డులలో అధిక సంఖ్యలో టిడిపి సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్లు టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు తెలిపారు. రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఆదివారం ఆయన టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరు నారాయణరావుతో కలిసి పట్టణంలోని 4వ వార్డులో గల పెద్ద పీర్ల పంజా వీధిలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులు ఆ వార్డులో శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి టిడిపి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గొల్లపల్లి నాగు,కోడూరు సూరిబాబు,గంట థామస్,నారపరెడ్డి నానాజీ,పడాల కోటి ,దాసరి రాజేష్,ఎల్లపు భద్రం సహా కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర మాలల గర్జన సమావేశానికి

# పయనమైన నాయకులు



**నర్సీపట్నం డిసెంబర్, 08, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా ఆదివారం విశాఖ సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో జరిగే ఉత్తరాంధ్ర మాలల గర్జన సమావేశంకు నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డుకు ఎస్సీ కాలనీ నుంచి నాయకులు పయనమయ్యారు.ముందుగా వీరు అబీద్ సెంటర్, పెదబడ్డేపల్లి జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మద్రి అప్పలరాజు మాట్లాడుతూ ఈ సమావేశంకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీగా అంబేద్కర్ వాదులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్రా గోపి, మద్రా నాగరాజు, కుప్పరాల మరిడియ, బండి రాజు, జీ. రమణ, మద్రి రమణ, గుడాల వరహాలబాబు, గుడాల నాగబాబు, చదవల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.ఖ

## పాఠశాలలో పిల్లల చదువులపై తల్లితండ్రులు పర్యవేక్షించాలి

**పాత పాడేరు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్: పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి**

**పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాత పాడేరు పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు.పిల్లల మంచి అలవాట్లు చెడు అలవాట్లు తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థినులు ఉన్నతంగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టం చేశారు. తల్లితండ్రులు విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఉపాధ్యాయులకు ఎంత బాధ్యత ఉందో తల్లితండ్రులకు అంతే బాధ్యత ఉందని గుర్తు చేశారు. విద్యార్థిని తల్లితండ్రులతో ఆటపాటలు ఆడించి ప్రైజులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాఠశాల చైర్మన్ కొర్ర కృష్ణ రావు, తెదేపా నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, వార్డు నెంబర్ శంకర్రావు, పాఠశాల సిబ్బంది శంకర్రావు, మోదకొండమ్మ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తామరాపల్లి ఎంపీపీ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

**పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**




పాడేరు మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తామరాపల్లిలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించతలపెట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రామారావు అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాడేరు మండల పరిషత్ కార్యాలయం ఈవోఆర్డీ .రమేష్ హాజరై మెగా పేరెంట్స్ మీటింగ్ ఆవశ్యకతను పేరెంట్స్ కు, విద్యార్థులకు,గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, అందరు పేరెంట్స్ కూడా పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయులకు సహకారం అందించి,పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని పిల్లలను ప్రతి రోజూ పాఠశాలకు పంపించి విద్యార్థులు అన్ని సామర్థ్యాలు సాదించేటట్లు ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు కూడా కృషి చేయాలని కోరారు. యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాలని ఉపాధ్యాయులతో పాటు, ప్రతి తల్లి దండ్రులు కూడా తమ పిల్లలను బాధ్యతతో చూసుకోవాలని అన్నారు. తల్లి, తండ్రి తరువాత గురువే దైవమని ఉపాధ్యాయులను కొనియాడారు. పిల్లల తల్లులు వేసిన ముగ్గులు, పిల్లల తల్లులకు నిర్వహించిన చైర్ గేమ్, పిల్లల తండ్రులకు నిర్వహించిన తాడు లాగు ఆట ఆకట్టుకుంది.తల్లిదండ్రులు ఆటలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని ఆటలలో గెలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థి సి.హెచ్.దేవేశ్వరి,భర్త సురేంద్ర బాబు నాయుడు(టీచర్) వారు పాఠశాలలోని 32 మంది పిల్లలకు, ఇద్దరు ఉపాధ్యాయులకు స్టీలు కంచాలను బహుకరించారు. పాల్గొన్న పేరెంట్స్, గ్రామపెద్దలు, స్థానిక సర్పంచ్ మీనా ఆనంద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మెగా పేరెంట్స్ మీటింగ్ మినిట్ టు మినిట్ కార్యక్రమాల నిర్వహణ తీరును ముఖ్య అతిథి గా హాజరైన ఈవోఆర్డి రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయురాలు కె.అప్పలనరసమ్మ , ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ బుజ్జి బాబు ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.మత్స్యరాజు, వైస్ చైర్మన్ వి.పార్వతమ్మ , గ్రామ పెద్దలు జ్యోతి ప్రసాద్,బుద్రన్న, పీసా కమిటీ చైర్మన్ బోడరాజు, శివలింగం నాయుడు,వంతాల మత్స్యరాజు,స్థానిక అంగన్వాడీ టీచర్ డి.భువనేశ్వరి అలాగే సుమారు వంద మంది గ్రామాస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నేరం - అందుకే కావాలి మనం దూరం

### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి

**గూడెం కొత్తవీధి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**





బాల్య వివాహాలపై విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ (మహిళా శిశు) ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి అన్నారు.శనివారం రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికలతో వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ బాల్య వివాహాలపై తల్లితండ్రులు అవగాహన కలిగి ఉండాలని బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలన్నారు. అనైతికంగా ఆలోచన చేసి అవగాహన లోపంతో కొంతమంది తల్లిదండ్రులు బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్నారని అటువంటివి జరగకుండా అడ్డుకట్ట వేయాలని సూచించారు. బాల్య వివాహాలతో జీవనపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని, అనారోగ్యం బారినపడి ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టాలపై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ క్షుణ్ణంగా వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సమాజంలో జరుగుతున్నటువంటి అసాంఘిక ఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు జరపడానికి చేస్తున్న ప్రయత్నాలపై అధికారులకు తెలియజేస్తానని బాలల విద్యా భద్రత కోసం గళాన్ని వినిపిస్తానని బాల్య వివాహా రహిత ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తానని విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించేందుకు శ్రద్ధ చూపాలని పట్టుదల నిబద్ధత తో లక్ష్యాలను ఛేదించడం సాధ్యమన్నారు. ఉన్నతమైన విద్యనభ్యసిస్తూ తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సలహాలిచ్చారు. పాఠాలు బోధించే సమయంలో ఉపాధ్యాయులు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. జీకేవీధి సిడిపిఓ లక్ష్మీదేవి,సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నక్కపల్లి పట్టణంలో విస్తృతంగా కొనసాగుతున్న టిడిపి సభ్యత్వం



**నక్కపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

నక్కపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో టిడిపి శ్రేణులు ఇంటింటికి వెళ్లి టిడిపికి సంబంధించి లక్ష్యాలను వివరిస్తూ సభ్యత్వాలు చేర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవరాజు, అద్దురి శ్రీను, కొప్పిశెట్టి వీరబాబు, దేవరపు లోవరాజు, నడిగట్ల అప్పన్న, అద్దూరి చిన్న, దవరసింగ్ ధర్మయ్య, నల్లల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం...

**నక్కపల్లి, డిసెంబర్, 08, ప్రభాతవార్త**



మండలంలోని కాగిత జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం తృటిలో ఒక ప్రమాదం తప్పింది. విశాఖపట్నం కి చెందిన ఒక కుటుంబం అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దర్శనానికి వెళు తుండగా కాగిత వద్దకు వచ్చేసరికి ఆవు అడ్డుగా రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్స్ స్వాధీనం

**చోడవరం డిసెంబర్, 08, ప్రభాతవార్త**



అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్టు చోడవరం ఎక్సైజ్ సీఐ కెవి పాపునాయుడు ఆదివారం రాత్రి తెలిపారు. అందున సమాచారం మేరకు సీఐ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై కే.హనుమంతు సిబ్బంది ఆదివారం దేవరపల్లి మండలం రైవాడ గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా తనకి లు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 46 మద్యం బాటిల్స్ ను స్వాధీన పరుచుకుని సీజ్ చేశామని చెప్పారు . సంబంధిత వ్యక్తికి 35(3) ప్రకారం నోటీసు చేసినట్టు తెలిపారు. ఈ విధంగా ఎవరైనా అక్రమంగా మద్యం బాటిళ్ళు తరలిస్తే తమకు సమాచారం అందించాలని సిఐ విజ్ఞప్తి చేశారు.

### జడ్డంగి శివాలయంలో

## కాకినాడ వాసులు పూజలు...



**రాజవొమ్మంగి డిసెంబర్, 08, ప్రభాతవార్త**

జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని ఆదివారం కాకినాడ వలసపాకల వాసులు సందర్శించారు. వేదపండితులు సత్యానంద వారితో పూజలను చేయించారు. జల్లిఘట్టం, జలపాతాలను కూడా చూసారు. జలపాతాలు వద్ద స్నానాలు తదుపరి బోజనాలను చేసారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ ఆలయం, పరిసర ప్రాంతాలను సందర్శించారు. వాతంగి శివాలయానికి వెళ్లి దర్శించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. రాజమండ్రి సమీప చాగల్లు, పంగడి గ్రామాలు నుండి పర్యాటకులు వచ్చి జలపాతాలు వద్ద స్నానాలు అనంతరం విందు చేశారు.

## గంజాయి జోలికి పోవద్దు.. ఖైదీలుగా మరవద్దు

**పోలీసులు మారథాన్ ర్యాలీ: - ర్యాలీ నీ జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ:.**







**పాడేరు, డిసెంబర్, 08, ప్రభాతవార్త**

గంజాయి జోలికి పోవద్దు – ఖైదీలుగా మారవద్దంటూ యువత లో చైతన్యం తీసుకు వచ్చేందుకు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో ఆదివారం వంజంగి మేఘాల కొండ ప్రదేశంలో మారథాన్ ర్యాలీ యువకులతో నిర్వహించారు.ఈ ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.గంజాయి , మాదకద్రవ్యాలు జోలికి పోకుండా యువతి అవగాహన తీసుకు వచ్చి వారిలో చైతన్యం తీసుకురావడానికి ఈ మారథాన్ ర్యాలీ నిర్వహించినట్టు ఎస్పీ పేర్కొన్నారు.గంజాయి జోలికి పోవద్దు – ఖైదీలుగా మరవద్దు అనే కొటేషన్ తో ఈ మారథాన్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబందు,ఎస్ ఐ సూర్యనారాయణ,యువకులు పాల్గొన్నారు.

## 11 గ్రామాల్లో సాగిన దుర్గాదేవి రథయాత్ర...







**రాజవొమ్మంగి డిసెంబర్, 08, ప్రభాతవార్త**

విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి రథయాత్ర రాజవొమ్మంగి మండలంలో ఆదివారం 11 గ్రామాల్లో రథయాత్ర కొనసాగింది. మంగంపాడు, మారేడుబాక, రత్నాలపేట, బలిజిపాడు, వంచంగి, జి.కొత్తపల్లి, కరుదేవపాలెం, చికిలింత, దుర్గానగర్, వనకరాయి గ్రామాల్లో రథయాత్ర సాగింది. రదయాత్రలో గ్రామ రహదారుల్లో ముగ్గులు పెట్టి , రథం ముందు జలదారను వారధిగా పోసి హారతులను ఇచ్చి పూజలను చేశారు. దుర్గాదేవి మల్లేశ్వరస్వామి వారు గ్రామానికి వచ్చినట్లుగా భక్తిలో లీనమైనారు. చికిలింత గ్రామంలో భక్తులతో కుంకుమ పూజలను వేదపండితులు ఉప్పల మురళీధరశాస్త్రి, గంగాధర శాస్త్రి, మంగళకుమార్, హరికృష్ణ, అశ్వని కుమారశర్మలు చేయించి ఆశీర్వదించారు. సోమవారం జడ్డంగి, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామాలలో రథయాత్ర ముగుస్తుందని మురళీధరశాస్త్రి అన్నారు. ఈకార్యక్రమంలో గురుభవాని తోట సూరిబాబు, కాళ్లకూరి రాంబాబు, కొప్పిలి శ్రీనివాస్ రెడ్డి, తొంటా అదిరాజు, తమదాల సత్యనారాయణ, కె. సూరిబాబు, కొర్రాబు రాంబాబు, కాకర శంకురమయ్య, జర్తా బాబూరావు, కాకర అర్జునరావు, దుంగా నాగు కాకర చంద్రుడు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నరకానికి నకళ్లుగా రహదారులు ప్రమాదాల బారిన ప్రయాణీకులు

చీపురుపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామీణ రహదారులు నరకానికి నకళ్లుగా మారాయి. ఈ రోడ్డులో ప్రయాణించాలంటే నిత్యం ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయాణాలు సాగించాల్సి వస్తుందంటూ ప్రయాణీకులు వాపోతున్నారు. గతుకుల మయమైన రహదారిలో ప్రయాణం చేస్తూ నిత్యం ప్రమాదం బారిన పడుతున్నామంటూ పలువురు వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి మండల కేంద్రం నుంచి శివరాం రోడ్డు మీదుగా విజయరాంపురం రెడ్డిపేట, పర్ల ప్రాంతాల వరకు చేరుకోవడానికి నిత్యం ఇదే రహదారిని వినియోగిస్తున్నారు. ప్రధానంగా విజయరాంపురం ప్రారంభం నుంచి పి.ఎస్ లక్ష్మిపురం జంక్షన్ వరకు కారు రోడ్డు అనేక చోట్ల గతుకులమయం కావడంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. చినుకులు పడిన వెంటనే చిత్తడిగా మారుతున్న రహదారిలో ప్రయాణం చేయడానికి నరకాన్ని చవిచూస్తున్నారు. గతకులు కానరాగా వాహనాలు గోతుల్లో కూలిపోవడం వల్ల ప్రమాదాల బారిన పడి గాయాల పాలవుతన్నామంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. విజయరాంపురం వద్ద మూడు నాలుగు చోట్ల ప్రధాన రహదారికి గండ్లు పడటంతో వాహనాల మీద ప్రయాణీంచలేక అవస్థలు పడుతున్నామంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పి.ఎస్.లక్ష్మీపురం జంక్షన్ నుంచి ఇటకర్లపల్లి గ్రామానికి చేరుకోవడం కూడా రహదారి నరకప్రాయంగా మారిందంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారి నిత్యం రాళ్లు తేలి ఉండటం కారణంగా వాహనాలతో ప్రమాదాలు జరగడంతో పాటు వాహనాలు కూడా మరమ్మతులు గురవుతున్నాయంటూ పలు ఆవేదన చెందుతున్నారు. గ్రామీణ రహదారులకు ప్రదాన రహదారులకు మోక్షం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ స్థానికంగా పాలకులుగాని అధికారులు గాని ప్రజలు ఎదురొ్కంటున్న ఇబ్బందులు పైన దృష్టి సారించడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి గుండా నిత్యం పైడి బీమవరం రణస్థలం తదితర పారిశ్రామిక ప్రాంతాలకు ఉద్యోగాల నిమిత్తం రాకపోకలు సాగించే పలువురు ఉద్యోగాలు గతుకులమయమైన రోడ్డు కారణంగా రహదారి ప్రమాదాలు గురవుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు దృష్టిసారించి గతుకులమయమైన రహదారిని మరమ్మతులు జరిపి పూర్తిస్థాయిలోకి వాడుకలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి ఇరుముడులు



శృంగవరపుకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

అయ్యప్పస్వామి ఇరుముడులు కార్యక్రమం మండలంలోని బొడ్డవర శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. గురుస్వామి దొంతుకుర్తి సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మాలలు ధరించిన పలువురు స్వాములకు ఇరుముడులు కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఇరుముడులు కార్యక్రమం ప్రారంభమయ్యాయి. ఇరుముడులు కార్యక్రమంలో స్వాములు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు. ఇరుముడుల కార్యక్రమం అనంతరం స్వాములు శబరిమల ద్వారపూడి అయ్యప్పస్వామి దేవాలయాలకు పయనమయ్యారు. ఇరుముడుల కార్యక్రమంతో గణపతి ఆలయం వద్ద పెద్ద పండుగు వాతావరణం నెలకొంది.

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు 5275మంది హాజరు

బొబ్బిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



జిల్లాలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ప్రభుత్వ పాటశాలలో 8వతరగతి చదువు చున్న 5275మంది విద్యార్దులు పాల్గొంటున్నారని బొబ్బిలి డిప్యూటీ డిఈఓ కలిగెల్ల మెహనరావు అన్నారు. ఆదివారం దేశంలో 8వతరగతి చదువు చున్న విద్యార్దులు కు మెరిట్ ఉపకార వేతనం అందజేసే దిశలో జిల్లా స్థాయిలో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలు డివిజనల్ స్థాయిలో 588కి 18మంది విద్యార్దులు హాజరు కాలేదన్నారు.అనంతరం జిల్లా స్థాయి ఎంపిక జరుగుతుందని అన్నారు.12,500 రూపాయులు ఐదు సంవత్సరాలు అందజేయబడతాయని అన్నారు.డివిజనల్‌లో 588 పరీక్షలు రాస్తారని అన్నారు.

## తాగుడికి బానిసై వ్యక్తి ఉరి



రామభద్రపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

మండలంలోని పూడివీధిలో పేరుషేక్‌బాబ్జిఖాన్ నివసిస్తున్నాడు. ఈయన భార్యతో గత కొంతకాలంగా విడాకులు పొంది దూరంగా ఉంటున్నాడు. దీంతో కొంత కాలంగా తాగుడుకు బానిసై గత కొంతకాలంగా ఏ రోజు కష్టపడితే ఆరోజు డబ్బులు తెచ్చుకుని తాగుతూ కాలం వెళ్లదీస్తున్నాడు. వీరి కుటుంబంలో రజస్వల కార్యక్రమం జరిగింది. అందరూ కార్యక్రమంలో హడావుడిగా ఉంటూ కార్యక్రమాన్ని సజావుగా చేశారు. తెల్లవారితే బంధువులు ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోతామన్న సమయంలో మృతుడు షేక్‌బాబ్జి ఖాన్ (42) ఈయన చీరతో ఉరి వేసుకుని కనబడటంతో కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు అందరూ హతాశులయ్యారు. దీంతో కుటుంబీకులు రామభద్రపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం బాడంగి హాస్పటల్‌కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బి.వి.పురం జంక్షన్‌లో వాహనాలు తనిఖీలు

గరుగుబిల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



మండల పరిధిలోని బురద వెంకటాపురం రహదారి జంక్షన్లో ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ సూపరిండెంట్ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు మండల పోలీసు ఇన్‌స్పెక్టర్ పి.రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ గంజాయి, నాటుసారా, అక్రమ రవాణా జరగకుంఆ ఉండేందుకు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రదాన రహదారుల పరిధిలో వాహనాలు తనఖీలను ముమ్మరం చేయడంతో పాటు ప్రతి వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గంజాయి రవాణా చేసి వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ మేరకు ఎవరు కూడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన వద్దని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ జి.రాముతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం పరిస్థితి

శృంగవరపుకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఇది ఒక పెద్ద లాడ్జిలాగ కనిపిస్తోంది కదూ చూడటానికి అలానే ఉంది కానీ ఎంత మాత్రం కాదు లాడ్జి లాగ కనిస్తున్నది ఎస్.కోటలో ఏర్పాటు చేసిన బిఎస్‌ఎన్‌ఎల్ సబ్ డివిజన్ కార్యాలయం సబ్ డివిజన్ కార్యాం పరిధిలో ఎస్.కోట, కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట, జామి మండలాల ఉన్నాయి. సబ్‌డివిజన్ పరిధిలో అయిదు మొండలాల్లో దాదాపు 33 బిఎస్‌ఎన్‌ఎల్ సిగ్నల్ టవర్స్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. అలాగే సబ్ డివిజన్ పరిధిలో గతంలో సుమారు వందమందికి పైగా సిబ్బంది విధులు నిర్వహించేవారని సమాచారం. అయితే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్య తెలిస్తే అందరూ ఆశ్చర్య పోతారు. సబ్ డవిజన్ పరిధిలో కేవలం ఏడుగురు మాత్రమే విదులు నిర్వహించడం గమనార్హం. ఇందులో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కూడా ఉన్నారని సమాచారం. ఇక సబ్ డివిజన్ కేంద్రంగా ఉన్న ఎస్.కోట మండలం విషయానికొస్తే కేవలం ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. ఒక ఎస్డీఈ అధికారి, ఒకే ఒక సిబ్బంది అలాగే ఒక అవుట్ సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇక మండలం మొత్తం మీద 19 సిగ్నల్ టవర్స్‌ను ఏర్పాటు చేశారు. మరి ఎస్.కోటలో బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో పని చేస్తున్న ముగ్గురు సిబ్బంది కార్యాలయంలో నిధులు నిర్వహించడంతో పాటు 19 సిగ్నల్ టవర్స్ పర్యవేక్షణ బాధ్యతలు ఇతర కార్యకలాపాలు కూడా చూడాల్సి ఉంది. కేవలం ముగ్గురు సిబ్బందితో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అనుకోకుండా సాంకేతిక ఇతర సమస్యలు ఏర్పడితే సిబ్బంది చాలా ఇబ్బందులు గురవుతున్నట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారులు గుర్తించి సిబ్బంది కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## నేడు జిల్లా సమీక్షా సమావేశం

పార్వతీపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

జిల్లా సమీక్షా కమిటీ (డిఆర్‌సి) సమావేశం జరుగుతుందని జిల్లా కలెక్టర్.ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అది ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు అధ్యఓతే జరుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

## కోడి పందాల శిబిరంపై పోలీసులు దాడి

వేపాడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



మండలంలోని వల్లంపూడి పోలీస్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై పోలీసులు మరుపు దాడి చేశారు. కొత్త సింగరాయి గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో వల్లం పూడి ఎస్ఐ బి.దేవి ఆధ్వర్యంలో సిబ్బంది రంగంలోకి దిగి పగడ్బందీగా వ్యూహం పన్ని మెరుపుదాడి జరిపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, ఒక కోడిపుంజును, కోడి కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్.ఐ బి.దేవి తెలిపారు. ఆమె మాట్లా డుతూ మండలంలో ఎటువంటి పందాలు జరిగినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినా తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం ఇచ్చి వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ సూరిబాబు, కానిస్టేబుల్ సింహచలం నాయుడు, సత్యం, కనకరాజు, రాజు పాల్గొన్నారు.

## ఉత్సాహ భరితంగా శ్రీరామ్ విద్యాపీఠ్

### పూర్వ విద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం

గరివిడి, డిసెంబరు 8 ప్రభాతవార్త :



శ్రీరాంనగర్ శ్రీరామ్ విద్యాపీఠ్ పూర్వ విద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం ఆహ్లాద భరితంగా సాగింది. 1962 నుంచి 2024 మధ్య కాలంలో శ్రీరాం విద్యాపీఠ్ లో గల విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం పూర్తిచేసిన పూర్వవిద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం శ్రీరాం విద్యాఉన్నత పాఠశా వేదికగా అత్యంత వేడుకగా జరిగింది. ఏభై ఏళ్ల క్రతం ఇక్కడ చదువున్న పూర్వ విద్యార్దుల ఆప్యాయ పలకరింపు, ఆలింగనాతో పులకించిపోయారు. ఒకరితో ఒకరు కరచాలనం అందించుకుని మధురానుభూతికి లోనయ్యారు. సరస్వతి నిలయంగా ఉన్న శ్రీరాం ఉన్నత పాఠశాల వేదికగా వారంతా కలిసి పరవశించిపోయారు. ఇక్కడ చదువుకుని ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా ఒక్కసారిగా కలిసికొని చదువుల తల్లి ఒడలో ఒదిగిపోయారు. గత మధుర స్మృతులను నెమరువేసుకుని ఆనంద పరవశులయ్యారు. ఒరేయ్, ఒసేయ్ అంటూ వారు పలకరింపులతో ఆ ప్రాంగణం మార్మోగింది. గుండెల్లో నిండిన ప్రేమాభిమానాలు వ్యక్తం చేస్తూ వారు కలుసుకున్న తీరు పండుగ వాతావరణాన్ని తలపించింది. నదీ ప్రవాహ ఉప్పెనలా వచ్చిన పూర్వ విద్యార్దులు తో పాఠశాల ప్రాంగణం పునీత మయంది. చదువుల తల్లి సరస్వతి నిలయం వేదిక గా సాగిన ఆట పాటలు, నృత్య, స్కిట్ ప్రదర్శనలు ఆహుతులను తన్మయత్వ పరిచాయి.

### ధనిక,పేద తారతమ్యాలకు తావు లేకుండా నిలిచేది స్నేహం

### ప్రముఖ సిద్దాంతి రాజేటి రామానుజాచార్యులు

శ్రీరామ్ ఉన్నత పాఠశాలపూర్వ విద్యార్థి, ప్రముఖ సిద్దాంతి, వేద పండితులు కశంకోటకు చెందిన రాజేటి రామానుజాచార్యులు మాట్లాడుతూ పూర్వవిద్యార్దులు మధ్య ఉన్న స్నేహం అమూల్యమన్నారు. పేద,ధనిక తారతమ్యాలకు తావివ్వకుండా నిలిచేది స్నేహమని పేర్కొన్నారు. 1962లో ఈ మట్టిపై అక్షర జ్ఞానాన్ని పొందానని, ఇక్కడ వికలాంగ పాఠశాలకు లక్ష రూపాయిలు కానుకగ అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఫేకర్ సిఇ ఎం.ఎస్.ఎస్.శర్మ , రామకృష్ణలకు లక్ష రూపాయిలు ను అందించారు. పూర్వవిద్యార్దుల ఆత్మీయ కలయిక కార్యక్రమాలు ప్రతి ఏటాజరగాలని ఆయన కాంక్షించారు. హైకోర్టు ప్రముఖ న్యాయవాది డాక్టర్ మజ్జి సూరిబాబు మాట్లాడుతో ఎందరికో ఉన్నతులుగా తీర్చిదిద్దిన శ్రీరాం విద్యాపీఠ్ గొప్పదనాన్ని కీర్తించారు.ఇక్కడ తన గురువు ఎలిశెట్టి త్రిలోక్ నాథ్ ద్వారా పొందిన విజ్ఞానంతో 40 ఏళ్ల క్రితం రాష్ట్ర స్థాయి జాతీయ సమైక్యత అంశంపై వకృత్వ పోటీల్లో బహుమతి పొంది గరివిడి కి కీర్తి గడించానని అన్నారు. గరివిడి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప జేసేందుకు కారణభూతంగా ఇక్కడ విద్యాసంస్థలు నిలిచాయని అన్నారు. కార్యక్రమంలో విద్యాపీఠ్ పూర్వవిద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం కమిటి చైర్మన్ అప్పారావు (మంజు), మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చక్రధరరావు,నరసింహమూర్తి (నవనీతం), కుచ్చర్లపాటి , జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు, ఫేకర్ సిఇ ఎంఎస్ఎస్ శర్మ, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, రామకృష్ణ ఉప్పు శ్రీనివాసరావు తదితరులు వ్యాపార, వాణిజ్య, వేత్తలు పూర్వవిద్యార్దులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసంగించారు. కాగా కార్యక్రమంలో భాగంగా గత ఏభై ఏళ్ల కాలంలో శ్రీరామ్ విద్యాపీఠ్‌లో విద్యాభ్యాసం గావించిన పూర్వవిద్యార్దులు మధ్య నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన అయ్యగారి వీర వెంకట నాగేంద్ర కృష్ణ కుమార్, (ప్రథమ), దేవుపల్లి సంపూర్ణం (ద్వితీయ), వంకా తులసీ దాస్ (తృతీయ)లకు ఫేకర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎంఎస్ఎస్ శర్మ చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సిరి ఈవెంట్ అధినేత ప్రముఖ యాంకర్ ఉప్పు శ్రీను వ్యవహరించారు. ఉప్పు శ్రీను వ్యాఖ్యానాలు సభికుల్లో నవ్వులు పూయించాయి. పూర్వవిద్యార్దుల మధ్య నిర్వహించిన పలుపోటీల్లో విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

## ఆరు అభివృద్ధి పనులు 62 లక్షలు : మంత్రి సంధ్యారాణి

సాలూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పలు వార్డుల్లో ఉన్న రహదారులు, డ్రైనేజి అభివృద్ధి పనులకు మంత్రి గుమ్మిడి సంద్యారాణి చేతుల మీదుగా ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ఆమె నివాసం ఉంటున్న 23 వార్డు ఆఫీషియల్ కాలనీ సిసి రోడ్డు అలాగే బోసుబొమ్మ జంక్షన్ నుంచి శివాజీ బొమ్మ వరకు బిటి రోడ్డు అభివృద్ధి పనులకు ఇంకా 6,7 వార్డుల డ్రైనేజి పనులకు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సంద్యారాణి జెసిబిని ఆపరేట్ చేసి అంరదినీ అలరించారు. టిడిపి పట్టణ అద్యక్షుడు నిమ్మాది చిట్టి, కిలారి రవి, జరజాపు సూరిబాబు, చంద్ర, సీతమ్మ, శోభారాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం 10వ జిల్లా మహాసభలకు కురుపాం వేదిక



కురుపాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

సిపిడి పదవ జిల్లా మహాసభలకు కురుపాం వేదికగా సిపిఎం పార్టీ నాయకులు, గిరిజన సంఘ నాయకులు, యువత కార్య కర్తలు సిద్ధం చేస్తున్నారు. ర్యాలీ, సభ ప్రాంగణంను ఆదివారం సాయంత్రం సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాంలో సిపిఎం జిల్లా పదవ మహాసభలను 10,11 తేదీల్లో నిర్వహిస్తున్నామని ఈ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్, కె.సుబ్బారావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.అశోక , సీపిఎం రాష్ట్ర సీనియర్ ఎం.కృష్ణమూర్తి పాల్గొంటున్నారని కురుపాంలో గల పాత బస్టాండ్ నుంచి రావాడ జంక్షన్ వద్ద జరుగు సభ వేదిక వద్దకు ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని కాబట్టి జిల్లా నలుమూలల నుంచి సిపిఎం పార్టీ నాయకులు గిరిజన సంఘ నాయకులు గిరిజన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గుమ్మలక్ష్మీపురం, కురుపాం, మండల కార్యదర్శులు కొలక అవినాష్, ఎం.శ్రీనివాస్, గిరిజన సంఘం నాయకులు, యువత అనిల్, ఇండియా రాజు, సింహచలం, రమేష్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక

విజయనగరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



1985 ఎస్ ఎస్ సి బ్యాచ్ కోరువాడ హై స్కూల్, కె.కోటపాడు మండలం అనకాపల్లి జిల్లా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఈరోజు అబ్బబ్బా అద్భుతంగా జరిగింది. మరల ఆ కనుల పండగ, ఆ వీనులవిందు మరలా దొరకదు, ఎంతో ఎంజాయ్ చేసాము, పాత మిత్రులు అందరం కలిసాము, ఎవరి మోహము చూసినా ఆనందమె సుమారు 39 సంవత్సరముల అనుబందమం అందరూ కనిపించారు. కొందరు వీలుపడకొ, తీరిక లేకొ రాలేదు,ఇంత అద్భుతమైన కలయిక మరలా జరుగుతుందొ లేదు,ఇది మాత్రం మరుపు రాని మధురమైన అనుభూతి.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షలు బీమా చెక్

చీపురుపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



జనసేన పార్టీ పిఏసి సభ్యుడు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్న జనసేన కార్యకర్తల కుటుంబాలకు ప్రమాదవశాత్తూ మరణించిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు బీమా చెక్‌ను అందజేయడం జరిగిందని చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు తెలిపారు. అందులో భాగంగా చీపురపల్లి పట్టనంలోని జి.ఆగ్రహారానికి చెందిన కోట్ల నవీన్ అనే జనసైనికుడు ఈ మద్యనే ప్రమాదవశాత్తూ మరణించడం జరిగిందని వారి కుటుంబ సభ్యులైన కోట్ల కృష్ణకి స్థానిక జనసేన పార్టీ ఇన్‌చార్జి విసనిగిరి శ్రీనివాసరావు సమోంలో ఐదు లక్షల రూపాయలు చెక్కును నాదెండ్ల మనోహార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విసనిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలో ఈ సంవత్సరం సుమారు మూడు వేల కుటుంబాలు జనసేనపారీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. ఇది పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు ప్రతి ఒక్క జన సైనికులకు బీమా ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశ పెట్టి వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో జన సైనికులు పట్ల ఆయనకు ఉన్న నిబద్దత కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు విసనిగిరి శివరాం, గుర్ల మండల పార్టీ అధ్యక్షుడు యడ్ల సంతోష్, చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం, మండలాల జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై హాస్టల్స్ బాలికలకు అవగాహన సదస్సు



కురుపాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

సైబర్ నేరాలు ఇటీవల అధికంగా జరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేది ఎలా అని వసతి గృహాల బాలికలకు అవగాహన సదస్సును కురుపాం పోలీసులు నిర్వహిస్తున్నట్లు ఎస్.ఐ పి.నారాయణరావు తెలిపారు. ఆదివారం ఉదయం కురుపాంలో గల బాలికల వసతి గృహంలో గల బాలికలకు ఒకచోట చేర్చి ఇతర జరుగుతున్న సైబర్ నేరాలలో బాలికలు ఎలా ఎదుర్కొవాలి వారిపై అవగాహనను చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆసిరయ్య, లక్ష్మి, సురేఖ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కురుపాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఈ నెల 5వ తేదీన ఓ ప్రైవేటు పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన పాలక మురళీధర్ (46) అనే వ్యక్తి విశాఖపట్నం కేజీకేజ్‌లో చేరాడు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్.ఐ పి.నారాయణరావు తెలిపారు. మృతుడు తమ్ముడు పాలక సురేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## ఎంవిజిఆర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం

విజయనగరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఎంవిజిఆర్ ఎఐసిటిఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ సహకారంతో ఆవిష్కరణాత్మక గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, నిల్వ సాంకేతికతలపై ఆరు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెకానిక్ ఇంజనీరింగ్ విబాగం ఈ నెల 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రీన్ ఎలర్జీ వ్యవస్థలలో తాజా పురోగతులపై లోతైన పరిజ్ఞానాన్ని ఆచరణాత్మక దృక్పథాలను అందించడం ఈ ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రాంలో దేశవ్యాప్తంగా 200లకు పైగా ఫ్యాకల్టీ పరిశోధకులు, పిజి విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా డాక్టర్ టి.జె. సర్వోత్తమ జ్యోతి పాల్గొన్నారు. ఎంవిజిఆర్ ప్రిన్సిపాల్ ఆర్.రమేష్, ఎఐసిటిఈ ఎటిఎల్ అకాడమికి నిపుణులకు, ప్రోగ్రాం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



గజపతినగరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1972-74 విద్యా సంవత్సరంలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులంతా ఆదివారం కలుసుకున్నారు. ఇందుకు బొండపల్లి పోలీస్టేషన్ ఎదురుగా గల వనమిత్ర గార్డెన్స్ వేదికగా చేసుకున్నారు. వీళ్లంగా ఒకరిని చూసుకుని ఒకరు మురిసిపోయారు. తమ కాలేజి రోజులను, పాతజ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఆనంద భరితులయ్యారు. ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, అలింగనం చేసుకున్నారు. తమ ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ పేరిట వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేశారు. వాట్సాప్ గ్రూపు ద్వారా గత కొన్ని నెలల నుంచి ఒక్కొక్కరి పోన్ నెంబర్లను సేకరిస్తూ ఆదివారం పిక్నిక్ ఏర్పాటు చేసుకుని అందరూ ఒకచోట కలుసుకున్నారు. త్వరలో గోల్డెన్ జూబ్లి పేరిట గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1972-2922 బ్యాచ్ అందరిని కలుపుకుని, ఓ బారీ కార్యక్రమం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఈ కార్యక్రమం వ్యూహకర్త వెలుతురుపల్లి జోగారావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాంది పలికిన జోగారావును ఈ సందర్భంగా స్నేహితులందరూ సన్మానించారు.

## రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి

రామభద్రపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



రామభద్రపురం ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్.ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. మంల కేంద్రంలో బైపాస్‌రోడ్డు శివారులో ఆదివారం సాయంత్రం వాహనాలు తనిఖీ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వాహన సోదాలకు సలహాలు సూచనలు అందించారు. కారులో వెళుతున్న వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవింకి వాహనం నడుపరాదని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలకు వెనుకాడమని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలు పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులపై ఎటువంటి లైంగిక వేదింపులకు పాల్పఊడిన కఠినమైన చర్యలు తసీఉకుంటామని ఆయన హెచ్చరించారు.

## సాయి గౌతమికి నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు

గజపతినగరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోనపి మధుపాడ గ్రామంలో గల సాయి గౌతమి స్కూల్‌కి అరుదైన గౌరవం దక్కింది. ఈ స్కూల్‌కి నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఎస్.సన్యాసినాయుడు, ఆదివారం విలేకర్లకు తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్‌లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నట్లు వెల్లడించారు. ప్రతి యేటా హైదరాబాద్‌లోని ఈటిటెక్ సంస్థ విద్యారంగలో ఉత్తమ ప్రతిభ, పలితాలు సాధించిన విద్యా సంస్థలను ఈ అవార్డుకు ఎంపిక చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి నేషనల్ ఎక్స్‌లెన్స్ ఎడ్యుకేషన్ అవార్డుకు తమ స్కూల్స్ ఎంపిక చేసిందని అన్నారు. అవార్డు ఎమ్మెల్సీ రామచంద్రరెడ్డి, ఈటిటెక్ సంస్థ ప్రతినిధులు చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.

# రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశాలు

## రైల్వే పెండింగ్ పనులపై వాల్తేర్ డివిజనల్ అధికారుల తో సమీక్ష సంక్రాంతికి శ్రీకాకుళం నుంచి ప్రత్యేక రైళ్లు నడపాలని సూచన



శ్రీకాకుళం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

జిల్లా సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే రైల్వే పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. వివిధ స్టేషన్లలో అభివృద్ధి పనులతో పాటు కొత్త రైళ్లను కేటాయింపు చేయాలని సూచించారు. వాల్తేర్ ఏడీఆర్ఎం మనోజ్ సాహు. అధ్యక్షతన, సీనియర్ డీఈఎన్ వెంకటరమణ పర్యవేక్షణలో ఆదివారం జరిగిన డివిజనల్ రైల్వే సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమృత్ భారత్ పథకంలో ఎంపికైన శ్రీకాకుళం రోడ్డు, పలాస, ఇచ్ఛాపురం, నౌపడ స్టేషన్లలో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ లో జిల్లా ప్రత్యేకతను తెలియజేసేలా అరసవల్లి సూర్య దేవాలయం ఆకృతి నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఇక్కడ 4 ఫ్లాట్ ఫాంలు మాత్రమే ఉండగా.. దీనిని 6 ఫ్లాట్ ఫాంలకు విస్తరించడంతో పాటు 2 వైపుల నుంచి రాకపోకలు సాగించేలా విస్తరణ పనులు చేపట్టాలన్నారు. ఉర్లాం స్టేషన్ అభివృద్ధి, కామేశ్వరిపేటలో పాసింజర్ హాల్టు కల్పించడంతో పాటు మెమూ రైళ్లను నిలుపుదల పునరుద్ధరించాలని పేర్కొన్నారు. కోటబొమ్మాళి, పూండిలో భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నౌపడ గుణుపూర్ విస్తరణ.. జిల్లాలోని నౌపడ నుంచి ఒడిశా లోని గుణుపూర్ మధ్య ఉన్న సింగిల్ లైన్ లో మరిన్ని రైళ్లు రాకపోకలు చేసేలా తెంబూరు, కాశీనగర్ లో క్రాసింగ్ సౌకర్యం కల్పించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు. అలాగే టెక్కలి, పాతపట్నం స్టేషన్ల ను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నౌపడలో కొత్త ఎఫ్ఓబీ, ప్రయాణికుల వెయిటింగ్ షెడ్డు, పూండిలో ఎఫ్ఓబీ, హరిశ్చంద్రపురంలో ప్రయాణికుల భవనం, కొత్త రోడ్డు.. రౌతుపురంలో ఫ్లాట్ ఫాం పనులు పూర్తి చేయడంతో పాటు వేగవంతంగా ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. దూసిలో గాంధీ స్మారకం.. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వేలాది మంది వలస కార్మికులు సంక్రాంతికి స్వస్థలాలకు చేరుకుంటారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. రద్దీకి అనుగుణంగా జనవరి 10, 11, 12 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి, 17, 18, 19 తేదీల్లో శ్రీకాకుళం నుంచి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరారు. అలాగే దేశ స్వాతంత్ర్య పోరాటం, చారిత్రక నేపథ్యం ఉన్న దూసి రైల్వే స్టేషన్ కు జాతిపిత మహాత్మాగాంధీ వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో గాంధీ స్మారక భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన వాల్తేర్ డివిజనల్ అధికారులు.. ప్రతిపాదనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలియజేశారు.

# అక్రమ మద్యం నిల్వలపై ఆకస్మిక దాడులు

శ్రీకాకుళం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



జె.ఆర్.పురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పైడి భీమవరం గ్రామంలో ఎస్సై చిరంజీవికి అందిన ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బంది కలిసి అక్రమ మద్యం నిల్వలపై దాడులు నిర్వహించి, ఎటువంటి అనుమతులు లేకుండా విక్రయాలు జరిపేందుకు అక్రమంగా నిల్వ ఉంచిన 174 (180 ఎంఎల్) మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, మద్యం అక్రమంగా కలిగి ఉన్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం అక్రమ రవాణా చేయడం మరియు విక్రయాలు జరపడం నేరమని, అట్టి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జె.ఆర్.పురం పోలీసులు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మద్యం అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

# జనసైనికులకు అండగా ఉంటాం : మంత్రి నాదెండ్ల మనోహర్



ఆముదాలవలస, డిసెంబర్ 8 ప్రభాతవార్త

జన సైనికులకు, పార్టీ నిరంతరం అండగా ఉంటుందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయనగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆముదాలవలస నియోజకవర్గం జన సైనికుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బూర్జ మండలం హస్సమయ్యపేట గ్రామానికి చెందిన దుద్ది రాజు అనే జనసైనికుడు చనిపోయారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశం ప్రకారం జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ మరియు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆముదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు సమక్షంలో రాజు కుటుంబానికి పరామర్శించి వారికి 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీమోహన్, ప్రోగ్రాం కమిటీ మెంబర్ గార బాబూరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి సుశీల, నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒరియా మీడియం విద్యకు ప్రాధాన్యత కల్పిస్తాం


## ఒరిస్సా అసెంబ్లీ స్పీకర్ సురమా పాడి

కంచిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో గల ఒడియా మాధ్యమానికి ప్రాధాన్యత కల్పిస్తామని ఒరిస్సా అసెంబ్లీ స్పీకర్ సురమా పాడి అన్నారు. ఆదివారం కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ మండల ఆధ్వర్యంలో జరిగిన 10వ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తరాంధ్రలో గల మూడు జిల్లాల్లో చదువుకుంటున్న ఒరియా మాధ్యమ విద్యను ప్రోత్సాహకాలు కల్పిస్తామని, ఆంధ్ర రాష్ట్రంలో నివసిస్తున్న ఒరిస్సా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో చదువుకుంటున్న ఒరియా విద్యార్థులు సమస్యలన్నీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టిలో పెడతామని ఒరియా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆంధ్రలో నివసిస్తున్న ఒరిస్సా వారికి ఆంధ్ర విద్యార్థుల వలె అన్ని సౌకర్యాలు కలగజేస్తామని అన్నారు. కార్యక్రమంలో కామర్స్ (ట్రాన్స్‌పోర్ట్ స్టీల్స్) మరియు మైన్స్ మంత్రి విభూతి భూషణ్ జెన్నా, ఎమ్మెల్యే నర్సు రామారావు, డీఈఓ తిరుమల చైతన్య, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, ఆహ్వాన సభ్యులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



కంచిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలో 4 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 120 మీటర్ల సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌చార్జ్ జీరు లోకనాథం, మండల మహిళా అధ్యక్షురాలు బుడ్డెపు భావేవి, గ్రామపెద్దలు, బుడ్డెపు కామేశ్వర్రెడ్డి, రంగాల రాజు, గుజ్జు మోహనరావు, బుడ్డెపు కృష్ణమూర్తి, యువనేత రంగా మోహన్, మహిళలు పాల్గొన్నారు.



కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలో రూ.4లక్షల ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 120 మీటర్లు సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. హరిబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

# సోంపేట రైల్వేస్టేషన్‌లో డిజిటల్ కోచ్ బోర్డు పనులు ప్రారంభం



కవిటి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సోంపేట రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ డిజిటల్ కోచ్ బోర్డులు ఏర్పాటు లారెన్స్ ఇంజనీరింగ్ సంస్థ వారిచే ప్రారంభమయ్యాయి. ఈ కోచ్ బోర్డులు మంజూరుకు ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌ల కృషి మేరకు జరిగింది. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులను శ్రీనివాస రౌళో, జెఆర్‌యుసిసి మెంబర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ సభ్యులు లోళ్ల సూర్యనారాయణ, సాహుకారి తిరుపతి, పూనా రవికుమార్, సైషన్ మాస్టర్ బెహరా పాల్గొన్నారు.

# నగిరిపెంటలో తొలగిన తాగునీటి కష్టాలు

సంతబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని నగిరి పెంట గ్రామంలో ఎట్టకేలకు తాగునీటి కష్టాలు తొలగిపోయాయి. గత కొంత కాలంగా బోరుబావి పాడై తాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. గ్రామస్తులు అభ్యర్థన మేరకు ఇటీవల నూతన బోరుబావిని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తవ్వించారు. అలాగే మోటార్ సర్పంచ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు ఆదివారం కళింగపట్నం అప్పారావు మోటార్ స్విచ్ వేసి బోరుబావి ప్రారంభించారు. దీంతో గ్రామంలో త్రాగునీటి కష్టాలు తీరడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు కోరారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై దాడులకు నిరసనగా రక్షణ కోరుతూ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం నుంచి గోర్జివీధి, రథంవీధి, పంజావీధి, హాస్పిటల్ రోడ్డు, మెయిన్‌రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో మానవహారం నిర్వహించి శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. అయ్యప్పస్వామి, ఆంజనేయస్వామి మాలాధారణ భక్తులు పాల్గొన్నారు. అనంతరం టౌన్ ఎస్సై చిన్నంనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాక తులసీదాస్, సదాశివుని శ్రీను, రాంప్రసాద్, గౌరీ, లోకేష్, మోహన్, అప్పారావు, దుర్యోధన, సత్యం, కాద వెంకటరమణ పాల్గొన్నారు.

# నల్లబజారుకు సబ్సిడీ కందిపప్పు

## చోద్యం చూస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

సీతంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

తెల్ల రేషన్‌కార్డుదారులకు అందజేయవల్సిన సబ్సిడీ కందిపప్పు నల్లబజారుకు తరలిపోతుంది. వీటిని నివారించవల్సిన సివిల్ సప్లయ్ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో 16వేలు తెల్ల రేషన్‌కార్డులు కలిగి ఉన్నారు. వీరికి ప్రతి నెల ఉచిత బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు 67 రూపాయలకు సబ్సిడీపై అందజేస్తున్నారు. బయట మార్కెట్‌లో కిలో కందిపప్పు నూట యాభై రూపాయలు వరకు ధర పలుకుతుంది. సబ్సిడీ కందిపప్పును మారుమూల ప్రాంతాలకు చెందిన తెల్ల రేషన్‌కార్డుదారులకు అమ్మకాలు చేపట్టకుండా వీటిని మైదాన వ్యాపారులకు కిలో 110 రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారనే బహిరంగ ఆరోపణల వ్యక్తమవుతున్నాయి. కందిపప్పు ప్రతి నెల తెల్ల రేషన్‌కార్డుదారులకు అందుతుందా లేదా అనే దానిపై గ్రామాల్లో బహిరంగ విచారణ చేస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని పలువురు కోరుతున్నారు. మరోప్రక్క ఉచిత బియ్యం కూడా పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతుందని గ్రామాల్లో వ్యాపారులు సేకరించి ఈ బియ్యాన్ని మైదాన వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒడిశా ప్రాంత వ్యాపారులకు బియ్యం పెద్ద మొత్తంలో అమ్మకాలు జరుగుతున్నాయని గతంలో ఉచిత బియ్యం పెద్ద ఎత్తున విజిలెన్స్, పోలీస్ అధికారులకు పట్టుబడి కేసులు నమోదు చేసినప్పటికీ వ్యాపారులను నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. దీనిపై విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సబ్సిడీ కందిపప్పు, బియ్యం రవాణాను నియంత్రించవల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై సివిల్ సప్లయ్ డిటి మధుసూదనరావు వద్ద వివరణ కోరగా గత నెల కందిపప్పు ఇండెంట్ ప్రాప్తికి పూర్తిస్థాయిలో వచ్చిందని ఈ నెల 60శాతం మాత్రమే కందిపప్పు వచ్చిందని ఆయన తెలిపారు. కందిపప్పు నల్ల బజార్‌కు తరలిపోతున్న విషయం తన దృష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# శిథిలావస్థకు చేరిన సీతంపేట తహశీల్దార్ కార్యాలయం



సీతంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సీతంపేట తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో అనునిత్యం తహశీల్దార్ కార్యాలయానికి వివిధ రెవెన్యూ పనుల మీద వస్తున్న వారు భయాందోళన చెందుతున్నారు. ఏ క్షణం భవనం కూలిపోతుందనే భయంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటు విధులు నిర్వహిస్తున్నారు. కనీసం రికార్డులు భద్రపర్చుకోలేని పరిస్థితి నెలకొంది. వీడియో కాన్ఫరెన్స్‌లు తహశీల్దార్ కార్యాలయం నుంచే నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో భవనం పూర్తిగా శిథిలమైపోవడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ సకాలంలో అవసరమైన అంచనాలు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఇవ్వకపోవడం భవనానికి అవసరమైన స్థలాన్ని కల్పించకపోవడం వలన ఈ నిధులు అప్పట్లో రద్దయ్యాయి. తహశీల్దార్ కార్యాలయానికి కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

# భగవద్గీత, స్పెల్ బి పోటీల్లో ప్రతిభ చూపిన యూనివర్శల్ పాఠశాల విద్యార్థులు



మెళియాపుట్టి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

భగవద్గీత మరియు స్పెషల్ బి పోటీల్లో చాపర యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు వేద ఇంటర్నేషనల్ ఏ వన్ అకాడమీ శ్రీకాకుళం వారు కొత్తూరులోని మహర్షి స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ బహు మతులు గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి భగవద్గీతలో సీనియర్ లెవల్‌లో కొల్లి దేవి, స్మిత మొదటి బహుమతి, జూనియర్ లెవల్‌లో టంకాల రమ్య మొదటి బహుమతి, ఆర్.వైష్ణవి స్పెషల్ బి కాంపిటేషన్‌లో జూనియర్ లెవెల్‌లో గేదెల ఉదయ్‌సాయి శంకర్ తృతీయ బహుమతి గెలుచుకున్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి శ్రీనివాస్

## నెల్లిమర్లలో అన్న క్యాంటీన్‌కు ప్రారంభోత్సవం

నెల్లిమర్ల,డిసెంబరు 8 ప్రభాతవార్త :



పేదల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. నెల్లిమర్లలో 26 లక్షల రూపాయిలతో నిర్మించిన అన్న క్యాంటీన్‌ను ఆయన ఆదివారం ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజులతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పలువురికి అల్పాహారాన్ని తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల్లో పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 300 అన్న క్యాంటీన్‌లను ప్రారంభించామని అన్నారు. ఇంకా అవసరమైతే మరిన్ని ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. నిత్యం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, నగరాలకు వచ్చే పేదలు, బడుగు, బలహీన వర్గాల వారికి తక్కువ ధరకే ఆహారాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విదేశీయులు సైతం ప్రశంసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించేందుకు దాతలు సైతం ముందుకు వస్తున్నారని అన్నారు. క్యాంటీన్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ పేదలకు, కూలీలకు అన్నా క్యాంటీన్‌లకు వరం అని అన్నారు. క్యాంటీన్‌లు దేవాలయం వంటి వని పేర్కొన్నారు. మంచి కార్యక్రమానికి తమ కూటిమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అవినీతి లేకుండా ఈ క్యాంటీన్లను నడిపే సంస్థలని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సు, ఆరికాభివృద్ధి తమ లక్ష్యమని అన్నారు. ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ పట్టణాల్లో పేదలు, కూలీలు ఆకలితో బాధపడకూడదన్న లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్‌లకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ క్యాంటీన్ ల ద్వారా రోజు లక్షలాదిమంది పేదలు తక్కువ ధరకే మంచి ఆహారం పొందుతున్నారని అన్నారు. బంగార్రాజుతో పాటు టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కూటమి పార్టీల నాయకులు చనమల్లు వెంకటరమణ, కడగల ఆనంద్‌కుమార్, మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మినాయుడు, కంది చంద్రశేఖర్, లెంక అప్పలనాయుడు, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ఆల్తి శ్రీనివాసరావు, పతివాడ అప్పలనారాయణ, ఎం.ఎం.నాయుడు, వైస్ చైర్మన్ సము ద్రపు రామారావు, కమీషనర్ కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాకుళం వార్త



# ప్రతి సెంటు భూమికి సాగునీరందిస్తా

## కూటమి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



బూర్జ మండలంలో ప్రతి సెంటు భూమికి సాగునీరందించి రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే తమ ధ్యేయమని ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆదివారం కొల్లివలసలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీ కూటమిగా నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా కూటమి ప్రభుత్వం ఐక్యత విడదీయలేరన్నారు. గత పాలనలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం అందించిన పేద ప్రజల బియ్యాన్ని కూడా దోచుకున్నారని, ప్రజలకు నరకాన్ని చూపించారని విమర్శించారు. ఇక్కడ కనీ వినీ ఎరుగని రీతిలో 36వేల మెజార్టీ అందించి నన్ను గెలిపించినందుకు మీ రుణం తీర్చుకుంటానన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా రైతు బాగుంటేనే అన్ని వర్గాల వారు బాగుంటారని అందుకే వంశధార, నాగావళి నదులు అనుసంధానం చేసి హైలెవల్ కేనాల్ త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. అలాగే అవసరం అయిన ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేసి పైపుల ద్వారా ప్రతి చెరువుని సాగు నీటితో స్టోర్ చేయిస్తాయని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో ఇంటింటా కొళాయిలు ఏర్పాటు చేసి నాగావళి నది నుంచి స్వచ్ఛమైన శుద్ధ జలాన్ని అందిస్తామన్నారు. కళింగపట్నం నుంచి శ్రీకాకుళం మీదుగా పార్వతీపురం వరకు ఆరు రోడ్ల వేయడంతో పాటు ప్రతి లింకు రోడ్లును డబుల్ రోడ్లుగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ముఖ్యంగా జెంకో వారి సారథ్యంలో 15వందల ఎకరాల్లో క్రెటికల్ టర్మల్ పవర్‌ప్లాంట్‌ను ఈ మండలంలో ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. ఈ పరిశ్రమ వస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు ఈ ప్రాంత రైతుల పొలాలకు రేట్లు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణంనాయుడు, జనసేన నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు, జయరాం, ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు వావిలాపల్లి రాంజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమంతు గోపి, మజ్జి శ్రీరాములునాయుడు, పీరుకట్ల సీతబాబు, శివ్వాల సూర్యనారాయణ, సుశీల, సైరిగాపు ఆనందరావు, బుడుమూరు సూర్యారావు, రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేజీబీవీలో పీటీఎం

జలుమూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పిటీఎంను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కేజీబీవీ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. విశ్రాంతి ఉపాధ్యాయులను కూడా సన్మానించారు. అంగరంగ వైభవంగా ఉపాధ్యాయినిలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు పాటలు పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం కూడా చేశారు.

# జనసేన బాధిత కుటుంబానికి రూ.5లక్షలు చెక్కు అందజేత



జలుమూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

జలుమూరు మండలంలోని ఎర్రన్నపేట గ్రామ జనసేన సైనికుడు, పార్టీ క్రియాశీలక సభ్యుడు బలగ గోవిందరావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. జనసేన పార్టీ తరపున పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ బాధితులు బలగ గోవిందరావు, నామిని బలగ అప్పమ్మకు ఐదు లక్షల చెక్కును అందజేశారు. నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బలగ ప్రవీణ్‌కుమార్ నరసన్నపేట నియోజకవర్గ వీర మహిళ లావేటి బుజ్జమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం

జలుమూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఉత్తమ విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ వాన గోపి, జెడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబులు తెలిపారు. ఈ మేరకు మండలంలోని శ్రీముఖలింగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.తిరుమలచైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీడీఓ అప్పలనాయుడు, స్పెషలాఫీసర్ అచ్యుతాపురం వైద్యాధికారి సుజాత మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు, నాణ్యమైన చదువుల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆయా పాఠశాలలో రంగవల్లుల ప్రదర్శన, విశ్రాంతి ఉపాధ్యాయులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని చోట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు తాడాట పోటీలు నిర్వహించగా, తల్లులకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఎమ్మార్వో జె.రామారావు, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, రవిప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జెడ్పీటీసీ ప్రతినిధి, టీడీపీ నాయకులు మెండ రాంబాబు, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్, మాజీ సర్పంచ్ తర్ర బలరాం, విద్యాకమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదే విధంగా లింగాలవలస జెడ్పీహెచ్ఎస్ స్కూల్, కెవీఎస్జీహెచ్ స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో మెగా పేటీఎం ఘనంగా నిర్వహించగా ప్రధానోపాధ్యాయులు ఉంగటి అప్పల సూర్యనారాయణ, ఇప్పిలి వేణుగోపాలరావు, గణేష్ పట్నాయక్, ఎ.యశోద, కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

# మాజీ సైనికుల యూనియన్ ఏర్పాటుపై భిన్నాభిప్రాయాలు



ఆముదాలవలస, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఆముదాలవలసలో ఒక స్థానిక కళ్యాణ మండపంలో ఆదివారం మాజీ సైనికులు కలుసు కున్నారు. ఇటీవల ఆముదాలవలస నియోజకవర్గ మాజీ సైనికుల ప్రెసిడెంట్ సూర అవతారం ఆరోగ్యం సహకరించడం లేదని తన బదులు ఇంకొక వ్యక్తిని ఆముదాలవలస ప్రెసిడెంట్‌గా నిర్ణయిద్దామని అలాగే వయస్సు పైబడిన వారిని కూడా మారుద్దామని పిలుపునిచ్చారు. కానీ ఆ సమావేశంలో ఆముదాలవలస మాజీ సైనిక సభ్యులు ఒక ఏడుగురితో ఎలా ప్రెసిడెంట్‌ని నిర్ణయించారు అనే అంశాన్ని ఎక్కువ మంది ఆముదాలవలస మాజీ సైనికులు లేవనెత్తారు. అంతే కాక ఆముదాలవలస యూనియన్‌లో మెంబర్ కాని వారు కొంత మంది వచ్చి ఇక్కడ ప్రభావితం చేశారని ఆరోపణలు కూడా చేశారు. ఏఏ పదవులు మార్చారో వాళ్ల ప్రెజెన్స్ లేకుండా ఎలా నామినేట్ చేశారని అందరూ ఈ నామినేషన్‌ను ఏకముఖంగా ఖండించారు. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మరల ఆముదాలవలస మాజీ సైనికుల యూనియన్ లెటర్ పాడ్‌లో నున్న ప్రతి ఒక్కరి అభిప్రాయం తీసకుని మరలా యూనియన్ సభ్యులు ఎవరు ఉంటారన్నది నిర్ణయం తీసుకుందామని జిల్లా మాజీ సర్వీస్‌మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం అధ్యక్షులు మరియు ఆముదాలవలస మాజీ సైనికుడు పూర్ణచంద్రరావు కటకం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బర్రి సంజీవరావు, తా ంద్ర జనార్ధనావు, బొడ్డేపల్లి శ్రీనివాస్, పప్పల రాజారావు, పైడి సూర్యారావు, పొన్నాడ శ్రీనివాస్, సనపల రాములు, జి.రాజారావు, జామి రమణయ్య, ఆముదాలవలస నలువైపులా నుంచి మాజీ సైనికులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I,ZAKIRA PARVEEN W/o PALLA SAI MURALI R/o at H.No-108 Byravani peta, Shirdi Sai Baba Temple, Murali Nagar, Srikakulam District, Andhra Pradesh, PIN - 532001. Have changed my name from ZAKIRA PARVEEN ( Old name ) to PALLA ZAKIRA PARVEEN ( New name) Shall henceforth be known as PALLA ZAKIRA PARVEEN for all Practical Purposes.

9 -12pg 9 cheli2.qxd:9 -12pg 9 cheli2.qxd 1/1/02 6:09 AM Page 1





## సమాన అవకాశాల కోసం..

విదేశాలకు వెళ్లి చదవాలి, మంచి ఉద్యోగం సాధించాలన్నది పూజ కల. తగ్గట్టుగానే కంప్యూటర్స్‌లో బ్యాచిలర్స్ పూర్తవగానే యూకేలో ఉద్యోగం చేస్తూ చదువుకునే అవకాశమొచ్చింది. ప్రోత్సహిస్తారనుకుంటే ఇంట్లోవాళ్లు అంత దూరం పంపమన్నారు. ఇక బంధువులైతే బాగా సంపాదిస్తే... నీకంటే ఎక్కువ డబ్బులొచ్చే వాడిని ఎక్కణ్నుంచి తేవాలి? అమ్మాయిలకు పెద్ద చదువులెందుకు అంటూ పోరు. ఈమెది పుణె, విదేశాలకు వెళ్లకపోయినా పట్టుపట్టి పీజీ చేసింది. ఆపై బహుళజాతి సంస్థలో ఉద్యోగాన్ని ప్రారంభించింది. అక్కడ మహిళా మేనేజర్ పనిలోనే కాదు పదోన్నతి విషయంలోనూ ఎన్నో ఇబ్బందులు పడటం గమనించింది **పూజ**. కారణం ఆమెకు పిల్లలు ఉండటమే! ప్రెగ్నెన్సీలో సెలవులు, పిల్లలు వెళ్లడంతోపాటు ఆన్‌సైట్ ఉద్యోగాలకు అనుమతించేవారు. ఎంత పనిచేసినా పదోన్నతుల విషయంలో పక్కన పెట్టేవారు. దీనితో ఆవిడ ఒత్తిడికి కావలసినవారు. పూర్వ కాలంలో ఇలాంటి ఎన్నో సంఘటనలు చూసిన పూజకు పరిష్కారం కనిపెట్టాలి అనిపించింది. ఇబ్బందులు వారికి తెలిపాయి. ఆ విషయంలో వారికి కాస్త అనుకూల వాతావరణం కల్పిస్తే వాళ్లూ దూసుకెళతాదనిపించి 2020లో సేవర్స్ ఇన్ ప్రారంభించారు.ఒక ఉద్యోగానికి సమాన అర్హతలున్న ఇద్దరు మగవారు, ఒక మహిళ దరఖాస్తు చేసుకుంటే తొలి ప్రాధాన్యత మగవారికే వాళ్లిద్దరూ విఫలమైతేనే మహిళలకు అవకాశమిస్తారు. విరామం తీసుకున్న వారికి కొన్నిసార్లు అవకాశం ఉండదు. మేం వాళ్ల పేరు, అర్హతల వివరాలు సీవీలనే సంస్థలకు సంపుటం అలా సమాన అవకాశాలు దక్కేలా చేస్తున్నాం. పెళ్లి, పిల్లలు, స్థలమార్పిడి... మహిళలను ఉద్యోగాలకు దూరం చేస్తున్న ప్రధాన కారణాలివి. మూడు, ఆపై సంవత్సరాల అనుభవం ఉన్నవారు తిరిగి కెరియర్‌లో కొనసాగాలని అనుకున్నాం. ముందుగా మహిళతో మాట్లాడే వాళ్ల అవసరాలను కనుక్కుంటాం. తరువాత ఇంటి నుంచే పని, పార్టం. రాత్రుళ్ల షిఫ్ట్ లేకపోవడం... ఇలా వాళ్ల అవసరాలకు తగ్గ సంస్థలేవో గుర్తించి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాంఖి అంటోన్న పూజ డెల్, టెక్ మహీంద్రా, టీఎస్ఎస్ వంటి 150 సంస్థలతో కలిసి పనిచేస్తోంది. అవకాశాలే కాదు సమాన వేతనాలు, వారి ఆరోగ్యం, పిల్లలకు డేకేర్ అవకాశాలు వంటి వాటికోసమూ సంస్థలను ఒప్పిస్తోంది. వేలమందికి అవకాశాలు కల్పించిన ఆమె కల టెక్ రంగంలో మహిళ ప్రాధాన్యం పెంచాలనే అట! కల టెక్ రంగంలో మహిళ ప్రాధాన్యతను పెంచడానికి ఆట

## వ్యవసాయంలో ఆమె ఓ స్ఫూర్తి



**ఆ అమ్మాయి కాలేజీలో ప్లేస్మెంట్ సెల్‌కి ప్రెసిడెంట్ సంస్థల ప్రతినిధులతో చకచకా మాట్లాడుతుంది. తోటివారందరికీ ప్రాంగణ నియామకాల్లో కొలువు వచ్చేలా చూస్తుంది. అలాంటమ్మాయికి జాబ్ ఆఫర్లకు కొదవేముంది? అందుకే అందరి ఆసక్తి తనే సంస్థను ఎంచుకుంటుందా అని! కానీ అనుష్క వైశ్వాల్ మాత్రం వ్యవసాయంలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచింది.**

జెన్స్ టీషర్టుతో పొలంలోకి దిగింది అనుష్క 'మోడరన్ దుస్తుల్లో... అదీ వ్యవసాయం ఫ్యాషన్ షో అనుకుంటోందా ఏంటి!' ఆమెను చూశాక పర్క పొలాల్లోని వారంతా అన్న మాటలే ఇవి. కానీ, ఆ అమ్మాయి అవేమీ పట్టించుకోలేదు. అనుష్కది పుని ఢిల్లీలో ఏకనామిక్స్‌లో డిగ్రీ పూర్తి చేసింది. తోటివారంతా ఇంటర్వ్యూలకు సిద్ధమవుతోంటే అనుష్క, మాత్రం ఆలోచనలో పడింది. అనలే చురుకైన అమ్మాయి, పైగా ప్లేస్మెంట్ సెల్ ప్రెసిడెంట్. మంచి ప్యాకేజ్ ఖాయం అనుకున్నారంతా. తగ్గట్టుగానే మంచి ఆఫర్లూ వచ్చాయి. కానీ అది తిరస్కరించింది. తన లక్ష్యం ఉద్యోగం కాదు మరి! గ్రామస్థాయిలో ప్రభావం చూపేలా ఏదైనా చేయాలన్నది తన లక్ష్యం. అదేమిటా అని ఆలోచిస్తూ ఇంటికి చేరింది. ఖాళీ సమయంలో సరదాగా టెర్రస్ పై మొక్కలు పెంచడం మొదలు పెట్టింది. ఆపై కొన్ని కూరగాయలు తను పెంచిన మొక్కలు పూస్తూ, కాయలు కాస్తుంటే చాలా ఆనందమేసింది. అప్పుడు వ్యవసాయాన్నే కెరియర్గా మార్చుకోవాలి అనుకుంది. అది చూసి స్నేహితులు అనుప్పు... వ్యవసాయమా అని ఆశ్చర్యపోయారు. కష్టమని సలహా ఇచ్చారు. తను మాత్రం నోయిడాలో హార్టీకల్చర్ కోర్సుల్లో చేరింది. అక్కడామెను పాలీహౌజ్ ఫార్మింగ్ ఆకట్టుకుంది దానిపై రిసెర్చ్ చేసి,పుణె తిరిగొచ్చింది. ఆరు ఎకరాల్లో సాగు మొదలుపెట్టింది. నీడపట్టిన మొక్కల పెంపకం, బెలెపెప్పర్ వంటి కూరగాయల సాగు చేయడం చూసి అంతా ఖిఈ అమ్మాయి చేయలేదు. నష్టం కాయం" అనుకున్నారు. కానీ తొలి ఏడాదే



బాబాలు అందుకు అనుష్క పండించడమే కాదు... వాటిని వేదికలు, సూపర్ మార్కెట్లతో ఒప్పందం చేసుకుని అమ్మకాలు చేసింది. వ్యవసాయ నేపథ్యం లేని అమ్మాయి విజయం సాధించ డం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. తొలికీ సాధించిన విజయంతో చెట్యూస్, బార్ బాయ్ జు, కేర్, పారే, రెడ్ క్యాబేజ్ మంటివెన్నో ప్రయత్నించింది. సొంతంగా నచ్చుడాన్ని ప్రారంభించింది. తన కూరగాయలు ఢిల్లీ, వారణాసి వంటి నగరాలకూ వెళుతున్నాయి. టర్నోవర్ రూ. కోటికి పైమాటే 30 మంది మహిళలకి ఉపావరి అంటోంది. రైతులకూ మార్గనిర్దేశం చేస్తోంది. 20 ఏళ్లమ్మాయి వ్యవసాయమ నగానే చేయలేదు అనుకున్నానుతా కానీ నాపై నాకు నమ్మకం ఉంది. కుటుంబ ప్రోత్సాహమూ తోడైంది. నేర్చుకోవడం ఒకెత్తు. తీరా చేయడానికి వచ్చేసరికి సవాళ్లు ఎదురవుతాయి. వాటిని తట్టుకోవడం మరొత్తనేనని ముంచే అన్నింటికి సిద్ధమయ్యే అవకాశం ఉంది కాబట్టి విజయవంతమయ్యా, ఆసక్తి ఉంటే గృహిణులూ దీన్ని సాధించొచ్చు అంటోన్న అనుష్క కథ స్ఫూర్తిదాయకమే కదూ!

## ఆరోగ్యానికి ఓ కౌగిలింత



**బిడ్డను తొలిసారి కౌగిలించుకున్న అనుభవం** ఎప్పటికీ మధుర జ్ఞాపకమే, ఆ సంతోషం, ప్రేమ మాటల్లో వర్ణించలేం. కానీ, పెద్దయ్యే కొద్దీ వారిని దగ్గరకు తీసుకోవడం తగ్గిపోతుంది. పిల్లలకు కడుపునిండా ఆహారాన్ని పెడితే సరిపోదు... శారీరక స్పర్శ కూడా అందించాలి అంటున్నాయి. పలు తాజా అధ్యయనాలు. ముఖ్యంగా చిన్నారుల్లో బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సెన్సరీ స్టిమ్యులేషన్ అవసరం. తగిన స్పర్శ అందకపోతే... మెదడు పనితీరు మందగిస్తుంది. ఓ పరిశోధనలో కనీసం ఇరవై నిమిషాలైనా పసిపిల్లల్ని హత్తుకొని ఉండాలంటోంది. ఇలా చేస్తే ఆరోగ్యంగా ఉంటారట. ప్రేమగా ఆలింగనం చేసుకుంటే.. చిన్నారుల్లో ఆక్సిటోసిన్ విడుదలకు సాయపడుతుంది. ఇది శారరక, మానసిక అభి వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. భావోద్వేగాల నియంత్రణ సాధ్యమవు తుంది. వ్యాధినిరోధకశక్తి పెరిగి తరచూ అనారోగ్యాలపాలవకుండా ఉంటాడు, ఒత్తిడీ ఉపమనిపోతుంది. మానసికంగా దృఢంగా మారతారు. నిజానికి ఎదిగే పిల్లలు ఓ పట్టాన మాట వినరు. వాళ్లు మీ మాట వినేలా చేయాలంటే... మీ బిడ్డలపై మీకున్న నమ్మకాన్నీ, ప్రేమనూ కౌగిలి రూపంలో తెలియజేయండి. దిగులుగా ఉన్నా, ఇతరులతో కలవకుండా ఒంటరిగా ఉంటోన్న చిన్నారులకు హగ్ థెరపీ భలేగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా వారిలో ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు... ఇద్దరి మధ్య భావోద్వేగ బంధాన్ని ఏర్పరుస్తుంది.

## వ్యాయామం చేసే సమయం లేదా !

మారిన జీవనశైలి చదువుకున్నవారు పెరగడానికి కారణం ఏదైనా ఉద్యోగాలు వీరినే. ఈ ఒత్తిడినేఒత్తిడికి గురవ్వడం అధికం చేయడం వల్ల అనారోగ్యాలు స్థిరంగా చక్యము అవుతున్నాయి. మరి వీటి నుంచి తలంటే తప్పక వేయాలి



**డెస్క్‌స్ట్రెచ్:** తీసుకున్నా ఆహారానికి తగిన శ్రమ చేయలేకపోవడమే కారు ఎక్కువ సమయం కూర్చుని ఉంచటం కూడా కారణమే అందుకే గంటకోసారి కుర్చీలోనే స్ట్రెచ్లు చేయండి. నిటారుగా తల వేలకు అన్చిన పాతాలయ తాకం లేదా చేతయిలీ వెనక్కి సాగడం, లేని పెరిగిన ఖర్చులు, మునివేళ్లపై కాసేపు నిలబడటం వంటివన్నీ మీ శరీరాన్ని ఆహ్లాదకరంగా ఉండేవే.

**కుర్చీ స్క్వాటీలు...** మొదట కాళ్లను ఎదంగా ఉంచి నిలబడండి. ఆపై చేతుల్ని ముందుకు చారి. ఉంచు. ఇప్పుడు కుర్చీలో కూర్చొని లేస్తూ కనీసం పదిసార్లయినా చేయండి. అదనపు కొవ్వులను కరిగిస్తుంది.

**మెట్లు ఎక్కాల్సిందే.** ఉదయాన్నే ఆఫీసుకి వచ్చే హడావుడి సాయంత్రం వెళ్లే తొందరలో లిఫ్ట్‌నే వాడుతుంటాం. కానీ ఏ మాత్రం అవకాశమున్నా కనీసం ఒక్కసారైనా మూడంత స్థులైనా మెట్లు ఎక్కింది. ఈ అలవాటు మీ కండరాలను పెంచుతుంది. గుండెని ఆరోగ్యంగా ఉంచుతుంది.

**బంచ్ బ్రేక్ వర్కవుట్లు :** లంచ్ సమయంలో సీటులోనే తినే అలవాటు చాలామందిది. ఆ తరువాత అక్కడే ఉంటారు. మీరలా చేయొద్దు. కాస్త దూరంలో ఉన్నా... లటికీ వెళ్లండి. తినకముందూ, నడవడం వల్ల కావలసిన ఆహారం త్వరగా తినగలరు.

**గంటకోసారి లేవాలి...**పనిలోనుంచి కనీసం గంటకోసారైనా లేవాల్సిందే. లేచినప్పుడు ఓ కాలుని నెమ్మదిగా పైకి లేపి పట్టుకోండి. రెండో కాలుమీద అలా కనీసం ఒకటి రెండు నిమిషాలైనా నిలబడండి. తరవాత అలానే మరో కాలుతో చేయండి. ఇది నిలబడే సామర్థ్యాన్ని పెంచడమే కాదు కండరాల కదలికకూ మంచిది. గోడకు జారబడి.. కింద కూర్చుని లేవండి.

## చెలి చిట్కా

□ చింత గింజలను తేనెతో గంధము తీసి పచ్చకూర్పరమును చేర్చి కంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును.

□ ఎలుక కాటుకు పత్తిఆకును పరగడుపున కోసి నూరి ఇవ్వవలయును.

ఉప్పుతో కాచిన కాళ్ళతీతలు పోవును మజ్జిగలో సుద్ధ (సున్నము) కలిపి రాసిన కాలినపుండ్లు మానును.

## బ్యాగులపై త్రీడీ కళ











ఉన్ని దారాలను చకచకా అల్లేస్తూ.. దుస్తుల నుంచి వాడుకునే వస్తువుల వరకూ అన్నిరకాలనూ తయారు చేస్తుంటారు క్రోషె ఆర్టిస్టులు. ఆ జాబితాలో బ్యాగులూ ఉండటం కొత్తేమీ కాదు కానీ.. వాటిపైన ప్రకృతి సౌందర్యం, ఔరా అనిపించే కోటలూ, అందమైన యువతుల బొమ్మలూ ఛేరి త్రీడీ లుక్‌లో మాయ చేయడమే నయా థీమ్ మరి. అందుకే ఆధునిక క్రోషె కళాకారులు రంగురంగుల ఉన్నిదారాలతో ఇదిగో ఇలా వర్ణరంజితమైన చిత్రాలను బ్యాగులపైన అల్లేసి ఆశ్చర్యపరుస్తున్నారు. అరె, భలే అల్లారే అంటూ కళాభిమానుల నుంచి ప్రశంసలూ అందుకుంటున్నారు. కట్‌చేస్తే.. బాల్కనీలో నిల్చున్న వాలుజడ వయ్యారీ..మొక్కలకు నీరు పోస్తున్న సొగను.. ఉయ్యాల ఊగుతూ ఆనందిస్తున్న చిన్నారులూ.. బుజ్జి బుజ్జి తాబేళ్లతో కాలక్షేపం చేస్తున్న బామ్మగారూ.. పూదోటలో విహరిస్తుననన రంగురంగుల సీతాకోకచిలుకలూ.. బుజ్జిపిట్టలూ.. ఇలా ఒకటేమిటి, తమ ఊహాశక్తికి పదునుపెట్టి క్రోషె అల్లికలో ఎన్నెన్నో చిత్రాలను చూపిస్తూ కనికట్టు చేస్తున్నారు. కళాఖండాలుగా కనిపిస్తున్న ఈ బ్యాగుల్ని చూసి ఎవరు మాత్రం ఫిదా కాకుండా ఉంటారు చెప్పండీ!











## గోవిందుణ్ణి భజించు!

ఆధ్యాత్మికం



**ఆదిశంకరాచార్యుల వారిని సాక్షాత్తు పరమేశ్వరుడే అంటారు.** భజగోవిందంలో అద్భుత తాత్విక సూత్రాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారాయన. ఆ శ్లోకాల్లో కొన్ని ముఖ్యాంశాలను గుర్తుచేసుకుందాం..

అవసాన కాలంలో నీ వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షించలేవని గ్రహించి, గోవిందుణ్ణి భజించు మూర్ఖుడా! అంటూ ఒక వ్యాకరణ పండితుడికి శంకరులు చేసిన హితోపదేశం అమూల్యమైంది. దేహంలో ఊపిరి ఉన్నంత వరకు నీ యోగక్షేమాలు తెలుసుకుంటారు. తర్వాత చెంతకు చేరారు. సంపాదించే శక్తి ఉన్నంతవరకూ అంతా బాగానే చూస్తారు. తర్వాత ఆ గౌరవం ఉండదు. కనుక ధనంపై ఆశ వదిలేసి సదాలోచనలకు చోటివ్వు ఇంకా డబ్బు కావాలంటూ అత్యాశపడకు. ధనం గొప్పదని ఎన్నడూ తలవకు. దానివల్ల ఏ మాత్రమూ సుఖం ఉండదు. ధనికులకు కన్న కొడుకును చూసినా భయంగానే ఉంటుంది. మనసులోని మాలిన్యాలను తొలగించే గోవిందుణ్ణి భజించు శరీరాన్ని చూసుకుని మోహానికి లోనవకు. అది కేవలం నెత్తుటితో నిండిన మాంసపుముద్ద. జనమంతా రోగపీడితులై, దేహాభిమానం విడిచిపెట్టకుండా దుఃఖంలో పడి కొట్టుకుపోతున్నారే కానీ సుఖపడేవారు ఎవరూ లేరు. వయసు పెరిగే కొద్దీ బంధాలు పెరుగుతాయి. రాత్రి, పగలు, శిశిరం, వసంతం.. ఒకదాని వెంట ఒకటిగా కాలచక్రం పరిభ్రమిస్తూనే ఉంటుంది. ఆశ అనే పెనుగాలి నిన్ను సంసారబంధంలోకి ఈడ్చుకెళ్తుంది. కర్మలు, బంధాల నుంచి విముక్తం అయ్యేందుకు గోవిందుని భజించు అంటూ ఆశామోహాలను వివరించారు. బాల్యంలో ఆటలు, యవ్వనంలో శ్రీవ్యామోహం, వృద్ధాప్యంలో వ్యాకులం ఇలా ప్రతి దశలోనూ లౌకిక విషయాలే తప్ప పరమాత్మునిపై ఆసక్తి ఉండదు. బ్రహ్మ జ్ఞానం కలిగించే గోవిందుని స్మరించు అంటూ మాయాప్రపంచం గురించి తెలియజేసారు.

## చలికాలంలో చుండ్రా..



టీట్రీ ఆయిల్‌లో యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలెక్కువ ఇవి చుండ్రుతో పోరాడతాయి. పావుకప్పు కొబ్బరినూనెకి స్పూను టీట్రీ ఆయిల్ కలిపి, తలకు పట్టిస్తే సరి. వారానికి రెండుసార్లు రాస్తే కురులు చక్కగా ఎదగడంలోనూ సాయపడుతుంది. ఈమధ్య ఎక్కువమంది వాడటానికి ఇష్టపడుతున్న నూనె... రోజ్ మేరీ రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి కురులు పెరగడం సాయపడుతుందని వారి నమ్మకం ఆకృతుల ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మాడుపై అతిగా విడుదలయ్యే నూనెలను అడ్డుకుని, చుండ్రు తగ్గించడంలోనూ బాగా సాయపడతాయి. పావుకప్పు గోరువెచ్చని కొబ్బరి లేదా అలివ్ నూనెకి పది చుక్కల రోజ్మెరీ ఆయిల్ కలిపి.. వారానికి రెండుసార్లు రాస్తే ప్రయోజనం ఉంటుంది. చల్లగాలికి జుట్టు పొడిబారడం, చిక్కులు పడి రాలడం లాంటి సమస్యలు తెగ ఇబ్బంది. పెడతాయి. అలాంటప్పుడు ఆర్గన్ అయిల్ని వాడండి పట్టుకుచ్చులా మారడం మాయం. ఈ మాయ చేస్తుంది. అంతేకాదు, మాడును తేమగా ఉంచి, పొట్టులా రాలడం, దురద వంటి సమస్యలనీ అడ్డుకుంటుంది.

## ముగ్గులకు ఆహ్వానం



**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

**ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.**

**Gmail: cheli@vaartha.com**

## ఇది సంచి కాదు నీళ్ల సీసా

పిల్లల నీళ్ల సీసాలు ఒకరివి మరొకరికి మారిపోతుంటాయి. అలా మారకూడదంటే అది ఇతరులకంటే ప్రత్యేకంగా ఉండాలి అనుకుందో తల్లి. అంతే.. ఒక ముచ్చటగొలిపే బాస్కెట్ను వాటర్ బాటిల్గా మార్చేసింది. ఎలాగంటారా.. పుచ్చ, అనాస పండ్ల జ్యూస్కు నీళ్లు, ఐస్క్యూబ్స్, నిమ్మరసం జతచేసి.. హ్యాండిల్స్ ఉన్న ప్లాస్టిక్



బుట్టలో పోసి, ఎంచక్కా స్ట్రాగా అమర్చారు. అది పల్చటిది కావడంతో లోపలి జ్యూస్ ఎంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తూ నోరూరిస్తోంది. ఇక తాగకుండా ఉండగలడా చిచ్చరపిడుగు?! మా అబ్బాయి దీన్ని తన స్నేహితులకు గర్వంగా చూపిస్తాడు. ఎక్కడా మర్చిపోడు కూడాఖి అంటూ సంతోషంగా చెబుతోందామె. నీళ్లు లేదా పండ్ల రసాలు తాగడానికి ఇష్టపడని పిల్లలకు ఇలాంటి హంగులూ ఆర్భాటాలూ అవసరమే మరి. 'ఇట్స్ గుడ్ బై ట్వంటీస్' అకౌంట్‌లో ఖిమై సన్స్ న్యూస్కూల్ వాటర్ బాటిల్ఖి పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ రీల్‌కు ఐదున్నర లక్షలకు పైగా లైక్స్ వచ్చాయి. అలాగే సరదా సరదా కామెంట్స్ వహ్వా అనిపిస్తున్నాయి.

# ఎపి డిప్యూటీ సిఎం పవన్ బాబాయ్‌కి థాంక్స్

## 'పుష్ప 2 : ది రూల్' బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్



**ఐకాన్ స్టార్** అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా క్రియేటివ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'పుష్ప 2 : ది రూల్'. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రానికి యలమంచిలి రవి శంకర్, ఎర్నేని నవీన్ నిర్మాతలు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ పై భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ ప్రతిష్టాత్మక చిత్రం 6 భాషలలో ప్రపంచవ్యాప్తంగా 12000లకు పైగా స్క్రీన్స్‌లో విడుదల కావడం జరిగింది. ప్రపంచమంతటా పాజిటివ్ టాక్ తో ఈ చిత్రం దూసుకెళ్తున్న సందర్భంగా చిత్ర బృందం బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాత నవీన్ మాట్లాడుతూ... "సినిమా రిలీజ్ అయిన తరువాత పని ఎక్కువ అయిపోయింది. అందరి దగ్గరా నుండి మెసేజ్‌లు వస్తూనే ఉన్నాయి. ఇదే ఈ చిత్ర విజయానికి నిదర్శనం. ఈ సినిమా ఎంతగా ఆదరించిన తెలుగు ప్రజలందరికీ థాంక్స్. ఫాస్టెస్ట్ 500 కోట్లు వసూలు చేసిన సినిమాగా రికార్డు సృష్టించింది. మరింత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత రవి మాట్లాడుతూ... "సినిమా ప్రీమియర్ షో చూడగానే ఇద్దరు సినిమా మాడ్నెస్ ఉన్నవాళ్ళు సినిమా తీస్తే ఎలా ఉంటుందో చూస్తారు. రెండు రోజులకు 500 కోట్లకు పైగా సినిమా కలెక్ట్ చేసినందుకు ఆనందంగా ఉంది ఇకపై థియేటర్లో టికెట్ రేట్ అందుబాటులో ఉంటుంది. అందరూ కచ్చితంగా చూడాల్సిందిగా కోరుతున్నాము" అన్నారు. దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, "ఈ సినిమాకు ఇంత విజయం ఇచ్చినందుకు. ముందుగా నేను రాజమౌళి గారికి థాంక్స్ చెప్పాలి. ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ చేయాలని రాజమౌళి గారు అన్నారు. ఫాహద్ ఫజల్ సినిమా కోసం చాల కష్టపడ్డారు. అటువంటి వ్యక్తితో పని చేయడం చాల అదృష్టం. అలాగే నాకు దొరికిన అసిస్టంట్ డైరెక్టర్స్ ఎవరికీ దొరికి ఉండరూ. తిరుపతి నుండి గంగమ్మ తల్లి జాతరకు సంబంధించిన వారిని తీసుకొచ్చారు నా డైరెక్షన్ టీం. 10 నిమిషాలలో సీన్ రాసే వాళ్లు ఉన్నారు దర్శకత్వం టీంలో. నా టీంలో ఉన్న వారు అంతా సుకుమార్‌లే. ఈ విజయానికి కారణం చిత్ర బృందం అందరిదీ. అలాగే చిత్రం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీడియాకు ప్రత్యేకంగా ధన్యవాదాలు" అన్నారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, "దేశ నలుమూలల నుండి మాకు సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారికి, భారతీయులకు, చిత్ర బృందానికి, నిర్మాతలకు, మీడియా వారికి ధన్యవాదాలు. ఒక సినిమా ఇలాంటి విజయం సాధించడానికి కారణం దర్శకుడు. కాబట్టి మా దర్శకుడు సుకుమార్‌కి ధన్యవాదాలు. సినిమా కలెక్షన్స్ చూస్తే నాకు సినిమాను ఎంత మంది ప్రేక్షకులు చూసారో అర్థం అవుతుంది. చిత్ర బృందం తరఫున, తెలుగు వారి అందరి తరుపున ప్రపంచ సినీ ప్రేక్షకులు అందరికీ నా థాంక్స్. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సినిమాటోగ్రఫీ మినిష్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అదే విధంగా ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ బాబాయ్‌కి, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్‌కి ధన్యవాదాలు. నేను ఈ సినిమా తీయడానికి ముఖ్యకారణం ఈ సినిమా అందరిని గర్వంగా చెప్పుకునేలా చేస్తుంది అనే నమ్మకంతోనే. అనుకోకుండా సంధ్య థియేటర్లో జరిగిన సంఘటన మమ్మల్ని ఎంతగానోకదిలించింది. గత 20సంవత్సరాలుగా ఇలాగే వస్తున్నాము కానీ ఆరోజు కొంచం ఎక్కువ జనం ఉండటంతో ఇబ్బంది అవుతుంది అని థియేటర్ యాజమాన్యం చెప్పగానే వెళ్లిపోయాం. కానీ ఇంటికి వచ్చిన తరువాత రోజు జరిగిన సంఘటన తెలిసి చాల బాధ కలిగింది. మరొకసారి చెప్తున్నాను ఆ కుటుంబం కోసం 25 లక్షలు కేవలం ఒక సాయంగా అనుకుని ఇస్తున్నాము. అయినా ఒక మనిషి లేనిలోటు ఎవరు తీర్చలేము. అందుకు ఎంతో విచారిస్తున్నాను. అంత కుదుటపడిన తరువాత వ్యక్తిగతంగా వెళ్లి ఆ కుటుంబాన్ని కలుస్తాను" అన్నారు.

# 'ఎర్రచీర ది బిగినింగ్' సినిమా ట్రైలర్ లాంచ్

**బేబి డమరి** సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ నెల 27న "ఎర్రచీర ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. శనివారం ఉదయం సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా రిలీజ్ చేశారు. ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" సినిమా ట్రైలర్ బాగుంది. మా సుమన్ ఈ మూవీని పట్టుదలతో పూర్తి చేసి రిలీజ్ కు తీసుకొస్తున్నాడు. సెంటిమెంట్ ఉన్న హారర్ సినిమాలు తప్పకుండా సక్సెస్ అవుతాయి. అలాంటి మంచి కంటెంట్ "ఎర్రచీర ది బిగినింగ్" సినిమాలో కనిపిస్తోంది. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. నటి సంజన శెట్టి మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" సినిమాలో మంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ప్రొడ్యూసర్ హీరో సుమన్ బాబుకి థ్యాంక్స్. మా మూవీని తప్పకుండా మీరంతా ఇష్టపడతారు. ఈ నెల 27న థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయండి. అన్నారు.

హీరోయిన్ కారుణ్య చౌదరి మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్' ' సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. నేను ట్రైలర్‌లో మిమ్మల్ని భయపెట్టానని అనుకుంటున్నా. సుమన్ గారు ఎంతో ఎఫర్ట్స్ పెట్టి ఈ మూవీ చేశారు. ఈ నెల 27న థియేటర్స్ లోకి వస్తున్నాం. మీరంతాచూసి బ్లెస్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

చిత్ర దర్శక నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా సినిమాకు చాలా మంది పెద్ద ఆర్టిస్టులు వర్క్ చేశారు. ఈ నెల 24న ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నాం. 27న మూవీని రిలీజ్ చేస్తాం. ప్రేక్షకులకు మా మూవీ కోసం ఒక కాంటెస్ట్ పెడుతున్నాం. ఫ్యామిలీ ప్యాక్ బిర్యానీ 45 నిమిషాల్లో తిన్న ప్రేక్షకు డికి పది వేల రూపాయలు బహుమతిఇస్తాం. అన్నారు. నిర్మాత తుమ్మలపల్లి రామ సత్య నారాయణ మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. అన్నారు. నిర్మాత నటుడు ఎ గురురాజ్ మాట్లా డుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" ట్రైలర్ చూస్తే అన్ని వర్గాల ఆడియెన్‌కు నచ్చే కంటెంట్ తో సినిమా రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు ప్రేక్షకులకు ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా. అన్నారు.




# 'విడుదల 2' తెలుగు ట్రైలర్ విడుదల



**విజయ్ సేతుపతి,** వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల 1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది..

ప్రముఖ నిర్మాత, శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు కాగా ఈ చిత్రం తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి చెన్నయ్‌లో విడుదల చేశారు. ఈ చిత్రంలో పెరుమాళ్ అనే పాత్రలో విజయ్ సేతుపతి అభినయం ఈచిత్రానికి హైలైట్‌గా ఉండబోతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. పెరుమాళ్ పోరాట వీరుడిగా ఎలా మారాడు అనేది ఎంతో ఆసక్తికరంగా ఈ చిత్రంలో వెట్రీమారన్ ప్రజెంట్ చేశాడు. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, విజయ్ సేతుపతి చేతుల మీదుగా ట్రైలర్ విడు దల చేయడం ఆనందంగా ఉంది. విజయ్ అభినయం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగునాట విజయ్ సేతుపతికి ఉన్న అభిమాన గణం ఎంతో బలంగా ఉంది. ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో బలంగా ఉంటుంది. సినిమాలో ఎమోషన్స్, యాక్షన్ అన్ని రియాలిటికి దగ్గరగా ఉంటాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఇళయరాజా సంగీతం ప్రధాన ఆకర్షణగా ఉంటుంది అన్నారు. ఇటీవల పుష్ప సీక్వెల్‌గా వచ్చిన పుష్ప2 ఎంతటి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుందో తెలిసిందే. ఆకోవలోనే ఇదే నెలలో విడుదలవుతున్న విడుదల2 కూడా అఖండ విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడుగా ఏడు సార్లు నేషనల్ అవార్డు పొందిన ఏకైక దర్శకుడు వెట్రీ మారన్, ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన ఆర్ ఎస్ ఇన్ఫోటైన్మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తో కలిసి ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రం తెలుగు హక్కులను మేము దక్కించుకున్నందుకు సంతోష పడుతున్నాం అన్నారు.

# రెగ్యులర్‌గా 'కిల్లర్' సెకండ్ షెడ్యూల్ షూటింగ్



**'శుక్ర',** 'మాటరాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శ కుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన వన్ ఆఫ్ ది హీరోగా నటిస్తుండటం విశేషం. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది."కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్, వికారాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీక రించారు. 10 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్ లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొన్నారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో మరో హీరో విశాల్ రాజ్ పాల్గొంటారు. రామోజీ ఫిలిం సిటీ, మొయినాబాద్ లొకేషన్స్‌లో జరిగే ఈ రెండో షెడ్యూల్‌లో గౌతమ్ అనే యాక్టర్‌తో పాటు జ్యోతి పూర్వజ్ కూడా జాయిన్ కాబోతున్నారు.




# సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'ఫియర్' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది - డైరెక్టర్ డా. హరిత గోగినేని

**హీరోయిన్ వేదిక** లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70 కి పైగా అవార్డులను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "ఫియర్" మూవీ హైలైట్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ డా. హరిత గోగినేని. నాకు సినిమాలంటే ఇష్టం. చిన్నప్పటి నుంచి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగాను. బుక్స్ చదివే అలవాటు ఉంది. కొన్ని కథలు రాసుకున్నాను. క్రమంగా డైరెక్షన్ మీద ఇంట్రెస్ట్ ఏర్పడింది. మూడేళ్ల క్రితం "ఫియర్" సినిమా ఆలోచన మొదలైంది. అయితే అప్పుడు లక్కీ లక్ష్మణ్ ప్రాజెక్ట్ కూడా చేస్తున్నాం. అది కంప్లీట్ అయ్యాక పూర్తిగా ఈ సినిమా మీదే దృష్టి పెట్టాం. వేదిక కంటే ముందు మరికొందరు హీరోయిన్స్‌ను అప్రోచ్ అయ్యాం. అయితే వాళ్ల డేట్స్ కోసం ఏడాది పాటు ఆగాలని చెప్పారు. అంత టైమ్ వెయిట్ చేయడం ఇష్టం లేక కొన్నిఆప్షన్స్ చూశాం. వేదిక ముని, కాంచన 3 వంటి మూవీస్‌లో బాగా నటించింది. మా సబ్జెక్ట్‌కు కూడా చాలా యాప్ట్ అనుకుని ఆమెను సంప్రదించాం. కథ విన్న తర్వాత వేదిక కూడా వెంటనే ఓకే చెప్పింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలు యూనివర్సల్ కంటెంట్. అందరికీ నచ్చుతాయి. ఫిలిం ఫెస్టివల్స్‌లోకూడా గుర్తింపు పొందడానికి టైటిల్ ఒక కారణమైంది. 'ఫియర్' సినిమాను మొదట్లో మల్టీపుల్ లాంగ్వేజెస్‌లో చేయాలని అనుకున్నాం. అందరి కంటే ముందే మేము రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినా ఆ వారం మరో రెండు చిత్రాలు కూడా రిలీజ్ డేట్ పెట్టుకున్నాయి. సో మాకు మిగతా భాషల్లో ప్రమోషన్ చేసి సెన్సార్ చేసే టైమ్ ఉండదు. కాబట్టి ఈ నెల 14న తెలుగులోనే రిలీజ్ చేస్తున్నాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా మిగతా భాషల్లో విడుదల చేస్తాం. "ఫియర్" సినిమా కంప్లీట్ అయ్యాక మా సర్కిల్‌లో వాళ్లకు చూపించాం. వారిలో డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్, ఎడిటర్స్..ఇలా చాలా మంది ఉన్నారు. వారంతా మూవీ చూసి కొత్త డైరెక్టర్ చేసినట్లు లేదు. చాలా క్వాలిటీగా మూవీ చేశారు అన్నారు. ఆ మాటలు మాకు ఎంతో సంతోషాన్నిచ్చాయి. ఈ సినిమా మేకింగ్ పక్కా ప్లానింగ్‌తో చేశాను. ఏ సీన్ ఎంత ఉండాలి ఏ షాట్ ఎంత సేపు పిక్చరైజ్ చేయాలని పక్కాగా చేశాం. 2 గంటల ఫుటేజ్ వచ్చింది. ఒక 8 నిమిషాలు ఎడిటింగ్‌లో తీసేశాం. డైరెక్టర్ క్లారిటీగా ఉంటే మేకింగ్‌లో ఎలాంటి వేస్టేజ్ ఉండదు. నిర్మాత మీద భారం పడదు. ఆర్టిస్టుల డేట్స్ తీసుకునేప్పుడు కూడా ఎన్ని రోజులు షూటింగ్ చేస్తామో చెప్పి మరీ తీసుకున్నాం. రెగ్యులర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా "ఫియర్" ' ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుంది. సాధారణంగా సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలను ఫ్యామిలీ ఆడియెన్స్ చూసేందుకు ఇష్టపడరు. కానీ మా సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది. వేదిక పర్ ఫార్మెన్స్ చూసిన తర్వాత ఎంతో సంతృప్తిగా అనిపించింది. నేను అనుకున్న పాత్రను తను పర్ఫెక్ట్ గా పర్ ఫార్మ్ చేసింది. అరవింద్ కృష్ణ మేము అడిగిన వెంటనే క్యారెక్టర్ చిన్నదైనా చేశాడు. కథలో నిడివి తక్కువైనా తన క్యారెక్టర్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. అనూప్ రూబెన్స్ గారితో పనిచేయడం చాలా సులువు. ఆయన స్టార్స్ సినిమాలకు పనిచేసినా కొత్త వాళ్లతో వర్క్ చేసేందుకు ఎలాంటి ఈగో చూపించరు. "ఫియర్" మూవీలో బీజీఎం అద్భుతంగా చేశారు. మంచి ప్రయత్నం నిజాయితీగా చేస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. పెద్ద సినిమాలంటే స్టార్స్ తోనే చేయాలి. చిన్న చిత్రాలకు కంటెంట్ బాగుంటే చాలు. నాకు ఈ మూవీ మేకింగ్ టైమ్‌లో థియేటర్‌కు ఇలా ఉండాలి ఓటీటీకి అలా ఉండాలి అని చాలా చెప్పారు. నేను కథను ఎంత జెన్యూన్‌గా రూపొందించాలో అంతే జెన్యూన్‌గా చేశా. ఎన్ని మెయిన్ సెంటర్స్‌లో మంచి థియేటర్స్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రిలీజ్ చేసే థియేటర్స్ సంఖ్య తక్కువ ఉన్నా..ప్రేక్షకులు బాగుందని టాక్ వస్తే థియేటర్స్ పెంచుకుంటూ వెళ్తాం. నవరసాల్లో అన్ని జానర్స్ కథల లైన్స్ నా దగ్గర సిద్ధంగా ఉన్నాయి. మంచి యాక్షన్ మూవీతో పాటు ఒక కామెడీ ఎంటర్ టైనర్ సినిమా నెక్ట్స్ ప్లాన్ చేస్తున్నాం అన్నారు.



# "జిన్" షూటింగ్ ప్రారంభం

**అమిత్ రావ్** హీరోగా నటిస్తున్న సస్పెన్స్ హారర్ థ్రిల్లర్ మూవీ "జిన్". ఈ చిత్రాన్ని సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్, బిల్వ స్టూడియోస్ బ్యానర్స్ పై నిఖిల్ ఎమ్ గౌడ నిర్మిస్తున్నారు. వరదరాజ్ చిక్కబళ్లాపుర డైలాగ్స్ అందిస్తూ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. చిన్మయ్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో జిన్ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇవ్వగా...ప్రముఖ గీత రచయిత రామజోగయ్య శాస్త్రి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ ఈ ఈ సినిమాను కన్నడ తెలుగు బైలింగ్వల్ మూవీగా రూపొందిస్తున్నారు. రెండు భాషల్లో సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. జిన్ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, జిన్ సినిమా టైటిల్ బాగుంది. మంచి కంటెంట్ ఉంటే ఈ సినిమాలతో సులువుగా ప్రేక్షకులకు రీచ్ కావొచ్చు. అలాంటి స్ట్రాంగ్ కంటెంట్ ఈ మూవీలో ఉందని నమ్ముతున్నా. డైరెక్టర్ చిన్మయ్ రామ్‌తో పాటు టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ చెబుతున్నా అన్నారు. డైలాగ్ రైటర్, కో ప్రొడ్యూసర్ వరదరాజ్ చిక్కబళ్లాపుర మాట్లాడుతూ, సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ మూవీస్ ఎన్నో చూసి ఉంటాం. కానీ జిన్ కథ విన్నప్పుడు ఇది కొత్తగా ఉంది అనిపించింది. ఈ సినిమాకు డైలాగ్స్ రాయడంతో పాటు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాను. త్వరలోనే జిన్ సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్తాం అన్నారు. నిర్మాత నిఖిల్ ఎమ్ గౌడ మాట్లాడుతూ, జిన్ సినిమాను తెలుగు, కన్నడ బైలింగ్వల్ ప్రాజెక్ట్ గా నిర్మిస్తున్నాం. వచ్చే వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం అన్నారు. హీరో అమిత్ రావ్ మాట్లాడుతూ, జిన్ సినిమా స్క్రీన్‌ప్లే కాంప్లికేటెడ్‌గా ఉంటుంది. మంచి విజువల్స్‌తో సినిమా చేయబోతున్నాం. డైరెక్టర్ చిన్మయ్ రామ్ మీద మాకు బాగా నమ్మకం ఉంది అన్నారు.



# 14న రానున్న 'సమిధ'

**కన్నడ సుప్రీమ్ హీరో** శశికుమార్ తనయుడు ఆదిత్య శశికుమార్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'సమిధ'. చాందిని తమిళరసన్, లావణ్య సాహుకార హీరోయిన్లుగా నటిస్తున్నారు. మర్మం, కనులుకలిసాయి వంటి ఐదు అవార్డు విన్నింగ్ షార్ట్ ఫిలిమ్స్‌ని రూపొందించిన సతీష్ మాలెంపాటి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం వహిస్తున్నారు. రాజస్థాన్‌లో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. ఈ మూవీ డిసెంబరు 14న తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా..చిత్ర దర్శకుడు సతీష్ మాలెంపాటి మాట్లాడుతూ, రాజస్థాన్‌లో జరిగిన ఒక యదార్థ కథని ఇన్స్‌పిరేషన్‌గా తీసుకుని మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్నిరూపొందించడం జరిగింది. రెండు గంటల క్రిస్పీ రన్‌టైమ్ కచ్చితంగా ఆడియన్స్‌కి ఒక ఫర్ఫెక్ట్ థ్రిల్లర్ చూసిన అనుభూతినిస్తుంది. తెలుగు, కన్నడ, తమిళ బాషల్లోని ప్రముఖ నటీనటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో అలరిస్తారు. డిసెంబరు 14న సమిధ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. అన్నారు. హీరో ఆదిత్య శశికుమార్ మాట్లాడుతూ, 'సమిధ' ఒక థ్రిల్లర్ కథాంశం అయినా ఇన్‌బిల్ట్ ఒక ఆహ్లాదకరమైన ప్రేమకథ ఉంటుంది. ఈ సినిమా తప్పకుండా హీరోగా నాకు, దర్శకుడిగా సతీష్ మాలెంపాటి గారికి మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.




## చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. గుకేశ్, లిరెన్ మధ్య మళ్లీ డ్రా

**ఢిల్లీ:** డ్రాల పర్వం కొనసాగుతున్న ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో పదో గేమ్‌లో సైతం అదే ఫలితం నమోదైంది. గుకేశ్, లిరెన్ మధ్య జరిగిన పదో గేమ్ కూడా డ్రా గా ముగిసింది. ఈ టోర్నీలో ఇది ఎనిమిదో డ్రా కాగా వరుసగా ఏడోది. 36 ఎత్తుల తర్వాత ఇరువురు ఆటగాళ్లు డ్రాకు అంగీకరించారు. ఈ టోర్నీ తొలి గేమ్‌ను లిరెన్ గెలుచుకోగా మూడో గేమ్‌ను గుకేశ్ నెగ్గాడు. ఆ తర్వాత ఇద్దరూ గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నా ఫలితాలలో మాత్రం మార్పు రావడం లేదు. పదో గేమ్ ముగిసిన తర్వాత ఇరువురూ 5 పాయింట్లతో సమానంగా నిలిచారు.



## బ్యాడ్మింటన్ టోర్నీలో ఫైనల్స్‌కు అన్మోల్

**ఢిల్లీ:** యువ భారత మహిళా షట్లర్ అన్మోల్ ఖర్బ్ గువహటి మాస్టర్స్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల సింగిల్స్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. అన్మోల్‌తో పాటు పురుషుల సింగిల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్, మహిళల డబుల్స్‌లో అశ్విని-తనీషా జోడీ సైతం ఫైనల్స్‌కు అర్హత సాధించింది. గూవహటిలో జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో 17 ఏండ్ల అన్మోల్ 21-19, 21-17తో భారత్‌కే చెందిన మాన్సి సింగ్‌ను 40 నిమిషాల్లోనే ఓడించింది. అలాగే మహిళల డబుల్స్‌లో మూడో సీడ్ భారత ద్వయం తనీషా-అశ్విని 21-14, 21-14తో చైనాకు చెందిన షు లియాంగ్‌వాంగ్ టింగ్ జిను చిత్తు చేశారు. మరోపక్క పురుషుల సింగిల్స్‌లో సతీశ్ కుమార్ 13-21, 21-14, 21-16తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్‌తో జరిగిన హోరాహోరి పోరులో విజయం సాధించాడు.



ఆట



## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. కేరళపై బెంగళూరు హ్యాట్రిక్

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ ఏడో విజయం నమోదు చేసుకుంది. స్టార్ స్ట్రయికర్ సునీల్ ఛెత్రి 8వ నిముషం, 73వ నిముషం, 90+8వ నిమిషాల్లో హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించడంతో ఇండియన్ సూపర్ లీగ్‌లో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ విజయం సాధించింది. ఈ పోరులో బెంగళూరు జట్టు 4-2 గోల్స్‌తో కేరళ బ్లాస్టర్స్‌పై గెలుపొందింది. భారత మాజీ కెప్టెన్ ఛెత్రి ఇండియన్ సూపర్ లీగ్‌లో హ్యాట్రిక్ నమోదు చేసిన పెద్ద వయస్కునిగా (40 ఏళ్ల 126 రోజులు) రికార్డుల్లోకి ఎక్కాడు. గతంలో ఓగ్బచే (38 ఏళ్ల 96 రోజుల్లో) పేరిట ఉన్న ఈ రికార్డును ఛెత్రి తిరగ రాశాడు. ర్యాన్ విలియమ్స్ 38వ నిమిషంలో ఒక గోల్ చేశాడు. కేరళ బ్లాస్టర్స్ తరఫున జీసెస్ జిమెన్జ్ 56వ నిమిషంలోను, ఫ్రెడ్డీ 67వ నిమిషంలో చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో ప్రత్యర్థి గోలో పోస్ట్‌పై ఐదుసార్లు దాడి చేసి అందులో నాలుగు గోల్స్ సాధించగా. కేరళ బ్లాస్టర్స్ ఏడు సార్లు ప్రయత్నించి అందులో రెండు సార్లు మాత్రమే సఫలమైంది. కాగా ఈ సీజన్లో 11 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఫుడ్‌బాల్ క్లబ్ 7 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 23 పాయింట్లు ఖాతాలో వేసుకొని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అలాగే కేరళ జట్టు 11 పాయింట్లతో పట్టిక పదో స్థానంలో నిలిచింది. మరో మ్యాచ్లో ఈస్ట్ బెంగాల్ 2-0 గోల్స్ తేడాతో చెన్నైయిన్ ఫడ్‌బాల్ క్లబ్‌పై గెలుపొందింది. ఈస్ట్ బెంగాల్ జట్టు తరఫున విష్ణు 54వ నిమిషంలో, జాక్సన్ సింగ్ 84వ నిమిషంలో చెరో గోల్తోతో సత్తా చాటారు.

# రోహిత్ సేన ఘోర పరాజయం

### 157 పరుగులతో ఆస్ట్రేలియా ఘన విజయం

### పింక్ దెబ్బకు భారత్‌కు వరల్డ్ ఛాంపియన్ ఫైనల్స్ డౌటే







**ఢిల్లీ:** పెర్త్ టెస్టులో విజయం సాధించి, కాలర్ ఎగరేసిన టీమిండియా జట్టుకు అడిలైడ్‌లో ఘోర పరాజయంతో నేలకు దిగి వచ్చింది. అడిలైడ్ వేదికగా జరిగిన డేనైట్ టెస్టులో ఆస్ట్రేలియా మరోసారి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుని టీమ్ ఇండియాకు ఘోర పరాజయాన్ని అందించింది. ఈ డేనైట్ టెస్టులో భారత జట్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 200 పరుగుల కంటే తక్కువ స్కోరుకే కుప్పకూలింది. టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 180 పరుగులకే పరిమితం కాగా, ఆ తర్వాత ఆస్ట్రేలియా 337 పరుగులు చేసి భారత్‌పై 157 పరుగుల ఆధిక్యం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 157 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా కంటే వెనుకబడిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులు మాత్రమే చేయగలిగింది.

ఈ విధంగా, ఆస్ట్రేలియా కేవలం 19 పరుగుల లక్ష్యాన్ని అందుకుంది. ఆతిథ్య జట్టు దానిని సులభంగా సాధించి 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఆదివారం నాడు టీమిండియా 5 వికెట్లకు 128 పరుగుల స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. క్రీజులో రిషబ్ పంత్, నితీష్ కుమార్‌రెడ్డి ఉన్నారు. అయితే, మిచెల్ స్టార్క్ రిషబ్ పెవిలియన్‌కు చేర్చడంతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత్ 200 పరుగులు చేయలేకపోయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రానాలను అవుట్ చేశాడు. అదే సమయంలో నితీష్ కొట్టిన షాట్లు జట్టును 157 పరుగులకు మించి తీసుకెళ్లి ఇన్నింగ్స్ కోల్పోయే ప్రమాదాన్ని నివారించాడు.

అయితే, అతనిని ఔట్ చేయడం ద్వారా కమిన్స్ తన 5 వికెట్లను పూర్తి చేశాడు. చివరి వికెట్ స్కాట్ బోలాండ్‌కు దక్కింది. అతను మొదటి ఇన్నింగ్స్‌లో మాదరిగా రెండవ ఇన్నింగ్స్‌లో కూడా ముఖ్యమైన టాప్ ఆర్డర్ వికెట్లను తీసుకున్నాడు. భారత మొత్తం 175 పరుగులకే ఆలౌట్ కావడంతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 200 పరుగుల మార్కును కూడా దాటలేకపోయింది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 180 పరుగులకే ఆలౌటైంది. తిరిగి జట్టులోకి వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ విఫలమయ్యాడు.

అతను మిడిల్ ఆర్డర్‌లో ఆడడం కూడా జట్టుకు సహాయం చేయలేదు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా, పెర్త్ టెస్ట్ స్టార్లు యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ కూడా ఈ మ్యాచ్‌లో విఫలమయ్యారు. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఊహించని షాక్.

ఈ ఓటమితో టీమిండియాకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ రూపంలో మరో దెబ్బ తగలింది. ఈ మ్యాచ్‌కు ముందు 110 పాయింట్లు, 61.11 శాతంతో అగ్రస్థానంలో నిలిచిన భారత్, అడిలైట్ ఓటమి తర్వాత ఏకంగా 3వ స్థానానికి పడిపోయింది. పాయింట్ల శాతం 57.29కి పడిపోవడంతో మూడవ స్థానంలోకి దిగజారింది. ఇక ఆస్ట్రేలియా అగ్రస్థానం చేరుకోగా, 60.71 పాయంట్ల శాతంతో డబ్ల్యూటీసీ ఫైనల్ దిశగా అడుగులు వేసింది. టీమిండియాకు ఊహించని షాక్ ఇచ్చిన సౌతాఫ్రికా రెండో స్థానంలో ఎగబాకింది. 59.26 పాయింట్ల శాతంతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడేందుకు దూసుకొస్తోంది.

## టెస్టు సిరీస్ ఇంగ్లండ్ కైవసం

### 323 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు






**ఢిల్లీ:** న్యూజిలాండ్ గడ్డపై ఇంగ్లండ్ జట్టు తమ జోరును కొనసాగించి టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెల్లింగ్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆతిథ్య న్యూజిలాండ్‌ను 323 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తు చేసింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీసును మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో ఇంగ్లీష్ జట్టు కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ గడ్డపై ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సొంతం చేసుకోవడం 16 ఏళ్ల తర్వాత ఇదేతొలిసారి కావడం విశేషం. ఇక మ్యాచ్ విషయానికివస్తే 583 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బ్లాక్ క్యాప్స్ 259 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో టామ్ బ్లండెల్ 115 పరుగులతో సెంచరీ చేసి టాప్ స్కోరర్గా నిలిచాడు. ఇంగ్లం డ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 3 వికెట్లు పడగొట్టగా, క్రిస్ వోక్స్ 2 వికెట్లు, కార్సే మరో 2 వికెట్లు సాధించారు. అంతకుముందు ఇంగ్లండ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 427 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్ 106 పరుగుల సూపర్ సెంచరీతో చెలరేగాడు. అదేవిధంగా బెన్ డకెట్ 92 పరుగులు, జాకెబ్ బెతల్ 96 పరుగులు చేసి తృటిలో వీరిద్దరూ సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నారు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 10 వికెట్లు నష్టానికి 280 పరుగులు చేయగా, న్యూజిలాండ్ 10 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. ఇక ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 424 పరుగులు చేసి డిక్లేర్ చేయగా, న్యూజిలాండ్ 10 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసింది. ఫలితంగా 323 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు.

## వాణిజ్యం

# ఈక్విటీల్లో పెట్టుబడులకు అవగాహన ముఖ్యం

**ముంబై, డిసెంబరు 8:** స్టాక్ మార్కెట్‌ను ఎలాంటి కష్టం లేకుండా డబ్బు సంపాదించే మార్గంగా చాలా మంది భావిస్తారు. ఇందులో కొంతవరకు వాస్తవం లేకపోలేదు. కానీ, ఫ్రీగా డబ్బులు రావన్న తర్వాత మాత్రం విస్మరించకూడదు. గతంలో స్టాక్ మార్కెట్ లావాదేవీలన్నీ కాగితాల మీది జరిగేవి. ఒక షేర్ కనాలన్నా, అమ్మలన్నా పెద్ద తతంగమే ఉండేది. పైగా ఆ షేర్లు మన ఖాతాలో జమ అయ్యేందుకు రజుల్ పట్టింది. కానీ ప్రస్తుతం టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. దాంతో ట్రేడింగ్ చాలా సులువైంది.




అంటే క్షణాల్లో స్టాక్ అమ్మడం, కొనడం జరిగి పోతుంది. కానీ గతంలో స్టాక్ మార్కెట్లోకి వచ్చిన వ్యక్తులు డబ్బు పోగుట్టుకున్నా అనుభవం గడించేవారు. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఎవరో చెప్పారని, యూట్యూబ్‌లో ఏదో వీడియోలు చూశామని స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టి భారీగా నష్టపోతున్నా రు. దీంతో మార్కెట్ పై నిందలేస్తూ, ఇదో జూదమని, గ్యాంబ్లింగని స్టాక్ మార్కెట్ నుంచి నిరమిస్తున్నాయి. సరైన అవగాహన పెంపొం దించుకోకుండా మార్కెట్లోకి ప్రవేశించి చేతులు కాల్చుకుని మార్కెట్లను నిందించడం సరికాదు. మార్కెట్లోకి రావాలనుకునేవారు, ఇప్పటికి వచ్చినవారు: ముందుగా అవగాహన పెంచుకోవాలి. కేవలం స్టాక్స్‌లోనే కాకుండా ఇండెక్స్‌లు, మ్యుచువల్ వంద, ఈటీ ఎఫులు వంటి ఎన్నో మార్గాల్లో పెట్టుబడి పెట్ట వచ్చు. స్టాక్స్ కొనాలంటే ఏ సమయంలో తీసు కోవాలి. ఎందుకు వాటిని ఎంచుకోవాలి. వాల్యు యేషన్ల మాటేంటి, త్రైమాసిక ఫలితాలు ఎలా ఉన్నాయి. ఎలాంటి సమయంలో తీసుకోవాలి.. ఎందుకు వాటినే ఎంచుకోవాలి.. వాల్యుయేషన్ల మాటింటీ, త్రైమాసిక ఫలితాలు ఎలాఉన్నాయి. కంపెనీ కాన్ఫరెన్స్ కాలాల్లో ఏం చెప్పాలి, మార్కెట్లో ఉన్నవారు చేయాల్సిన, చేయకూడని కొన్ని అంశాలను పరిశీలిద్దాం. అవగాహన లేనప్పుడు ట్రేడింగ్‌కు దూరంగా ఉండండి. ఇన్స్టాంట్ మనీ కోసం తాప త్రయపడ కండి. పెట్టిన గంటలోనో, ఒక రోజులోనో లాభాలు వచ్చే యాలని ఆశించ కండి. ట్రేడింగ్‌లో లాభాల తో నష్టపోయేది ఎక్కువ. కాబట్టిపూర్తిజ్ఞానం లేకుండా డబ్బులతో ప్రయోగాలు చేయకండి. సామాజిక మాధ్య మాల్లో రకరకాలవ్యక్తులు ఊదర గొట్టి జాగ్రత్తలు చూసి మీ కష్టార్జి తంతో చెలగాటమాడుతారు. వారి మాటలు నమ్మకండి. మీరు ట్రేడింగ్ చేస్తున్నారా, అంటూ ఫోన్ కాల్స్ చేసి మీకు అందిస్తాం. అనేవాళ్లను నమ్మకూడదు.ఏ పని చేసిన మీద ఆధారపడి కుటుంబం ఉందనడం మరవకూడదు. ఏ పని మీపై ఆధారపడి కుటుంబం ఉందనే పరిశీలన మరవకూడదు. మార్కెట్ పై అవగాహన పెంచుకోండి. రియల్టైమ్లో పేపర్డ్ చేస్తూ క్రమంగా పట్టు సాధించండి. మీదగ్గర ఎంత డబ్బున్నా ప్రారంభంలో ట్రేడింగ్ కు దూరంగా ఉండండి. ఇన్వెస్ట్‌మెంట్‌పై దృష్టి పెట్టండి. ట్రేడింగ్ వేరు ఇన్వెస్ట్మెంట్ వేరనే పరిశీలించి నిత్యం గుర్తుంచుకోండి.

## పెళ్లిళ్ల సీజన్‌లో కార్ల విక్రయాల జోరు

**ముంబై, డిసెంబరు 8:** పండుగల సీజన్ ముగిసినప్పటికీ భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీలో జోష్ తగ్గలేదు. పెళ్లిళ్ల సీజన్‌తోపాటు గ్రామీణ ప్రాంతా ల్లో మంచి గిరాకీ నెలకొనడంతో కార్ల విక్రయాలు నవంబర్ మాసంలో జోరందుకున్నాయి. మారుతి సుజుకీ ఇండియా, టాటా మోటార్స్, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ తదితర దిగ్గజ వాహన సంస్థ దేశీయ అమ్మకాలు పెరిగాయి. 2024 నవంబర్ మాసంలో దాదాపు 3,50,000 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గత యేడాది (2023) ఇదే నెల నవంబర్ మాసంతో పోల్చితే కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధి నమోదయ్యింది. 2023 నవంబర్‌లో 3,35,954 యూనిట్ల విక్రయాలు జరిగాయి. పలు కారణాలతో నవంబర్ మాసంలో విక్రయాల జోరు కొనసాగడంతో భారత ఆటో మొబైల్ పరిశ్రమలో ఉత్సా హం నెలకొంది. పెళ్లిళ్ల సీజన్, గ్రామీణ ప్రాంతాల నుంచి డిమాండ్ నెలకొనడంతో పాటు ఎస్‌యువి (స్పోర్ట్స్ యుటి లిటీ వెహికల్స్) అమ్మకాలు పెరగడం, లిమిటెడ్ ఎడిషన్ మోడళ్లకు డిమాండ్ నెలకొనడం వాహన విక్రయాల పెరిగేందుకు దోహద పడినట్లు మారుతి సుజుకీకి చెందిన మార్కె టింగ్ అండ్ సేల్స్ విభాగ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీ సర్ పార్థో బెనర్జీ తెలిపారు. ఫలితంగా ఫెస్టివల్ సీజన్ కారణంగా అక్టోబర్ మాసంలో ఏర్పడిన కార్ల విక్రయాల జోరు నవంబరు మాసంలో కూడా కొనసాగిందన్నారు. మారుతీసుజుకీ నవంబర్ మాసంలో దేశీయ మార్కెట్‌లో 1,41,312 యూనిట్ల విక్ర యాలను నమోదు చేసుకుంది. గత ఏడాది నవంబర్ మాసం లో నమోదైన 1,34,158యూనిట్ల విక్రయాలతో పోల్చితే 5శాతం వృద్ధిని సాధించింది. మారుతీ మొత్తం పోర్ట్‌ఫోలియోలో ఎస్‌యూవీ ల వాటా 29 శాతంగా ఉన్నట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదట్లో ఇది 25.2 శాతంగానే ఉంది. చిన్న కార్ల విక్రయాలు స్వల్పంగా తగ్గా యి. ఇటీవల స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్ అయిన హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దేశీయ విక్రయాలు 2శాతం తగ్గాయి. 2024 నవంబర్‌లో 48,246యూనిట్ల విక్రయాలను హ్యుండయ్ ఇండియా నమోదుచేసుకుంది. టాటామోటార్స్ నవంబర్‌లో 47,117 యూనిట్ల విక్ర యాలతో 2023 నవంబర్ మాసంతో పోల్చితే 2.1 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ 24,446 యూనిట్ల విక్రయాలతో 44.4 శాతం వృద్ధిని సాధించింది.



## పరుగులు పెడుతున్న ఇపిఎఫ్ఓ కార్పస్


**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రతి నెలా వారికి వచ్చే జీతంలో కొంత భాగం దీనిలో జమచేస్తారు. యజమాని కూడా అదే మొత్తం ఆ ఉద్యోగి, కార్మికుడి ఖాతాలో వేస్తారు. ఉద్యోగ విరమణ సమయానికి అది పెద్ద మొత్తంగా మారి ఆదుకుం టుంది. ఈపీఎఫ్ పథకాన్ని ఎంప్లాయిస్ ప్రావిడెంట్‌ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఓ) నిర్వహిస్తుంది. కాగా, ఇపిఎఫ్ఓపెట్టుబడి కార్పస్ గత ఐదేళ్లలో రెట్టింపుఅయ్యింది. దాదాపు రూ.24.75 లక్షల కోట్లకు చేరు కుంది. కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజె ఇటీవల లోక్ సభలో ఇపిఎఫ్ఓ కార్పస్ గురించి వివరించారు. 2024 మార్చి 31 నాటికి రూ.24.75 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు. ఈ మొత్తం 201920లో కేవలం రూ.11.1 లక్షల కోట్లుగా ఉంది. గత ఐదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగి రికార్డు నెలకొల్పింది. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం తెలియజేసిన పెట్టుబడి నమూనాకు అనుగు ణంగా ఇపిఎఫ్ఓ వివిధ మార్గా లలో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తుం ది. వాటిలో డెట్ సెక్యూరిటీలు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లుఉంటాయి. 2015 మార్చి 31వ తేదీన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ), ఇపిఎఫ్ సమా వేశం జరిగింది. దానిలో ఆమోదించిన ప్రకారం అదే ఏడాది నుంచి సెంట్రల్ ఎక్స్ఛేంజ్ ఫండ్‌లలో ఇపిఎఫ్ఓ పెట్టుబడులు మొదల య్యాయి. ఇపిఎఫ్ఓ క్రమం తప్పకుండా ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సూచనలను తీసుకుంటుంది. ముఖ్యంగా ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ఫండ్స్‌ల ద్వారా డబ్బులను ఇన్వెస్ట్ చేస్తుంది. అలాగే భారత ప్రభుత్వ వాటాల ఉప సంహ రణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఇపిఎఫ్ఓలలో కూడా పెట్టుబడులు పెడుతుంది. లోక్ సభలో మంత్రి తెలి పిన వివరాల ప్రకారం 2024-25 (అక్టోబర్ 2024 వరకూ) ఇపిఎఫ్ఓ రూ.34,207 కోట్లను ఇపిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేసింది. కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్



మాండవియా అధ్యక్షతన నవంబర్ 30వ తేదీన ఇపిఎఫ్ఓ సెంట్రల్ బోర్డు ట్రస్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధిక ఆదాయం పొందే విధానంలో భాగంగా సీపీఎస్ఈ, భారత్ 22 ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్ పెట్టుబడుల కోసం రిడెంప్షన్ పాలసీని ఆమోదించారు. అలాగే సెబీ నియంత్రణలో ఉండే పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ (పీఎస్‌యూ) స్పాన్సర్డ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్టీలు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు జారీ చేసిన యూనిట్లలో పెట్టుబడుల కోసం విధివిధానాలను రూపొందించారు. ఈపీఎఫ్ చందాదారులందరికీ మెరుగైన రాబడిని అందించే క్రమంలో భాగంగా అనేక నిర్ణయాలను ఇపిఎఫ్ఓ తీసుకుంటోంది.

## యేడాదిలో లక్ష దాటనున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 8:** వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత స్టాక్‌మార్కెట్ 2025లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తుందని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. తాజాగా అందించిన నివేదిక ప్రకారం, బీఎస్ఈ సెన్సెక్స్ 105,000 వరకు వెళ్లవచ్చని అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ తెలిపింది. ఇందుకు బలమైన ఆదాయా లు, ఆర్థిక స్థిరత్వంతోపాటు దేశీయ పెట్టుబడి కారణంగా ఉంటుందని చెప్పుకొచ్చింది. మోర్గాన్ స్టాన్లీ ప్రకారం, సెన్సెక్స్ 105,000కి చేరుకునేందుకు 30 శాతం అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 93,000 వరకు వెళ్లవచ్చు అని ఉద్ఘాటించింది. ఇది ప్రస్తుత స్థాయి కంటే 14 ఎక్కువగా ఉంటుంది. మోర్గాన్ స్టాన్లీకి చెందిన రిధమ్ దేశాయ్ ప్రకా రం, భారతదేశం ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తే, ప్రైవేట్ పెట్టుబడులను పెంచి, వడ్డీరేట్లు, వృద్ధి మధ్య సమతుల్యతను కొనసాగిస్తే, సెన్సెక్స్ 23పి/ఇ నిష్పత్తిలో ట్రేడ్ అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొం ది. ఇది గత 25సంవత్సరాల సగటు కంటే 20 రెట్లు ఎక్కువ ఉంది. ప్రతిదీ సాధారణంగా ఉంటే, సెన్సెక్స్ ఆదాయాలు ప్రతి సంవత్సరం 17 పెరుగుతా యని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇందు కోసం, ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన రిటైల్ పెట్టు బడి, నియంత్రిత స్టాక్ సరఫరా ఉండాలని సూచిం చింది. దీనితో పాటు భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం, ప్రభుత్వ సంస్కరణలు, విదేశీ పెట్టుబడులు పెరగడం సెన్సెక్స్‌కు సానుకూల సంకేతాలుగా ఉంటాయని తెలిసింది.



## మహిళలకు కేంద్ర ప్రభుత్వం బెస్ట్ స్కీమ్

**ముంబై, డిసెంబరు 8:** మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభు త్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. వాటిలో ఒకటి మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎంఎస్ఎస్‌సి). మహిళలను పెట్టుబడుల వైపు ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టబడింది. మహిళలు చేసిన పెట్టుబ డులపై ఆకర్షణీయమైన రాబడిని అంది స్తోంది. కేంద్ర బడ్జెట్ 2023లో భారత ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం మహిళలకు మద్దతుగా నిలుస్తోంది. ఈ పథకం ద్వారా రూ. మహిళలు లేదా బాలికల పేరుతో 2 సంవ త్సరాల కాలానికి 2 లక్షలు అందజేస్తున్నారు. దీనిపై అధిక వడ్డీ చెల్లిస్తున్నారు. ఈ పథకం పోస్టాఫీసుతో పాటు అనేక బ్యాంకుల్లో అందుబాటులో ఉంది. 2023లో ప్రారంభించిన ఈ పథకం రెండేళ్లపాటు అంటే మార్చి 2025 వరకు అందుబాటులో ఉంటుంది. మహిళా పెట్టుబడి దారులే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టే వారికి సంవత్సరానికి 7.5శాతం స్థిర వడ్డీ లభి స్తుంది. వడ్డీ ప్రతి 3 నెల లకు లెక్కిస్తారు. తర్వాత ఈ మొత్తం ఖాతాలో జమ అవుతుంది. ఈ స్కీమ్‌లో చేరేందుకు ఏ మహిళకైనా అనుమతి ఉంది. ఈ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఖాతా ఉన్నవారు.. ఇందులో కనిష్ఠంగా రూ.1,000 నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవచ్చు. దీని కాల పరిమితి రెండేళ్లని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ స్కీమ్ కాలిక్యులేటర్ ప్రకారం, మహిళలు ఈ స్కీమ్‌లో రూ.50,000 పెట్టుబడి పెడితే, రెండేళ్లలో వారికి రూ.8,011 వడ్డీని అందజేస్తారు. అంటే మెచ్యూరిటీ సమయంలో మొత్తం రూ.58,011 అందుకుంటారు. అదే రూ.1,00,000 ఇన్వెస్ట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో 7.5 శాతం వడ్డీ రేటుతో రూ.1,16,022 పొందుతారు. రూ.1,50,000 డిపాజిట్ చేస్తే రెండేళ్ల తర్వాత రూ.1,74,033 అందుకుంటారు. ఇందులో వడ్డీ ఆదాయం రూ.24,033. ఈ పథకంలో రూ.2,00,000 పెట్టుబడి పెడితే, వడ్డీ కింద 32,044 రూపాయలు లభిస్తుంది. మొత్తంగా మెచ్యూరిటీ సమయానికి 2,32,044 రూపాయలు అందుకుంటారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.